ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698



తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

బుధవారం 14.05.2025 | సంపుటి :11 సంచిక : 295 | పేజీలు :12 వెల: రూ. 4/-

RNI NO.TELTEL / 2013 /50370








తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్




## మూడో జోక్యం అక్కర్లేదు

**జమ్మూ కశ్మీర్ విషయంలో భారత్ వైఖరిలో ఎలాంటి మార్పు లేదు**

**ఉగ్రవాదానికి పాక్ మద్దతు నిలిపివేసే వరకు 'సింధూ' ఒప్పందం నిలిపివేత కొనసాగుతుంది**

**పాక్ ఆక్రమిత కశ్మీర్ పరిష్కారానికి చర్చలే మార్గం**

**విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ వెల్లడి**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ఉగ్రవాదాన్ని పెంచిపోషించిన పాకిస్థాన్ పర్యవసానాలను ఎదుర్కోక తప్పదని భారత్ మరోసారి స్పష్టంచేసింది. భారత్‌తో పాటు ప్రపంచ దేశాల్లోని అమాయకులను ఈ ఉగ్రవాదులు బలితీసుకున్నారని పేర్కొంది. సీమాంతర ఉగ్రవాదానికి పాక్ మద్దతు నిలిపివేసే వరకు సింధూ జలాల ఒప్పందం నిలిపివేత కొనసాగుతుందని పేర్కొంది. ఆపరేషన్ సిందూర్ తదనంతర పరిణామాలపై విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్

మిగతా 2లో..

## కొనసాగుతున్న మిలిటెంట్ల వేట

జమ్మూకశ్మీర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు మృతి వార్త 9లో

# మరోసారి దాడిచేస్తే

# నామరూపాల్లేకుండా చేస్తాం

## ప్రపంచమంతా మార్మోగిన ఆపరేషన్ సిందూర్



ఆదంపూర్ ఎయిర్‌బేస్‌లో వాయుసేన దళాలతో ముచ్చటిస్తున్న ప్రధాని మోదీ

- ధర్మ సంస్థాపన కోసం ఆయుధం పట్టాల్సిందే
- అది మన సంప్రదాయం..విధానం కూడా
- యుద్ధక్షేత్రంలో జై భారత్ మాతా నినాదాలు
- ఆదంపూర్ ఎయిర్‌బేస్‌ను సందర్శించిన మోదీ
- సైనికులకు సెల్యూట్ చేసి ముచ్చటించిన ప్రధాని

**చండీఘడ్(జనంసాక్షి):** ధర్మ సంస్థాపన కోసం ఆయుధం పట్టడం.. మన సంప్రదాయం.. మన విధానమని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. మన సైన్యం చూపిన శక్తి సామర్థ్యాలు భావితరాలకు గొప్ప ప్రేరణ అని ఆయన అభివర్ణించారు. ఈ భూమి నుంచి వీర సైనికులు అందరికీ తాను సెల్యూట్ చేస్తున్నారన్నారు. వీర సైనికుల పరాక్రమంతో ఆపరేషన్ సిందూర్ నినాదం.. ప్రపంచమంతా మార్మోగు తోందని తెలిపారు. మంగళవారం పంజాబ్‌లోని అదంపూర్ ఎయిర్ బేస్‌ను ప్రధాని మోదీ సందర్శించారు. ఈ సందర్భంగా సైనికులతో ఆయన మాట్లాడారు. అనంతరం సైనికులను ఉద్దేశించి ప్రసంగించారు. మన సైన్యం చేపట్టిన ఈ పరాక్రమం.. భారత్ సామర్థ్యానికి ప్రతి రూపమని పేర్కొన్నారు. భారత్ చూపిన ఈ పరాక్రమం.. త్రివిధ దళాల త్రివేణీ సంగమమన్నారు. పాకిస్థాన్‌కు భారత వాయుసేన తన సత్తా చాటిందంటూ ప్రశంసల జల్లు కురిపించారు. యుద్ధ క్షేత్రం లోనూ భారత్ మాతాకీ జై నినాదాలు చేశామని.. ఈ జయ జయ ద్వానాలు ప్రపంచమంతా విన్నదని ఆయన గుర్తు చేశారు. భారత్ మాతాకీ జై అనేది ప్రతీ పౌరుడి నినాదమని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

మిగతా 2లో..

### ఆపరేషన్ సిందూర్‌తో

## పాక్‌కు భారీగా నష్టం

- మా 11మంది సైనికులు చనిపోయారు..
- 78 మంది గాయపడ్డారు : పాక్ ఆర్మీ

**ఇస్లామాబాద్(జనంసాక్షి):** పహల్గామ్ దాడి తర్వాత భారత్ తీసుకున్న చర్యల కారణంగా పాకిస్తాన్ భారీ నష్టాలను చవిచూసింది. ఆపరేషన్ సిందూర్‌లో, పాకిస్తాన్‌లో పెంచి పోషించిన అనేక మంది భయంకరమైన ఉగ్రవాదులను నాశనం చేశారు. ఆ తర్వాత పాక్ భారత్ పై దాడి చేసింది. భారత్ జరిపిన ప్రతీకార దాడుల్లో చాలా మంది పాకిస్తాన్ సైనికులు మరణించారు. పాకిస్తాన్ స్వయంగా దీనిని అంగీకరించింది. భారత సైన్యం జరిపిన దాడిలో 11 మంది పాకిస్తాన్ సైనికులు మరణించగా, 78 మంది గాయపడ్డారని పాకిస్తాన్ ఆర్మీ మీడియా విభాగం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. పహల్గామ్ దాడి తర్వాత ఉగ్రవాదులను నిర్మూలిస్తామని భారత్ ప్రతిజ్ఞ చేసి ఆపరేషన్ సిందూర్ ప్రారంభించినప్పుడు భారత్, పాకిస్తాన్ మధ్య సైనిక ఘర్షణ జరిగింది. ఈ దాడిలో చాలా మంది

మిగతా 2లో..



## అందగత్తెలతో చార్మినార్ అదరహో..

**హెరిటేజ్ వాక్‌లో పాల్గొన్న 109 మంది సుందరీమణులు**

**లాడ్ బజార్‌లో షాపింగ్ చేసిన ముద్దుగుమ్మలు**

*హైదరాబాద్(జనంసాక్షి): ప్రపంచసుందరీమణులు మంగళవారం సాయంత్రం హైదరాబాద్ పాతబస్తీలో సందడి చేశారు. చార్మినార్ దగ్గర 109 దేశాల అందగత్తెలకు రెడ్ కార్పెట్ తో.. సంప్రదాయ అరబ్బీ మర్ఫా సంగీతంతో స్వాగతం పలికారు. చార్మినార్ అందాలను, చుట్టుపక్కల ప్రాంతాలను తమ సెల్ ఫోన్లలో బంధించుకున్నారు.*

మిగతా 2లో..

## ఆదివాసీలకు ఇందిరమ్మ ఇళ్లు

- గూడులేని చెంచులకు 10 వేల ఇళ్లు
- ఐటిడిఎ పరిధిలోని ఎస్టీ నియోజకవర్గాలకు అదనంగా 500 నుంచి 700 ఇళ్లు
- గవర్నర్, సీఎం ఆలోచనలకు అనుగుణంగా నిర్ణయం: మంత్రి పొంగులేటి వెల్లడి



**హైదరాబాద్(జనంసాక్షి):** తరతరాలుగా సొంత ఇళ్లకు నోచుకోని ఆదిమ, గిరిజన తెగలకు చెందిన అతి బలహీన వర్గమైన చెంచులకు సొంతింటి కలను కల్పించాలని ప్రభుత్వం సంకల్పించిందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం సాకారం చేయబోతోందని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని ఉట్నూరు, భద్రాచలం, మన్ననూర్, ఏటూరు నాగారం నాలు గు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడిఎ)ల పరిధిలో సచ్యురేషన్ పద్ధతిలో దాదాపు పదివేల చెంచు కుటుం బాలను గుర్తించడం జరిగిందని వారికి ఇందిరమ్మ ఇళుమంజూరు చేస్తున్నామని ఆయన వెల్లడించారు. ఇం దిరమ్మ ఇళ్లకు సంబంధించి మంగళవారం సచివాల యంలో అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా

మిగతా 2లో..



### కాంగ్రెస్ పాలన రైతులను అరిగోస పెడుతోంది

- ధాన్యపు రాశులను గాలికి వదిలిన సీఎం అందాల రాశుల చుట్టూ తిరుగుతున్నాడు
- ప్రభుత్వాన్ని నడపడం అంటే ప్రతిపక్షాలపై దుమ్మెత్తిపోసినంత సులువు కాదు
- ధాన్యపు రాశుల వద్ద మరణాలు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే..
- కేటీఆర్‌ను పార్టీ అధ్యక్షుడిని చేసినా ఒకే
- కేసిఆర్ ఆదేశాలు పాటిస్తా
- నేను క్రమశిక్షణ కలిగిన కార్యకర్తను
- పార్టీ మారడం అన్న ప్రచారంలో నిజం లేదు: హరీశ్ రావు

2లో

## హరీశ్.. అబద్ధాలు మానుకో

**యాసంగిలో ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం రికార్డు**

- ఇప్పటి వరకు కొనుగోళ్లు 65 శాతం పూర్తి
- కిందటేడాది కంటే 44 శాతం అధికం
- రెండేళ్ల యాసంగి సీజన్ తో పోల్చి చూస్తే 120 శాతం అధికంగా కొనుగోళ్లు
- రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ప్రారంభించిన కొనుగోలు కేంద్రాలు 8,245
- గతేడాదితో పోల్చి చూస్తే అదనంగా 1,067 కొనుగోలు కేంద్రాలు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్(జనంసాక్షి):** ధాన్యం కొనుగోలు అంశంలో అబద్దాలు మానుకోవాలని మాజీ మంత్రి హరీష్ రావుకు మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి హితవు పలికారు. ప్రతిరోజు అబద్దాలను ప్రచారం చేస్తూ అవే నిజాలుగా ప్రజలను భ్రమింపచేసే ప్రయత్నం మానుకోవాలని ఆయన ఉద్బోధించారు. ఉన్నది లేనట్లు లేనిది ఉన్నట్టు అసత్య ప్రచారం చేస్తూ ప్రజలను ధాన్యం కొనుగోలు విషయంలో హరీష్ రావు తప్పు దోవ పట్టిస్తున్నారని ఆయన విరుచుకుపడ్డారుఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఆయన ఒక ప్రకటన పోస్ట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మీరు గొప్పగా ప్రచారం చేసుకున్న కాళేశ్వరం నిరుపయోగంగా మారిన ఖరీఫ్, రబి సీజన్లను కలిపి దిగుబడి అయిన ధాన్యం 281లక్షల మెట్రిక్ టన్నులని ఆయన వివరించారు. యాసంగి సీజన్ లో ఇప్పటికే 65 శాతం మేర ధాన్యం కొనుగోళ్లు పూర్తి అయ్యాయని కిందటేడాది కంటే 44 శాతం అధికమని గడిచిన రెండేళ్ల యాసంగి సీజన్ తో పోల్చి చూస్తే 120 శాతం అధికంగా కొనుగోళ్లు జరిగాయని ఆయన

మిగతా 2లో..

## ప్రభుత్వంపై పోరుకు సిద్ధం కావాలి

**భారాస శ్రేణులకు కేటీఆర్ పిలుపు**



**హైదరాబాద్(జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వంపై వరుస పోరాటాలకు సిద్ధం కావాలని భారాస శ్రేణులకు ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపునిచ్చారు. రైతుల ఆత్మహత్యలు, వారి సమస్యల పరిష్కారంపై రాబోయే రోజుల్లో భారాస విస్తృత పోరాటాలు చేస్తుందని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ నేతలతో కేటీఆర్ హైదరాబాద్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతు భరోసా చెల్లింపులు సక్రమంగా జరగ కపోవడం, ధాన్యం కొనుగోళ్లలో చూపిస్తున్న నిర్లక్ష్యంపై, అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేలా పార్టీ కార్యాచరణ ఉండబోతోందన్నారు. నిరుద్యోగులకు మాట ఇచ్చినట్టుగా నోటిఫికేషన్లు ఇవ్వకపోవడంతో పాటు ఇటీవల వెలుగుచూసిన ఉద్యోగ నియామకాల్లో అవకతవకలపై సమగ్ర వ్యూహంతో ప్రజా ఉద్యమాలు ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర చరిత్రలోనే అత్యంత భారీ సభగా ఎల్కతుర్తి సభ నిలిచిపోతుందన్న కేటీఆర్.. విజయానికి

మిగతా 2లో..

## 'రాజీవ్ యువ వికాసం'కు సిబిల్ స్కోర్‌తో సంబంధం లేదు

**పథకంపై డిప్యూటీ సీఎం భట్టి స్పష్టత**



**భద్రాద్రి కొతగూడెం,మే13(జనంసాక్షి):** రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం స్కీమ్‌ను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. అయితే.. సిబిల్ స్కోర్ ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తారని ప్రచారం జరగడంతో యువతలో ఆందోళన నెలకొంది. గ్రామ యువతకు సిబిల్ స్కోర్‌పై పెద్దగా అవగాహన ఉండదని.. స్కీమ్ గైడ్ లైన్స్‌లో ఈ అంశాన్ని చేర్చొద్దని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో రాజీవ్ యువ వికాసం స్కీముపై డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క క్లారిటీ– ఇచ్చారు. సిబిల్ స్కోర్‌తో రాజీవ్ వికాసం స్కీమ్‌కు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. అవగాహన లేని కొన్ని సోషల్ మీడియా, ఇతర సంస్థలు సిబిల్ స్కోర్

మిగతా 2లో..

## తెలంగాణలో సైనిక్ స్కూళ్లను త్వరగా ఏర్పాటు చేయాలి

**అప్పటి వరకు మన పిల్లలకు ఏపీలో స్థానికత్వం కల్పించాలి**

**ఈ విషయంలో కేంద్ర మంత్రులు బండి, కిషన్‌రెడ్డి జోక్యం చేసుకోవాలి: మంత్రి పొన్నం**

వార్త 2లో

## చల్లని కబురు

**అండమాన్‌ను తాకిన రుతు పవనాలు : భారత వాతావరణశాఖ**

**తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షాలు.. ఆరెంజ్ హెచ్చరికలు జారీ**

**న్యూఢిల్లీ,హైదరాబాద్(జనంసాక్షి):** నైరుతి రుతుపవనాలు ప్రవేశించినట్లు వతావరణశాఖ శుభవార్త తెలిపింది. మంగళవారం మధ్యాహ్నం నాటికి అవి దక్షిణ అండమాన్ సముద్రం, నికోబార్ దీవులు, దక్షిణ బంగాళాఖాతాన్ని తాకినట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. రుతుపవనాల ఆగమనంతో గత రెండు రోజులుగా నికోబార్ దీవుల్లో భారీ వర్షాలు పడుతున్నాయని పేర్కొంది. కాగా, రానున్న మూడు, నాలుగు రోజుల్లో అండమాన్ నికోబార్ దీవులతో పాటు– దక్షిణ అరేబియా సముద్రం, బంగాళాఖాతం మధ్య వరకు విస్తరించడానికి వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని ఐఎండీ చెప్పుకొచ్చింది.

మిగతా 2లో..





## అమెరికా వస్తువులపై భారత్ సుంకాలు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** అమెరికాకు చెందిన కొన్ని రకాల వస్తువులపై ప్రతీకార సుంకాలు విధించనున్నామన్న విషయాన్ని భారత్ ప్రపంచ వ్యాణిజ్యసంస్థకు వెల్లడించింది. ముఖ్యంగా భారత స్టీల్, అల్యూమినియంపై విధించిన సుంకాలకు ప్రతిస్పందనగా ఈ నిర్ణయం తీసుకొన్నట్లు తెలుస్తోంది. కొన్ని ప్రత్యేకమైన అమెరికా వస్తువులకు ఇస్తున్న రాయితీలను నిలిపివేసి.. దిగుమతి సుంకాలను పెంచనున్నట్లు దీనిలో వెల్లడించింది. అమెరికా విధించిన టారిఫ్‌ల కారణంగా.. 7.6 బిలియన్ డాలర్ల విలువైన భారత్ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం పడనుంది. అగ్రరాజ్యం రక్షణాత్మక వైఖరిని అవలంభిస్తోందని భారత్ తప్పుపట్టిన విషయం తెలిసిందే. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చాక ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలపై భారీఎత్తున టారిఫ్‌లు విధించారు. క్రూడ్ స్టీల్ తయారీలో ప్రపంచంలోనే భారత్ రెండో స్థానంలో ఉంది. ఈ రంగంపై ట్రంప్ టారిఫ్‌ల ప్రభావం పడనుంది. ఈనేపథ్యంలో భారత్ ప్రపంచ వాణిజ్యసంస్థ వద్ద ఈ అంశాన్ని బలంగా ప్రస్తావించడంతో ఇరుదేశాల మధ్య వాణిజ్య ఘర్షణ పెరుగుతోందనడానికి

మిగతా 2లో..

## వాణిజ్య యుద్ధంలో విజేతలు ఎవరూ ఉండరు

**మరోసారి అమెరికాకు స్పష్టం చేసిన జిన్‌పింగ్**

**ఆధిపత్య ధోరణితో ఏకాకులవుతారని వెల్లడి**

**బీజింగ్(జనంసాక్షి):** వేధింపులు, ఆధిపృత ధోరణులు ప్రదర్శిస్తే.. ఒంటరిగా మిగిలిపోతారని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ వ్యాఖ్యానించారు. వాషింగ్టన్–బీజింగ్ మధ్య వాణిజ్య ఒప్పందంలో ముందడుగు పడటం.. టారిఫ్‌లకు తాత్కాలిక విరామం ఇచ్చిన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. వాణిజ్య యుద్ధాల్లో

మిగతా 2లో..



## సీబీఎస్ఈ 10,12వ తరగతి ఫలితాలు విడుదల

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** దేశవ్యాప్తంగా లక్షల మంది విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్కంఠగా ఎదురుచూస్తోన్న సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ 10, 12 తరగతుల ఫలితాలు వచ్చేశాయి. బోర్డు మంగళవారం ఈ రిజల్ట్స్ ప్రకటించింది. తొలుత 12వ తరగతి, ఆ తర్వాత 10వ తరగతి ఫలితాలను వెల్లడించింది. 10, 12వ తరగతుల ఫలితాల కోసం విద్యార్థులు తాము సాధించిన స్కోరును వెబ్‌సైట్‌ల ద్వారా తెలుసుకోవచ్చు. రోల్ నంబర్, పుట్టిన తేదీ, స్కూల్ నంబర్, అడ్మిట్ కార్డు నంబర్‌లను ఎంటర్ చేయడం ద్వారా ఫలితాలు చెక్ చేసుకోవచ్చు. అలాగే, డిజీలాకర్, ఉమాంగ్ మొబైల్ యాప్‌ల ద్వారా కూడా రిజల్ట్స్ పొందొచ్చు. 12వ తరగతిలో 83.39శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఫలితాల్లో బాలుర కంటే బాలికలే పైచేయి సాధించారు. అమ్మాయిల్లో 91.64శాతం, అబ్బాయిల్లో 85.70 శాతం మంది పాసయ్యారు. అత్యధికంగా విజయవాడలో 99.60శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఆ తర్వాత తిరువనంతపురంలో 99.32శాతం, బెంగళూరులో 95.95శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

మిగతా 2లో..



## పంజాబ్‌లో కల్తీ మద్యానికి 15 మంది బలి

## అమెరికాలో రోడ్డు ప్రమాదం

**ఘటనలో ఇద్దరు భారతీయ విద్యార్థులు మృతి**

## పశ్చిమ ఆఫ్రికాలో జిహాదీల నరమేధం

**దుశ్చర్యలో 100 మంది మృతి**

పై వార్తల వివరాలు 2 లో

## అందగత్తెలతో చార్మినార్ అదరహో..

ఆ తర్వాత చార్మినార్ దగ్గర ప్రత్యేక ఫోటో షూట్‌నిర్వహించారు. లాడ్ బజార్ లోని తొమ్మిది ప్రముఖ దుకాణాల్లో ఈ సుందరీమణులు షాపింగ్ చేసారు. గాజులు, ముత్యాల హారాలు, ఇంకా అలంకరణ వస్తువులు కొనుగోలు చేయడమే కాక.. అక్కడే గాజులు తయారీ విధానాన్ని కూడా స్వయంగా వీరు పరిశీలించారు. నాలుగు గ్రూపులుగా విడిపోయి ఒక్కో గ్రూప్ రెండు షాప్ లలో షాపింగ్ చేసేలా ఏర్పాట్లు– చేశారు. అనంతరం చార్మినార్ నుంచి చౌమహల్లా ప్యాలెస్ వరకు హెరిటేజ్ వాక్ నిర్వహించారు. హెరిటేజ్ వాక్ కు అంతరాయం కలుగకుండా ట్రాఫిక్ డైవర్షన్ విధించారు. పహెల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పాతబస్తీ వీధులన్నీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మదీనా, చార్మినార్, శాలిబండ, వొల్గా జంక్షన్, ఖిల్వత్ రోడ్లను పూర్తిగా క్లోజ్ చేశారు. ఇవాళ రాత్రి 11 వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

## మూడో జోక్యం అక్కర్లేదు

మీడియా సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. ఇక పాక్ ఆక్రమిత కశ్మీర్ పరిష్కారానికి ద్వైపాక్షిక చర్చలే మార్గమని భారత్ పునరుద్ఘాటించింది. జమ్మూ కశ్మీర్ విషయంలో భారత్ వైఖరిలో ఎలాంటి మార్పు లేదని తెలిపింది. ద్వైపాక్షిక చర్చలు తప్ప ఎలాంటి మధ్యవర్తిత్వాన్ని భారత్ అంగీకరించదని స్పష్టం చేసింది. పీవోకేను పాక్ ఖాళీ చేసే అంశం మాత్రమే మిగిలి ఉందని వెల్లడించింది "కాల్పుల విరమణపై మా వైఖరి సుస్పష్టం. ప్రపంచ దేశాల నుంచి సంప్రదింపులు జరిపిన వారితోనూ ఇదే విషయాన్ని చెప్పాం. ఉగ్రవాదులను అణచివేయడమే భారత్ ప్రాథమిక లక్ష్యం. ఉగ్రస్థావరాలపై భారత్ దాడి చేసింది. ప్రతిగా పాక్ దుస్సాహసానికి దిగింది. ప్రతిచర్యగానే భారత్ దాడులు చేసింది. వాళ్లు కాల్పులు నిలిపివేస్తే భారత్ దాడులు ఆపేస్తుంది. ఇదే విషయాన్ని ప్రపంచదేశాలకు చెప్పాం. మేము చెప్పిన విషయాన్ని ప్రపంచ దేశాల నాయకులు పాక్‌కు చెప్పి ఉంటారు. భారత్ చెప్పిన విషయాన్ని పాక్ పెడచెవిన పెట్టింది" అని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పాలన రైతులను అరిగోస పెడుతోంది

**హైదరాబాద్(జనంసాక్షి):**ధాన్యపు రాశులను గాలికి వదిలేసి.. అందాల పోటీలతో అందాల రాశుల చుట్టూ ముఖ్యమంత్రి సీఎం రేవంత్‌రెడ్డి తిరుగుతున్నడని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. దేశం కోసం సరిహద్దుల్లో యుద్ధం చేస్తుంటే.. రైతులు తమ పంట అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాల్లో యుద్ధం చేస్తున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి ఇవేవి పట్టడం లేదని.. అందాల పోటీల్లో బిజీగా ఉన్నారంటూ మండిపడ్డారు. ధాన్యపు రాశుల చుట్టూ తిరగాల్సిన వారంతా అందాల రాశుల చుట్టూ తిరుగుతున్నారన్నారన్నారు. సన్న వడ్లకు బోనస్ రూ.512కోట్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రోజుల తరబడి పెండింగ్‌లో ఉంటే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందాల పోటీల్లో బిజీగా ఉంటూ.. అందాల పోటీల మీద రివ్యూల మీద రివ్యూలు చేస్తున్నారని మండిపడ్డారు. వేలాదిమంది పోలీస్‌లను, ప్రభుత్వాధికారులను నియమించి అందాల పోటీలను నిర్వహిస్తున్నారన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతు కోసం, ఆరుగాలం కష్టపడే రైతు కష్టం తీర్చడానికి ఈ సీఎంకు సమయం లేకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. ఈ ప్రభుత్వానికి రైతులపై ఏ పాటి చిత్తశుద్ధి ఉందో అర్థమవుతున్నదన్నారు. ధాన్యపు రాశులను గాలికి వదిలేసి, అందాల పోటీలతో అందాల రాశుల చుట్టూ ముఖ్యమంత్రి, ప్రభుత్వ యంత్రాంగం తిరుగుతున్నదని ఆరోపించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లో రైతులను అరిగోస పెడుతోందని, ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తున్నదని చెప్పారు. ఈ యాసంగికి 70 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం కొంటామని ప్రభుత్వం చెప్పింది కానీ 40 లక్షల మెట్రిక్ టన్నులు కూడా దాటలేదన్నారు. కొన్న వడ్లకు రూ.4వేల కోట్లు బకాయి పడిందని గుర్తు చేశారు. 48 గంటల్లో కొన్న ధాన్యానికి రైతుల ఖాతాలో డబ్బులు వేస్తామని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రగల్భాలు పలికారని.. పది రోజులైనా కొన్న పంటకు డబ్బులు దిక్కులేదన్నారు. బోనస్ ఊసే లేదని.. యాసంగి పంటకు రూ.512 కోట్ల సన్నాలకు బోనస్ చెల్లించాల్సి ఉందన్నారు. కానీ, ప్రభుత్వం ఐదు పైసలు కూడా విడుదల చేయడం లేదని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు రోజుల తరబడి ఎదురుచూస్తున్నటువంటి పరిస్థితి నెలకొందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉన్నదని.. లారీలు లేక కొన్న లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లులోకి పోకుండా మిగిలిపోయిందన్నారు. పెట్టుబడి సహాయం అందించడంలో జాప్యం జరుగుతుందని, వానాకాలం రైతు బంధు ఎగ్గొట్టారని.. యాసంగి రైతుబంధు మూడెకరాలకు మించి వేయలేదన్నారు. పెట్టుబడి సాయం కోసం రూ.18వేల కోట్లు బడ్జెట్‌లో పెట్టామని భట్టి అంటున్నారని.. సంవత్సరమంతా మెల్లగా ఇస్తామని అంటున్నారన్నారు. కోతలు అయిపోయినా యాసంగి పెట్టుబడి సహాయం ఇంకా వేయలేదని గుర్తు చేశారు. ఎన్నికల ముందు కేసీఆర్ రూ.10వేలు ఇస్తున్నాడని.. మేం రూ.15వేలు ఇస్తామని అన్నారని.. అది కూడా పంట సీజన్ ప్రారంభం కంటే ముందే ఇస్తామని చెప్పారని.. కానీ ఇప్పుడేమో ఓడ దాటాక బోడ మల్లన్న అన్న విధంగా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. పంట పెట్టుబడి సాయం రైతులకు అందించడంలో జాప్యం.. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యానికి తక్షణమే కాంటా వేయడంలో జాప్యం.. కొన్న ధాన్యాన్ని తరలించడంలో జాప్యం.. ధాన్యం అమ్మిన తర్వాత రైతుల ఖాతాల్లో డబ్బులు వేయడంలో జాప్యం అంటూ మండిపడ్డారు.

**కేటీఆర్‌ను పార్టీ అధ్యక్షుడిని చేసినా ఒకే**

**హైదరాబాద్(జనంసాక్షి):**భారాసలో ఎలాంటి విభేదాలు లేవని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్‌కు క్రమశిక్షణ కలిగిన కార్యకర్తను. కేసీఆర్ తర్వాత కేటీఆర్‌కు నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే స్వాగతిస్తా. గతంలో కూడా ఈ అంశంపై చాలాసార్లు స్పష్టత ఇచ్చా. కార్యకర్తగా కేసీఆర్, పార్టీ ఆదేశాలను పూర్తిగా పాటిస్తా. కేసీఆర్ నిర్ణయాలకు పూర్తిగా కట్టుబడి ఉంటానని హరీశ్‌రావు స్పష్టం చేశారు. కార్యకర్తగా మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ నిర్ణయాలకు కట్టుబడి ఉంటానని ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. తాను పార్టీ మారుతున్నట్టు– సోషల్ మీడియాలో వస్తున్న వార్తలపై ఆయన స్పందించారు. ఈ మేరకు హరీష్ రావు మాట్లాడుతూ.. కెసిఆర్ మా అధ్యక్షుడు.. ఆయన చెప్పింది నేను తూ.చా. తప్పకుండా పాటిస్తానని అన్నారు. ఈ మాట తాను ఇప్పటికే చాలా సార్లు చెప్పానని.. ఎన్ని సార్లు అడిగిన ఇదే చెప్తానన్నారు. బిఆర్ఎస్ పార్టీలో ఎలాంటి విభేదాలు లేవన్నారు. కెటిఆర్ కు నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే.. తప్పకుండా స్వాగతిస్తానని చెప్పారు. ఒక కార్యకర్తగా పార్టీ నిర్ణయాన్ని, కెసిఆర్ నిర్ణయాన్ని ఎప్పుడు శిరసావహిస్తానని హరీష్ రావు క్లారిటీ– ఇచ్చారు.

## పశ్చిమ ఆఫ్రికాలో జిహాదీల నరమేధం..

**బుర్కినాఫాసో(జనంసాక్షి):**పశ్చిమ ఆఫ్రికాకు చెందిన బుర్కినా ఫాసోలో అల్‌ఖైదా అనుబంధ జిహాదీలు నరమేధం సృష్టించారు. ఈ ఘటనలో వంద మందికి పైగా మరణించినట్లు సమాచారం. మృతుల్లో ఎక్కువ మంది సైనికులు, కార్మికులు, స్థానికులు ఉన్నారు. కీలకమైన సైనిక స్థావరం, ఎంతోకాలంగా ముట్టడిలో ఉన్న కీలక పట్టణం డజిబో సహా పలు ప్రాంతాల్లో జిహాదీలు దాడులకు పాల్పడినట్లు ఒక ఎయిడ్ వర్కర్ వెల్లడించారని అంతర్జాతీయ మీడియా పేర్కొన్నాయి. "బుర్కినాఫాసో వైమానిక దళాన్ని చెదరగొట్టేందుకు జిహాదీలు ఒకేసారి ఎనిమిది ప్రాంతాల్లో దాడులు చేశాయి. డజిబో ప్రాంతంలో ప్రధానంగా ఆ దాడులు జరిగాయి" అని తెలిపాయి. అల్‌ఖైదా అనుబంధ జేఎన్ఐఎం గ్రూప్.. సాహెల్ ప్రాంతంతో అత్యంత చురుగ్గా కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఆదివారం జరిగిన నరమేధానికి బాధ్యత ప్రకటించుకుంది. 23 మిలియన్ల జనాభా కలిగిన బుర్కినా ఫాసో సైనిక పాలనలో మగ్గుతోంది. సాహెల్ ప్రాంతంలో నెలకొన్న తీవ్ర అనిశ్చితి కారణంగా నిత్యం రగులుతోంది. 2022లో జరిగిన తిరుగుబాట్లతో ఆ దేశంలో సగభాగం కంటే ఎక్కువ ఇతర గ్రూపుల అధీనంలోకి వెళ్లిపోయింది. ఆ దేశ ప్రభుత్వం పైనా తీవ్ర విమర్శలు ఉన్నాయి. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని హత్యలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

# మరోసారి దాడిచేస్తే నామరూపాల్లేకుండా చేస్తాం



అణు బాంబు హెచ్చరికలను సైతం చిత్తు చేశామని చెప్పారు. దేశంలోని ప్రతీ పౌరుడూ గర్వపడేలా మీరు చేశారంటూ సైనికులను ఈ సందర్భంగా ప్రధాని మోదీ అభినందించారు. మీరందరూ చరిత్ర సృష్టించారంటూ సైనికులను వెన్నుతట్టి ప్రోత్సహించారు. మీ కోసమే నేను ఇక్కడికి వచ్చానని చెప్పారు. వీరులను చూసినప్పుడు జీవితం ధన్యమవుతోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.'భారత్ మాతాకీ జై' నినాదం శత్రువుల చెవుల్లో గింగిరాలు తిరుగుతోందని ప్రధాని మోదీ అన్నారు. అది శత్రువుల వెన్నులో వణుకు పుట్టించిందని వ్యాఖ్యానించారు. ఉగ్రవాదాన్ని అంతం చేయాలని మన సైన్యం శపథం చేసింది. మన సైన్యం చూపిన శక్తిసామర్థ్యాలకు ఎన్ని ప్రశంసలు చేసినా తక్కువే. అణు బ్లాక్‌మెయిల్‌ను అపహాస్యం చేసింది. భారత శక్తిసామర్థ్యాలు చూసి నా జీవితం ధన్యమైంది. యుద్ధక్షేత్రంలోనూ భారత్ మాతాకీ జై నినాదాలు చేశాం. ఆకాశం నుంచి పాతాళం వరకు ఆ నినాదం మార్మోగింది. ఈ భూమి నుంచి వీర సైనికులు అందరికీ సెల్యూట్ చేస్తున్నా. ప్రతి భారతీయుడు సైన్యానికి మద్దతుగా నిలబడ్డాడు. భారత సేనలకు కృతజ్ఞతలు చెప్తున్నాడు. ధర్మసంస్థాపన కోసం ఆయుధం పట్టడం మన సంప్రదాయం.. మన విధానం. మన అక్కాచెల్లెళ్ల నుదుటి సిందూరం తుడిచినవాని నట్టింట్లోకి వెళ్లి నాశనం చేశాం అని ప్రధాని ఉద్వేగపూరిత ప్రసంగం చేశారు. ఆపరేషన్ సిందూర్, భారత్–పాక్ కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో ఆయన పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా మన భద్రతా బలగాలు ఉగ్రస్థావరాలపై ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించాయి. అది జీర్ణించుకోలేని పాకిస్థాన్ మే 9, 10వ తేదీల్లో దాడులకు యత్నించింది. అయితే వాటిని మన సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టింది. దాయాది టార్గెట్ చేయాలని యత్నించిన వాటిలో ఆదంపుర్ వైమానిక స్థావరం కూడా ఒకటి. ఈ ఉదయం నేను ఆదంపుర్ ఎయిర్‌బేస్‌కు వెళ్లాను. అక్కడ మన పోరాటయోధులను కలిశాను. ధైర్యం, దృఢ సంకల్పానికి ప్రతిరూపంగా నిలిచేవారితో మాట్లాడటం ఒక ప్రత్యేక అనుభవం. మన దేశ రక్షణ కోసం బలగాలు చేసే ప్రతిచర్యకు ప్రజలందరూ ఎప్పటికీ కృతజ్ఞతతో ఉంటారని ఎక్స్ వేదికగా మోదీ రాసుకొచ్చారు. అలాగే వారితో దిగిన చిత్రాలను షేర్ చేశారు. అక్కడికి వెళ్లి పాక్ చేసిన తప్పుడు సమాచారాన్ని తిప్పికొట్టారు.

వాయుసేన సిబ్బందితో ముచ్చటించి భుజం తట్టారు. ఆపరేషన్ వివరాలను మోదీకి బలగాలు వివరించాయి. గంటన్నరకు పైగా ఆయన అక్కడే గడిపారు. ఆ సమయంలో ఆయన ధరించిన టోపీపై త్రిశూల్ చిత్రం కనిపించింది. ఆపరేషన్ సిందూర్ గురించి దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన మరుసటిరోజు మోదీ ఈ పర్యటన చేపట్టారు. నిన్న ప్రధాని మాట్లాడుతూ.. భారత్ ప్రళయభీకర దాడులను తట్టుకోలేకే పాకిస్థాన్ చివరకు కాల్పుల విరమణ పేరుతో కాళ్లబేరానికి వచ్చిందని వెల్లడించిన సంగతి తెలిసిందే. నవయుగ యుద్ధంలో పాకిస్థాన్‌ను భారత్ మట్టి కరిపించిందని, వారు సరిహద్దుల్లో యుద్ధానికి దిగితే మనం వాళ్ల గుండె పైనే కొట్టగలిగామన్నారు. ఆ దేశ ప్రవర్తనను పరిశీలిస్తామని, ముున్ముందు ఏమాత్రం తేడా వచ్చినా ఊరుకోబోమని హెచ్చరించారు. పహల్గాంలో ఉగ్రవాదులు వికృత క్రూరత్వాన్ని ప్రదర్శించి.. కుటుంబ సభ్యుల ముందే అమాయక ప్రజలను చంపినందుకు ప్రతీకారంగా పాకిస్థాన్ లోని ఉగ్ర సౌధాలను కుప్పకూల్చి 100 మందికి పైగా పేరుమోసిన ఉగ్రవాదులను అంతమొందిం చినట్లు– ప్రకటించారు. ఆ దేశంతో చర్చలంటూ జరిగితే ఉగ్రవాద నిర్మూలన, పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై మాత్రమేనని స్పష్టంచేశారు. భారతదేశాన్ని, ప్రజలను రక్షించుకోవడానికి ఎంతపెద్ద నిర్ణయం తీసుకోడాని–కై–నా వెనుకాడబోమని పాక్‌కు తేల్చిచెప్పారు. ప్రధాని మోదీ షేర్ చేసిన చిత్రాల్లో చెక్కు చెదరకుండా ఉన్న ఎస్–400 రక్షణ వ్యవస్థ కనిపించింది. ఆదంపుర్‌లోని ఎస్–400 స్థావరాన్ని ధ్వంసం చేశామని పాక్ ప్రచారం చేసింది. భారత్‌లోని కీలకమైన మౌలిక సదుపాయాలు, విద్యుత్తు.. సైబర్ వ్యవస్థలపై దాడి చేసి ధ్వంసం చేశామని చెప్పింది. ఇదంతా హేయమైన దుష్ప్రచారం అని భారత విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తప్పుబట్టిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ ఎయిర్‌బేస్‌కు వెళ్లి మోదీ దాయాది తప్పుడు ప్రచారానికి చెక్ పెట్టారు. అలాగే భద్రతాబలగాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ఈ పర్యటన ద్వారా గట్టి సందేశం ఇచ్చారు. కాగా అంతకు ముందు ప్రధాని నరేంద్రమోదీ మంగళవారం పంజాబ్ లోని ఆదంపుర్ ఎయిర్‌బేస్ ను సందర్శించారు. అక్కడ ఉన్న సైనికులతో మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్, భారత్–పాక్ కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో ఆయన పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా మన భద్రతా బలగాలు ఉగ్రస్థావరాలపై ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించాయి. అది జీర్ణించుకోలేని పాకిస్థాన్ మే 9, 10వ తేదీల్లో దాడులకు యత్నించింది. అయితే వాటిని మన సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టింది. దాయాది టార్గెట్ చేయాలని యత్నించిన వాటిలో ఆదంపుర్ వైమానిక స్థావరం కూడా ఒకటి. "ఈ ఉదయం నేను ఆదంపుర్ ఎయిర్‌బేస్‌కు వెళ్లాను. అక్కడ మన పోరాటయోధులను కలిశాను. ధైర్యం, దృఢ సంకల్పానికి ప్రతిరూపంగా నిలిచేవారితో మాట్లాడటం ఒక ప్రత్యేక అనుభవం. మన దేశ రక్షణ కోసం బలగాలు చేసే ప్రతిచర్యకు ప్రజలందరూ ఎప్పటికీ కృతజ్ఞతతో ఉంటారు" అని ఎక్స్ వేదికగా మోదీ రాసుకొచ్చారు. అలాగే వారితో దిగిన చిత్రాలను షేర్ చేశారు. అక్కడికి వెళ్లి పాక్ చేసిన తప్పుడు సమాచారాన్ని తిప్పికొట్టారు. వాయుసేన సిబ్బందితో ముచ్చటించి భుజం తట్టారు. ఆపరేషన్ వివరాలను మోదీకి బలగాలు వివరించాయి. గంటన్నరకు పైగా ఆయన అక్కడే గడిపారు. ఆ సమయంలో ఆయన ధరించిన టోపీపై త్రిశూల్ చిత్రం కనిపించింది. ఆపరేషన్ సిందూర్ గురించి దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన మరుసటిరోజు మోదీ ఈ పర్యటన చేపట్టారు. నిన్న ప్రధాని మాట్లాడుతూ.. భారత్ ప్రళయభీకర దాడులను తట్టుకోలేకే పాకిస్థాన్ చివరకు కాల్పుల విరమణ పేరుతో కాళ్లబేరానికి వచ్చిందని వెల్లడించిన సంగతి తెలిసిందే. నవయుగ యుద్ధంలో పాకిస్థాన్‌ను భారత్ మట్టి కరిపించిందని, వారు సరిహద్దుల్లో యుద్ధానికి దిగితే మనం వాళ్ల గుండె పైనే కొట్టగలిగామన్నారు. ఆ దేశ ప్రవర్తనను పరిశీలిస్తామని, ముున్ముందు ఏమాత్రం తేడా వచ్చినా ఊరుకోబోమని హెచ్చరించారు. పహల్గాంలో ఉగ్రవాదులు వికృత క్రూరత్వాన్ని ప్రదర్శించి.. కుటుంబసభ్యుల ముందే అమాయక ప్రజలను చంపినందుకు ప్రతీకారంగా పాకిస్థాన్‌లోని ఉగ్ర సౌధాలను కుప్పకూల్చి 100 మందికి పైగా పేరుమోసిన ఉగ్రవాదులను అంతమొందించినట్లు ప్రకటించారు. ఆ దేశంతో చర్చలంటూ జరిగితే ఉగ్రవాద నిర్మూలన, పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై మాత్రమేనని స్పష్టంచేశారు. భారతదేశాన్ని, ప్రజలను రక్షించుకోవడానికి ఎంతపెద్ద నిర్ణయం తీసుకోడానికైనా వెనుకాడబోమని పాక్‌కు తేల్చిచెప్పారు.

## ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు భారీగా నష్టం

పాకిస్తాన్ సైనికులు మరణించారు. డాన్ వార్తాపత్రిక ప్రకారం, మరణించిన పాకిస్తాన్ ఆర్మీ సైనికులలో నాయక్ అబ్దుల్ రెహ్మాన్, లాన్స్ నాయక్ దిలావర్ ఖాన్, లాన్స్ నాయక్ ఇక్రముల్లా, నాయక్ వకార్ ఖలీద్, సిపాయి ముహమ్మద్ ఆదిల్ అక్బర్, సిపాయి నిసార్ ఉన్నారు. భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ పాకిస్తాన్‌లోని ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను ధ్వంసం చేసింది. వైమానిక దాడిలో అనేక ఉగ్రవాద శిబిరాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు, ఆపరేషన్ సింధూర్‌పై పాకిస్తాన్ ప్రభుత్వం, పాకిస్తాన రాజకీయ నేతలు తప్పుడు కథనాలను చెబుతూనే వస్తున్నారు. ఈ యుద్ధంలో పాకిస్తాన్ విజయం సాధించిందంటూ పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ చెప్పాడు. మరోవైపు, పాక్ వ్యాప్తంగా విక్టరీ ర్యాలీలు తీస్తున్నారు. ఈ ర్యాలీల్లో మాజీ క్రికెటర్ ఆఫ్రిదితో పాటు– పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. భారత్ ఓ వైపు క్లియర్‌గా శాటిలైట్ చిత్రాలతో పాకిస్తాన్‌కి జరిగిన నష్టాన్ని చూపిస్తుంటే, మరోవైపు తమకు ఏం కాలేదు, భారత్ తీవ్రంగా నష్టపోయిందని ఒక ఫేక్ ప్రచారాన్ని పాకిస్తాన్ చేస్తోంది. ఇదెలా ఉంటే, తాజాగా పాకిస్తాన్ ఉప ప్రధాని ఇషాక్ దార్ మాట్లాడుతూ.. భారత్ తమ 11 వైమానిక స్థావరాలపై క్షిపణి దాడి చేసినట్లు– అంగీకరించారు. భారతదేశంతో జరిగిన ఘర్షణల్లో పాకిస్తాన్ విమానాలు దెబ్బతిన్నట్లు– చెప్పాడు. పాకిస్తాన్ జెట్‌ని భారత్ కూల్చినట్లు స్పష్టమైన ఆధారాలతో వెల్లడించింది. అయితే, ఇషాక్ దార్ మాత్రం తమ జెట్ స్వల్పంగా దెబ్బతిన్నట్లు– అంగీకరించారు. భారత పైలట్ ఎవరూ కూడా పాకిస్తాన్ వద్ద లేరని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ లో భాగంగా పాకిస్తాన్ లోని చాలా కీలమైన ఎయిర్ బేస్‌లపై భారత్ తీవ్రంగా విరుచుకుపడింది. శనివారం తెల్లవారుజామున రావల్పిండిలోని నూర్ ఖాన్ ఎయిర్ బేస్‌తో సహా సర్గోదా, రఫికీ, జకోబాబాద్, స్కర్దు వంటి ఎయిర్ బేస్‌లపై విరుకుపడింది. మొత్తంగా భారత్ పాక్‌కి చెందిన 11 వైమానిక స్థావరాలను దెబ్బతీసింది. ఆపరేషన్ సిందూర్ ప్రారంభమైన తర్వాత 35–40 మంది పాకిస్తాన్ సైనిక సిబ్బంది మరణించినట్లు– భారత డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘయ్ వెల్లడించారు.

## వాణిజ్య యుద్ధంలో విజేతలు ఎవరూ ఉండరు

విజేతలు ఎవరూ ఉండరని పునరుద్ఘాటించారు. వివిధ దేశాలు కలిసి పనిచేస్తేనే ప్రపంచ శాంతి.. సుస్థిరత సాధ్యమన్నారు. బీజింగ్‌లో బ్రెజిల్, కొలంబియా, చిలీ దేశాధ్యక్షులతో జరిగిన భేటీలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఇటీవల చర్చల సందర్భంగా టారిఫ్‌లను ఉపసంహరించుకోవడానికి అమెరికా, చైనా అంగీ కరించాయి. వాణిజ్య వివాదాలను పరిష్కరించుకోవడానికి, మరిన్ని చర్చలు జరిపే నిమిత్తం టారిఫ్ యుద్ధానికి 90 రోజుల విరామం ఇస్తున్నట్లు ఇరుదేశాలు సోమవారం ప్రకటించాయి. సుంకాన్ని 115% మేర తగ్గించిన ఇరుదేశాలు చైనా వస్తువులపై టారిఫ్ రేటును 115% తగ్గించామని, దీంతో 145% సుంకం కాస్తా 30 శాతానికి పరిమితమైందని యూఎస్ ట్రేడ్ రెప్రెజెంటేటివ్ జేమిసన్ గ్రీర్ ప్రకటించారు.

## సీబీఎస్ఈ 10, 12వ తరగతి ఫలితాలు విడుదల

అత్యల్పంగా ప్రయాగ్‌రాజ్‌లో 79.53శాతం మంది పాసయ్యారు. మన దేశంలో 7,842 కేంద్రాలు, మరో 26 దేశాల్లో నిర్వహించిన సీబీఎస్ఈ 10, 12వ తరగతి పరీక్షలకు దాదాపు 42లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 24.12 లక్షల మంది పదో తరగతి పరీక్షలు, 17.88లక్షల మంది 12వ తరగతి పరీక్షలు రాశారు. ఫిబ్రవరి 15 నుంచి ఏప్రిల్ 4 మధ్య సీబీఎస్ఈ 10, 12వ తరగతి పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. విద్యార్థుల్లో అనారోగ్యకరమైన పోటీని నివారించేందుకు సీబీఎస్ఈ బోర్డు గత కొన్నేళ్లుగా మెరిట్ జాబితాలను వెల్లడించకూడదని నిర్ణయించిన విషయం తెలిసిందే.

### అమెరికా వస్తువులపై భారత్ సుంకాలు

సంకేతంగా నిలిచింది. సరికొత్త వాణిజ్య ఒప్పందానికి న్యూదిల్లీ – వాషింగ్టన్ అత్యంత సమీపంలోకి వచ్చినట్లు వార్తలొస్తున్న వేళ ఈ పరిణామాలు చోటుచేసుకోవడం గమనార్హం. అమెరికాకు వాణిజ్యలోటును తగ్గించేందుకు భారత్ చాలా రాయితీలను ఈ డీల్ ద్వారా ఆఫర్ చేసినట్లు ప్రచారం జరిగింది.

## తెలంగాణలో సైనిక్ స్కూళ్లను త్వరగా ఏర్పాటు చేయాలి

**హైదరాబాద్(జనంసాక్షి):**రాష్ట్రంలో సైనిక్ స్కూల్ ఏర్పాటు చేసే వరకు ఏపీలో తెలంగాణ పిల్లలకు స్థానికత్వం కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. కేంద్రం, ఏపీ సర్కార్ నిర్ణయంతో సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష రాసిన 20వేల మంది విద్యార్థులు నైరాశ్యంలో ఉన్నట్లు తెలిపారు. దేశంలో దాదాపు అన్ని రాష్ట్రాల్లో సైనిక్ స్కూళ్లు ఉన్నాయని, తెలంగాణలో తొందరగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయంలో కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వంపై పోరుకు సిద్ధం కావాలి

కారణమైన ప్రతి కార్యకర్త, నేతకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర రాజకీయాలకు ఎప్పుడూ కేంద్ర బిందువు భారాస పార్టీయే అన్న ఆయన.. వరంగల్ సభ తర్వాత ప్రజలు, కా ర్యకర్తల్లో ఓ పాజిటివ్ ఎనర్జీ వచ్చిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ అరాచకాలపై అలుపెరగని పోరాటం చేసే ఉత్సాహం కలిగిందని.. రాష్ట్ర ప్రజలకు ఏనాటికైనా భారాసనే శ్రీరామరక్ష అన్న సంగతి మరోమారు నిరూపితం అయిందని అన్నారు.

## పంజాబ్‌లో కల్తీ మద్యానికి 15మంది బలి

**చండీఘడ్(జనంసాక్షి):**అమృత్‌సర్‌లోని మజితా ప్రాంతంలో కల్తీ మద్యం సేవించి 15 మంది మరణించగా, మరో ఆరుగురు ఆసుపత్రి పాలయ్యారు. ఈ ఘటనలో నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనపై అమృత్‌సర్ ఎస్ఎస్పీ మనీందర్ సింగ్ మాట్లాడుతూ.. మజితాలో సోమవారం రాత్రి 9.30 గంటల ప్రాంతంలో కల్తీ మద్యం సేవించి ప్రజలు చనిపోతున్నారని మాకు సమాచారం అందింది. మేము వెంటనే చర్యలు తీసుకుని నలుగురిని అరెస్టు చేశాం. ప్రధాన సరఫరాదారు ప్రభ్జీత్ సింగ్‌ను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు.

# ఆదివాసీలకు ఇందిరమ్మ ఇళ్లు

మంత్రి మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో శాశ్వత గృహాలను నిర్మించా లని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సందర్భాల్లో సూచించారని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలోనే వారిద్దరి సూచనల మేరకు గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి, వారి నివాస గృహాల నిర్మాణంపై అనేక సూచనలు చేశారని అందులో భాగంగానే గిరిజన ప్రాంతాల్లో చెంచులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. అడవులను నమ్ముకొని జీవించే గిరిజనుల్లో చెంచులు ఒక జాతి అని. వారు అడవుల్లో వేటాడటం, అటవీ ఫలసాయం సేకరించి అమ్ముకొని జీవనం సాగిస్తున్నారని ఆయన తెలిపారు. చిన్నచిన్న గుడిసెలు తప్ప వీరికి పక్కా ఇల్లు ఎలా ఉంటుందో తెలియని ఆయన వాపోయారు. అలా అని ఆ అడవి ప్రాంతాల్ని వదలి వారు బ్రతక లేరని ఆయన తెలిపారు. అందుకే వారు జీవించే ప్రదేశంలోనే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి పొంగులేటి తెలిపారు. దశాబ్దాలుగా ఏ ప్రభుత్వం ఈ దిశగా ఆలోచన కూడా చేయలేదన్నారు. ఉట్నూరు ఐటిడిఎ పరిధిలో ఆసిఫాబాద్‌లో 3,551 ఇళ్లు, బోథ్‌లో 695 ఇళ్లు, ఖానాపూర్‌లో 1,802 ఇళ్లు, సిర్పూర్ 311 ఇళ్లు, అదిలాబాద్‌లో 1,430 ఇళ్లు, బెల్లంపల్లిలో 326 ఇళ్లు, భద్రాచలం ఐటిడిఎ పరిధిలో అశ్వరావుపేటలో 105 ఇళ్లు, మున్ననూర్ చెంచు స్పెషల్ ప్రాజెక్ట్‌లో భాగంగా అచ్చంపేట్ 518 ఇళ్లు, మహబూబ్‌నగర్ 153 ఇళ్లు, పరిగిలో 138 ఇళ్లు, తాండూర్‌లో 184 ఇళ్లు మొత్తంగా 9,395 ఇళ్లను మంజూరు చేస్తున్నామని మంత్రి పొంగులేటి ప్రకటించారు. ఈ ఏడాది రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని, అయితే ఐటిడిఎ పరిధిలోని గిరిజన నియోజకవర్గాలకు అదనంగా 500 నుంచి 700 ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించినట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కొలిక్కి వచ్చిందని, అయితే ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇళ్లకు గాను 20 శాతం ఇళ్లను బఫర్ కింద పెట్టుకోవడం జరుగుతుందన్నారు. పట్టణ ప్రాంతాల్లో ముఖ్యంగా జిహెచ్ఎంసీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన తెలిపారు. పట్టణంలోని ముఖ్య ప్రాంతాల్లోని మురికి వాడల్లో జీవనం కొనసాగిస్తున్న పేదలు అక్కడే ఉండడానికి ఇష్టపడుతున్నారని , హైదరా బాద్‌కు దూరంగా ఇళ్లు నిర్మించి ఇస్తే తీసుకోవడానికి ఆసక్తి చూపడం లేదన్నారు. గత ప్రభుత్వం కొల్లూరులో డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి హైదరాబాద్‌లో ఉన్నపేదలకు కేటాయిస్తే వాటిని తీసుకోవడానికి ఎవరూ ముందుకు రాలేదన్నారు.

## హరీశ్.. అబద్దాలు మానుకో

వివరించారు. యాసంగి సీజన్ లోనూ ధాన్యం దిగుబడిలో తెలంగాణా రాష్ట్రం రికార్డు సాదించిందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఖరీఫ్ సీజన్ లో 66.7 లక్షల ఎకరాలు సాగు చేస్తే 153.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అయ్యిందని, ప్రస్తుత యాసంగి సీజన్ లో 55 లక్షల ఎకరాల్లో సాగుచేస్తే 127 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా వేస్తున్నా మన్నారు. అంటే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధి కారంలోకి వచ్చిన సంవత్సరం వ్యవదిలోనే ఖరీ ఫ్, రబీ సీజన్ లు కలిపి దిగుబడి అయ్యో మొ త్తం కలిపి 280 లక్షల మెట్రిక్ టన్నులన్నారు. ధాన్యం దిగుబడి లో ఇదో చారిత్రాత్మకమైన రికార్డు గా ఆయన అభివర్ణించారుఈ యాసంగి సీజన్ లో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు 65 శాతం మేర ధాన్యం కొనుగోలు పూర్తి చేసిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ రోజు సాయంత్రం వరకు ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యం 43.10 లక్షల మెట్రిక్ టన్నులని ఆయన వెల్లడించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా విడుదల చేసిన ప్రకటనలో ధాన్యం కొనుగోలు వివరాలను సమగ్రంగా వివరించారు. 2023–24 యాసంగి సీజన్ తో పోల్చి చూసినప్పుడు ఈ యాసంగి సీజన్ లో ప్రభుత్వం ఈ రోజు సాయంత్రం వరకు కొనుగోలు చేసింది 23.48 లక్షల మెట్రిక్ టన్నులు అధికంగా ఉన్నాయాన్నారు. అదే విదంగా 2023–24 అంటే గతేడాదితో పోల్చి చూస్తే కూడా ప్రభుత్వం తాజగా కొనుగోలు చేసింది 13.22 లక్షల మెట్రిక్ టన్నులు అధికంగా కొనుగోలు చేశామన్నారు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు 8,245 అని గతేడాది కంటే అదనంగా 1,067 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామన్నారు. ఈ యాసంగి సీజన్ లో 60.14 లక్షల ఎకరాలలో రైతులు సాగు చేయగా లక్షా 29 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవ్వుతుందని అంచనా వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు అందులో 70.13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తున్నట్లు ప్రభుత్వం అంచనా వేస్తోందన్నారు ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 6.58 లక్షల మంది రైతుల నుండి ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేసిందన్నారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన 43.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యంలో 27. 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాం దొడ్డు రకాలని,15.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాం సన్నాలు ఉన్నట్లు ఆయన తెలిపారు.

## 'రాజీవ్ యువ వికాసం'కు సిబిల్ స్కోర్‌తో సంబంధం లేదు

విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని అన్నారు. ఈ స్కీమ్‌కు సంబంధించి మండల స్థాయిలో ప్రాసెస్‌ను ప్రారంభమైందని.. జూన్ రెండవ తేదీ కల్లా లబ్ధిదారులకు మంజూరు లెటర్లు అందజేస్తామన్నారు. నిరుద్యోగ యువత తలెత్తుకొని బతికెందుకు రాజీవ్ యువ వికాస పథకాన్ని తీసుకొచ్చామని చెప్పారు. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని బయ్యారం, టేకులపల్లి మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు భట్టి శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజీవ్ యువ వికాసం లాంటి స్కీమ్ భారత దేశంలోనే ఎక్కడ లేదని అన్నారు. రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువకులు వాళ్ల కాళ్ళ మీద వాళ్ళు నిలబడేందుకు స్వయం ఉపాధి అవకాశాన్ని ఎంచుకొని ఎదగడానికి రాజీవ్ యువ వికాసం స్కీమ్ ఒక వరం లాంటిదన్నారు. పది సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఎలాంటి భృతిని, ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని మండిపడ్డారు.

## చల్లని కబురు

మే 27వ తేదీ నాటికి ఈ రుతుపవనాలు కేరళను తాకే ఛాన్స్ ఉందని ఇప్పటికే వాతావరణ శాఖ అధికారులు అంచనా వేశారు. కాగా, సాధారణంగా జూన్ 1వ తేదీ నాటికి రుతుపవనాలు అండమాన్ ను తాకుతాయి. కానీ, ఈ సారి మాత్రం అంతకంటే ముందుగానే వచ్చేందుకు అవకాశాలు కనబడుతున్నాయి. అలా, జరిగితే 2009 తర్వాత అంచనాల కంటే ముందే రుతుపవనాలు రావడం మళ్లీ ఇప్పుడే. అప్పుడు, మే 23వ తేదీనే నైరుతి రుతుపవనాలు కేరళను తాకగా.. ఈ సారి సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే ఛాన్స్ ఉందని ఐఎండీ పేర్కొనింది. ఇక, జూన్ 12వ తేదీ వరకు తెలంగాణను నైరుతి రుతుపవనాలు తాకనున్నాయి. తెలంగాణలో ఈ సారి సాధారణం కంటే అధిక వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాష్ట్రంలో మరో వారం రోజుల్లో అధిక ఉష్ణోగ్రతల ప్రభావం ముగియనుంది అని భారత వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉత్తర దక్షిణ ద్రోణి ప్రభావంతో పాటు ఉపరితల చక్రవాక ఆవర్తనాల ప్రభావంతో తెలంగాణలో వర్షాలు కురుస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. వీటితోపాటు క్యములోనింబస్ మేఘాల వల్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయని తెలిపింది.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం

**న్యూయార్క్(జనంసాక్షి):** ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లిన ఇద్దరు భారతీయ విద్యార్థులు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. వారు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. మృతులను 23 ఏళ్ల సౌరవ్ ప్రభాకర్, 20 ఏళ్ల మానవ్ పటేల్‌గా గుర్తించారు. అమెరికా కాలమానం ప్రకారం శనివారం ఉదయం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వీరిద్దరూ ఒహాయోలోని క్లీవ్‌ల్యాండ్ స్టేట్ యూనివర్సిటీలో చదువుతున్నారు. మే 10న పెన్సిల్వేనియాలోని లాంకస్టరన్ కౌంటీలో వీరు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పింది. రోడ్డు పక్కనే ఉన్న చెట్టును ఢీకొట్టి వంతెన మధ్యలో ఇరుక్కుపోయింది. ప్రమాద సమయంలో సౌరవ్ ప్రభాకర్ వాహనాన్ని నడుపుతుండగా.. మానవ్, మరో వ్యక్తి కారులో ఉన్నారు. ఈ ప్రమాదంలో సౌరవ్, మానవ్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. మరో ప్రయాణికుడికి తీవ్ర గాయాలయ్యాయి. అతడిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ఘటనపై న్యూయార్క్‌లోని భారత కాన్సులేట్ జనరల్ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. మృతుల కుటుంబాలకు సంతాపం ప్రకటించింది.

# వన్యప్రాణులకు తాగునీటి సదుపాయాలు కల్పించాలి

- అగ్ని ప్రమాదాల నివారణకు సంసద్ధంగా ఉండాలి
- రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్, మే 13 (జనంసాక్షి) :** వన్యప్రాణులకు తాగునీటి సదుపాయం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. అడవుల్లో అగ్ని ప్రమాదాలు, నివారణ, వన్యప్రాణి సంరక్షణ చర్యలపై రాష్ట్ర అటవీ, పర్యారణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సంబంధిత ఉన్నతాధికారులతో సచివాలయంలోని తన ఛాంబర్‌లో మంగళవారం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ జోన్ల సీసీఎఫ్ లు, అన్ని జిల్లాల డీఎఫ్ఓలతో ఆమె మాట్లాడారు. రాష్టవ్యాప్తంగా ఉన్న అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణకు ఏం పరికరాలు వాడుతున్నారని అధికారులను ఆరా తీశారు. ఒకేసారి పెద్ద అగ్ని ప్రమాదాలు జరిగితే వాటిని నివారించేందుకు అన్ని పరికరాలు అందుబాటులో ఉన్నాయా అని తెలుసుకున్నారు. ఏ జిల్లాలో ఎక్కువ అగ్నిప్రమాదాలున్నాయి... వాటి వల్ల వన్యప్రాణులు ఇబ్బందులు పడకుండా ఏం చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. అందుకు మంత్రికి వైల్డ్ లైఫ్ బోర్డు ఉన్నతాధికారులు వివరణ ఇచ్చారు. వేసవి దృష్ట్యా అడవుల్లో, జూ లలో వన్యప్రాణుల, ఇతర జంతవులకు తగిన తాగునీటి సదుపాయాల కల్పన ఉందా అడిగి తెలుసుకున్నారు. ఈ వేసవిలో జంతువుల కోసం 2,168 నీటి గుంతలు ఏర్పాటు చేసినట్టు మంత్రికి అధికారులు వివరించారు. నీటి గుంతల్లోకి నీటిని ప్రతిరోజూ ట్రాక్టర్ ట్యాంకర్ల ద్వారా ఎప్పటికప్పుడు తీసుకువస్తున్నట్టు అధికారులు వివరణ ఇచ్చారు. నెహ్రూ జూ పార్కు, వరంగల్ జూ పార్కులలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వన్యప్రాణులకు నీటి విషయంలో, ఆహారం విషయంలో ఎటువంటి అశ్రద్ధ వహించద్దని ఆదేశించారు. ప్రత్యేకంగా నీటి లభ్యత ఉన్న ఆహార పదార్ధాలు, పండ్లను(దోసకాయ, పుచ్చకాయ వంటి) వాటికి ఆహారం అందజేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్సు సమావేశంలో పీసీసీఎఫ్(హెఓఎఫ్ఎఫ్ డాక్టర్.సువర్ణ, పీసీసీఎఫ్ (వైల్డ్ లైఫ్) ఈలు సింగ్ మేరు, పీసీసీఎఫ్( స్కీమ్స్) జవహర్, వైల్డ్ లైఫ్ ఓఎస్డీ శంకరన్, నెహ్రూ జూ పార్క్ డైరెక్టర్ సునీల్ హీరామత్ తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి కలెక్టరేట్‌లో అగ్ని ప్రమాదం

- గ్యాస్ లీక్ అయి చెలరేగిన మంటలు
- ఫైర్ అధికారుల చొరవతో తప్పిన ప్రమాదం






**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో మంగళవారం రాత్రి ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించింది. గ్యాస్ లీక్ అయి మంటలు చెలరేగాయి. ఫైర్ అధికారులు స్పందించి సకాలంలో ఘటన స్థలికి చేరుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. వివరాలు ఇలా ఉన్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రం లోని మంజూరునగర్ శివారులో గల కొత్త కలెక్టరేట్ రెండో అంతస్తు భవనంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వహిస్తున్నారు. మహిళలకు ఆర్థికంగా, ప్రోత్సాహకంగా ఉండేందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మహిళా క్యాంటీన్లను ఏర్పాటు చేసింది. క్యాంటీన్ల ఏర్పాటుతో ఆర్థికంగా వారిని బలోపేతం చేయాలనే సదుద్దేశంతో ప్రభుత్వం ఈ క్యాంటీన్లకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో మహిళా సంఘం సభ్యులు క్యాంటీన్ నిర్వహిస్తున్నారు. అయితే ప్రమాదవశాత్తు మంగళవారం రాత్రి క్యాంటీన్లో ఉన్న గ్యాస్ సిలిండర్ లీక్ అయి మంటలు చెలరేగాయి. దీంతో సెక్యూరిటీ సిబ్బంది వెంటనే ఫైర్ అధికారులకు సమాచారం అందించగా ఎస్ ఎఫ్ ఓ శ్రీనివాస్, సుజిత్, ప్రతాప్, నరేష్, ప్రశాంత్ తదితరులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. ఫైర్ అధికారులు సమయానికి చేరుకొని మంటలను ఆర్పడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లు అయ్యింది. అయితే గ్యాస్ ఎలా లీక్ అయింది అనే పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### గ్యాస్ లీక్ కావడంపై అనుమానాలు..?

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో మంగళవారం రాత్రి గ్యాస్ లీక్ కావడంపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గత కొద్ది రోజులుగా కలెక్టరేట్ కార్యాలయంలో అధికారులు అందుబాటులో ఉండడం లేదు. జిల్లాలోని కాలేశ్వరంలో పుష్కరాల పనుల ఏర్పాట్లు జరుగుతుండగా అధికారులు పర్యవేక్షణకు వెళ్తున్నారు. కార్యాలయంలోని జిల్లా కలెక్టర్ తో పాటు మరికొంతమంది అధికారులు పనుల పర్యవేక్షణకు వెళుతుండగా వివిధ శాఖల అధికారులు కూడా ఇదే అదునుగా భావించి గైర్హాజరు అవుతున్నట్లు తెలుస్తోంది. అయితే కార్యాలయంలో కొద్దిరోజుల నుండి సందడి తగ్గింది. ఇదే సమయంగా భావించి ఎవరైనా కావాలని చేశారా, లేక ప్రమాదవశాత్తు ఈ ప్రమాదం జరిగిందా..? అనే అనుమానాలు కూడా జిల్లాలో వ్యక్తం అవుతున్నాయి. ఏది ఏమైనా నిత్యం ప్రజలు అధికారులతో నిండి ఉండే కలెక్టరేట్ లో ఎవరూ లేని సమయంలో గ్యాస్ లీక్ అయి మంటలు చెలరేగడం, ఫైర్ అధికారులు సకాలంలో వచ్చి చల్లార్చడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లు అయింది.



## చలో వరంగల్ విజయవంతం చేయాలి

**హన్మకొండ (జనంసాక్షి) :** పార్లమెంటు ఆమోదించిన వక్ఫ్ (సవరణ) చట్టాన్ని వ్యతిరేకిస్తూ ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు వరంగల్ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 18న జరిగే కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనాలని హనుమకొండ ఎన్జీవోస్ కాలనీ మదీనా మస్జీద్ కమిటీ అధ్యక్షులు మహ్మద్ ఇజాజ్ , సభ్యులు అహ్మద్ హుస్సేన్, ఇమామ్ సయ్యద్ నిసార్ అహ్మద్‌లు తెలిపారు. 'వక్ఫ్ బచావో, దస్తూర్ బచావో' (వక్ఫ్ ఆస్తులను, రాజ్యాంగాన్ని రక్షించండి) పేరిట దేశవ్యాప్త ప్రచారాన్ని కార్యక్రమం దేశవ్యాప్తంగా పలు నగరాల్లో కొనసాగుతోంది. దీనిలో భాగంగా ఈనెల 18 సాయంత్రం 6 గంటలకు ఎంజీఎం సమీపంలోని ఇస్లామియా కళాశాల మైదానంలో ఈ కార్యక్రమం జరగనుంది. హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, మౌలానా మహ్మద్ ఫసిహుద్దిన్ సాహెబ్ ఖాస్మీ సహా ప్రముఖులు హాజరవుతున్నారు. ఈ వక్ఫ్ సవరణ రాజ్యాంగ హక్కులను మరియు మైనారిటీ వర్గాల యాజమాన్యంలోని వక్ఫ్ ఆస్తుల రక్షణను ప్రమాదంలో పడేస్తుందని, రాజ్యాంగపరమైన చిక్కులను ప్రజలకు స్పష్టం చేస్తూ ,వక్ఫ్ ఆస్తులను దేశం యొక్క లౌకిక నిర్మాణాన్ని కాపాడటానికి ప్రజాభిప్రాయాన్ని సమీకరించడంలో భాగంగా జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలందరిని సమాయత్తం చేసేందుకు కరపత్రాలతో మంగళవారం ప్రచారాన్ని నిర్వహించారు.

## ప్రజావాణిలో 287 దరఖాస్తులు

- దరఖాస్తులు స్వీకరించిన చిన్నారెడ్డి, దివ్య



**హైదరాబాద్, మే 13 (జనంసాక్షి) :** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 287 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 94, విద్యుత్ శాఖకు సంబంధించి 22, రెవెన్యూ శాఖకు సంబంధించి 61, మున్సిపల్ శాఖకు 18, ప్రవాసి ప్రజావాణి కి 02, ఇందిరమ్మ ఇండ్ల కోసం 50 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 40 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. సీఎం ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు.

## అందాల పోటీల వ్యతిరేక వేదిక నాయకుల హౌస్ అరెస్టుకు ఖండన





**హైదరాబాద్ (జనంసాక్షి) :** అందాల పోటీల వ్యతిరేక వేదిక మహిళా, విద్యార్థి, యువజన నాయకుల ఇళ్లు, ఆఫీసుల నుండి బయటకు రానీయకుండా పోలీసులు అడ్డుకొని హౌస్ అరెస్ట్ చేశారు. ఎందుకు అరెస్టు చేస్తున్నారని అడగగా, మంగళవారం చార్మినార్ ప్రాంతంలో హెరిటేజ్ వాక్, చావముహల్లాలో డిన్నర్ కార్యక్రమాలు ఉన్నాయి. వీటికి మీ వైపు నుండి అంతరాయం కలగకుండా ముందస్తుగా అరెస్టు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశమని చెప్పారు. వాస్తవానికి ఎటువంటి కార్యక్రమాలు లేవనే విషయం రాష్ట్ర ప్రభుత్వానికి,పోలీసులకు తెలుసు. అయినప్పటికీ హౌస్ అరెస్టులు చేశారు. ఈ ప్రజాస్వామ్య లో వివిధ సమస్యలపై తమ గొంతు లేవనేత్తడానికి, నిరసన గళం వినిపించడానికి ప్రతి పౌరునికి హక్కు ఉందని, ఈ హక్కును కాలరాస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ఐక్యవేదిక నాయకులను గృహనిర్బంధం చేయడం అత్యంత అప్రజాస్వామిక చర్య అని ఖండించారు.

# ఐటి కమిషనర్ విషయంలో కీలక అంశాలు

- లంచంగా రూ.2.5కోట్ల విలువైన ప్లాట్ రిజిస్ట్రేషన్

**హైదరాబాద్, మే 13 (జనంసాక్షి) :** ఇటీవల ముంబయిలో సీబీఐకి చిక్కిన హైదరాబాద్ ఆదాయపు పన్ను కమిషనర్ జీవన్‌లాల్ కేసు దర్యాప్తులో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. అతను రూ.70 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ సంగతి తెలిసిందే. ముంబయికి చెందిన ఎన్‌డీడబ్ల్యూ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నుంచి రూ.2.5కోట్ల విలువైన ప్లాట్‌ను లంచంగా తీసుకున్నట్లు- తేలింది. ఖమ్మం జిల్లాకు చెందిన బినామీ దండెల్ వెంకటేశ్వరుల పేరిట ఆ ప్లాట్‌ను రిజిస్ట్రేషన్ చేయించినట్లు- అధికారులు గుర్తించారు. అంతేకాకుండా ముంబయిలోని మరో రెండు సంస్థల నుంచి రూ.35 లక్షలు లంచం తీసుకున్నట్లు- సీబీఐ గుర్తించింది. ఈ సొమ్మును హవాలా ద్వారా స్వీకరించినట్లు- దర్యాప్తు బృందం ఆధారాలు సేకరించింది. షాపూర్జీ పల్లోంజీ నిర్మాణ సంస్థ ట్యాక్సేషన్ ఫైల్ పెండింగ్‌ను క్లియర్ చేసేందుకు రూ.1.20 కోట్లు- లంచం డిమాండ్ చేసినట్లు సీబీఐకి స్పష్టమైన సమాచారం ఉంది. ఇద్దరు మధ్యవర్తుల ద్వారా రూ.15 లక్షలు లంచం తీసుకున్న జీవన్ లాల్.. మరో రూ.70 లక్షలు తీసుకుంటుండగా పక్కా ఆధారాలతో సీబీఐ అధికారులు పట్టు-కున్నారు. ఈ వ్యవహారంలో మొత్తం 15 మందిపై సీబీఐ అధికారులు కేసులు నమోదు చేశారు. లంచం ఇచ్చిన వారిని కూడా నిందితులుగా చేర్చారు.

## నేడు పౌరహక్కుల సంఘం ఉమ్మడి జిల్లా 5వ మహాసభలు

**హైదరాబాద్, మే 13 (జనంసాక్షి) :** పౌరహక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ 5వ మహాసభలు రేపు 14 మే 2025 ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఫిల్మ్ భవన్ (కలెక్టరేట్ రోడ్డు) కరీంనగర్లో జరగనున్నాయి. రెండు సెషన్లుగా జరిగే ఈ సభల్లో ఉదయం 10 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు మొదటి సెషన్‌లో బహిరంగ సభ, కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి అనే అంశంపై శ్రీపతి రాజగోపాల్, అధ్యక్షుడు,పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ అధ్యక్షతన వక్తలు పౌరహక్కుల సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, వీక్షణం ఎడిటర్ ఎన్ వేణుగోపాల్, పౌరహక్కుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్.నారాయణరావు, సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి ప్రసంగిస్తారు.. ప్రజా కళా మండలి కళాకారులు పాల్గొంటారు. మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటవరకు అంతర్గత సమావేశం సభ్యులకు మాత్రమే.

## 18న పౌరహక్కుల సంఘం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా 16వ మహాసభలు



**గద్వాల్ (నడిగడ్డ, జనంసాక్షి) :** ఈ నెల 18న పౌరహక్కుల సంఘం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా 16వ మహాసభలు నిర్వహిస్తున్నట్టు తెలంగాణ పౌరహక్కుల సంఘం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కమిటీ పేర్కొంది. గద్వాల్‌లోని నల్లకుంటలో గల నవోదయ విద్యాలయంలో 18న ఉదయం 10 గంటలకు మహాసభలు ప్రారంభం కానున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించబోయే బహిరంగ సభలో ఆపరేషన్ కగార్‌ను వ్యతిరేకించాలని, శాంతి చర్చలు కొనసాగించాలని డిమాండ్ చేయనున్నారు. ఈ మేరకు మంగళవారం నిర్వహించిన కరపత్రం ఆవిష్కరణలో పౌరహక్కుల సంఘం మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు ఎండి సుభాన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎం మహదేవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు పి విజయ భాస్కర్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాటికొండలో తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

**స్టేషన్ ఘన్పూర్, మే 13 ( జనం సాక్షి ) :** తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగలు పడి వెండి, బంగారం తో పాటు నగదు ఎత్తుకెళ్లిన సంఘటన మండలంలోని తాటికొండ గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన బాధితుడు వనమాల మాల వేద కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 4 వ తేదీన తన కూతురు వివాహం నిమిత్తం వరంగల్ కి వెల్లడం జరిగింది.మంగళవారం ఉదయం ఇంటి తలుపులు తీసి ఉన్నది గమ నించి గ్రామానికి చెందిన ఓవ్యక్తి వేదకుమార్ కు సమా చారం ఇవ్వడంతో వెంటనే కుటుంబ సభ్యులతోకలిసి ఇంటికి చేరుకున్నారు. ఇంట్లోకి వెళ్లి చూసేసరికి గుర్తు తెలియని వ్యక్తులు ఇంటికి వేసిన బేడాన్ని పగలగొట్టి ఇంట్లోకి చొరబడి ఇంట్లో బీరువాలో ఉన్న 5 గ్రాముల బంగారం, 40 తులాల వెండి,లక్ష రూపాయల నగదు తో పాటు కిరాణా సామాను ఎత్తుకెళ్లడం జరిగిందని బాధితుడు బోరున విలపించాడు. ఎస్ఐ వినయ్ కుమార్ పోలీస్ సిబ్బందితో గ్రామానికి చేరుకొని ఇంటిని పరిశీలించి బాధిత కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసు కున్నారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వేణు తెలిపారు.

# దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్




**నస్పూర్, మే 13, (జనంసాక్షి):** నస్పూర్ లో తాళాలు వేసిన ఇండ్లల్లో దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకొని అరెస్టు చేశామని మంచిర్యాల గ్రామీణ సీఐ అశోక్,నస్పూర్ ఎస్సై ఉపేందర్ రావు పేర్కొన్నారు.వారు తెలిపిన వివరాల ప్రకారం అభినవ కాలనీకి చెందిన కూసి తిరుపతి ఈనెల 9న సాయంత్రం ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో పెద్దపల్లి జిల్లా జూలకంటి మండలం చీమల పేట గ్రామం కు వెళ్ళాడు.మరసటి రోజు వచ్చి చూసేసరికి ఇంటి ప్రధాన ద్వారం తలుపుల తాళం పగలగొట్టి ఉంది.ఇంట్లోకి వెళ్లి చూడగా బెడ్ రూమ్ లో ఉన్న టేబుల్ లాకర్ ఓపెన్ చేసారు. అందులో ఉన్న పావుతులం బంగారం,2000 రూపాయల నగదు కనిపించలేదు.దేవుడు గదిలో ఉన్న 30 తులాల వెండి వస్తువులు కూడా కనిపించలేదు.దీంతో గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి దొంగతనానికి పాల్పడ్డారని కూసి తిరుపతి నస్పూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.డీసీపీ భాస్కర్,ఏసీపీ ప్రకాష్ ఆదేశాల మేరకు మూడు పోలీస్ బృందాలను ఏర్పాటుచేసి 12వ తేదిన సాయంత్రం నస్పూర్ పట్టణ పరిధిలోని జిల్లా కలెక్టరేట్ చౌరస్తా వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా మంచిర్యాల నుండి గోదావరిఖనికి వేగంగా వెళుతున్న అనుమానిత కారుని ఆపాము.అందులో ఉన్న ఇద్దరు అనుమానితులను పట్టుకొని విచారించగా తాము నస్పూర్ లో దొంగతనం చేసామని నేరం ఒప్పుకోవడంతో రిమాండ్ కు తరలించామని తెలిపారు.నిందితులు రానమల్లె గజానంద్(21) అదిలాబాద్, సయ్యద్ అమాన్ (19) మహారాష్ట్ర కు చెందిన వారని పేర్కొన్నారు.

# దేశంలో తుర్కియా వ్యతిరేక నినాదం

- ఆ దేశ యాపిల్ల అమ్మకాలపై నిషేధం

**పుణె, మే13 (జనంసాక్షి) :** పాకిస్థాన్‌లోని ఉగ్రవాదులు, వారి స్థావరాలను అంతం చేయడమే లక్ష్యంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు వ్యతిరేకంగా పాకిస్థాన్‌కు తుర్కియే అనుకూలంగా వ్యవహరించడం పై దేశవ్యాప్తంగా వ్యతిరేకత వస్తోంది. దీంతో టర్కీ ఎర్డోగాన్ ప్రభుత్వం తీరుపై మనదేశంలో తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. 'బాయ్‌కాట్ తుర్కియే' పేరుతో సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం జరిగింది. తాజాగా 'బ్యాన్ తుర్కియే' అంటూ పలువురు వ్యాపారులు కూడా ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులను విక్రయించేందుకు నిరాకరిస్తున్నారు. పాక్‌తో ఉద్రిక్త పరిస్థితుల వేళ దేశంలో బాయ్‌కాట్ తుర్కియే నినాదం ఊపందుకుంది. ఈ క్రమంలో తాజాగా పుణెలోని వ్యాపారులు కూడా ఆ దేశం యాపిల్‌లను బహిష్కరిస్తున్నట్లు- నిర్ణయం తీసుకున్నారు. దీంతో స్థానిక మార్కెట్‌లో అవి కనిపించకుండా పోతున్నాయి. స్థానికులు కూడా ఇతర ప్రదేశాల నుంచి దిగుమతయ్యే పండ్లను తీసుకుంటున్నారు. పుణెలో మార్కెట్‌లో తుర్కియే యాపిల్‌ల సీజన్ టర్నోవర్ రూ.1000 నుంచి 1200 కోట్ల వరకు ఉంటుందని అంచనా. దీంతో వ్యాపారుల తాజా నిర్ణయం పండ్ల మార్కెట్‌పై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తోంది. ప్రభుత్వానికి, సాయుధ బలగాలకు సంఘీభావంగా ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొంటున్నారు. యాపిల్‌లను అక్కడ నుంచి దిగుమతి చేసుకునే బదులు హిమాచల్, ఉత్తరాఖండ్, ఇరాన్, ఇతర ప్రాంతాల నుంచి కొనుగోలు చేస్తున్నామని చెబుతున్నారు. మరోవైపు, హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన కాంగ్రెస్ నేత కుల్‌దీప్ సింగ్ రాథోడ్ కూడా తుర్కియే తీరుపై ఇటీవల తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. 2023లో భీకర భూకంప సమయంలో 'ఆపరేషన్ దోస్త్' ద్వారా భారత్ టర్కీ దేశానికి ఎంతో సాయం చేసిందని, అయినప్పటికీ ఆ దేశం దౌత్య ద్రోహానికి పాల్పడిందని ఆరోపించారు. ఈ సందర్భంగా అక్కడి దిగుమతులపై నిషేధం విధించాలని డిమాండ్ చేశారు. ఇదిలాఉంటే, ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు సైనిక విమానాలు, యుద్ధనౌకను తుర్కియే పంపించినట్లు- వార్తలు వచ్చాయి. ఆ ఆయుధాలనే భారత్‌పై పాకిస్థాన్ ప్రయోగిస్తోందని సమాచారం. పహల్గాం దాడి జరిగిన తర్వాత ముస్లిం దేశాల్లో తుర్కియే, అజర్ బైజాన్ మాత్రమే పాక్‌కు మద్దతిస్తూ ప్రకటనలిచ్చాయి. కశ్మీర్ అంశంలో గతంలో ఎర్డోగాన్ అనేక సార్లు అంతర్జాతీయ వేదికలపై బహిరంగంగా భారత్‌పై విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా దేశంలో నిరసనలు వస్తున్నాయి. తుర్కియా వస్తువును బహిష్కరించాలన్న పిలుపు ఊపందుకుంది.

# ప్రజలందరి సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పేదల ప్రభుత్వం
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



**మహబూబాబాద్ బ్యూరో, మే 13(జనం సాక్షి):** ఈనెల 18న ఇందిరా గిరి జల సౌర వికాసం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారని, గిరిజన నియోజకవర్గాల్లో అదనంగా ఇందిరమ్మ ఇల్లు ప్రతి పథకం ప్రజల మంచి కోసం తీసుకొస్తున్న ప్రజా ప్రభుత్వం అని ప్రజలు గమనించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కోరారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని లక్ష్మీనరసింహపురంలో 33/11 కె వి విద్యుత్ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేసిన అనంతరం ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజలపై ఒక్క రూపాయి భారం మోపకుండా వేల కోట్లతో సంక్షేమ పథకాలు తీసుకువస్తున్నాం అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకురాబోతున్నట్టు తెలిపారు. గిరిజన నియోజకవర్గాల్లో అదనంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని వివరించారు. అటవీ హక్కుల చట్టం కింద ప్రభుత్వ హయాంలో పట్టాలు పొందిన గిరిజన రైతులు సాగు చేసుకునేందుకు వీలు కల్పించదని అన్నారు.గిరిజన రైతులకు భరోసా కల్పించేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని ఈనెల 18న నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట లోని చెంచు కాలనీలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభించబోతున్నాం అని వివరించారు. ఈ పథకం కింద 12,500 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి మూడు నెలలకు గిరిజనులకు ఆదాయం వచ్చేలా ఉద్యానవన శాఖతో ప్రణాళికలు సిద్ధం చేసినట్టు వివరించారు. ఇంటికో ఉద్యోగం అని 10 సంవత్సరాల కాలంలో ఒక్కసారి కూడా గ్రూప్ వన్ పరీక్ష నిర్వహించలేకపోయారు కానీ మేం అధికారంలోకి రాగానే సర్వీస్ కమిషన్ను ప్రక్షాళన చేసి గ్రూప్ వన్ పరీక్షను విజయవంతంగా నిర్వహించాం, ఏడాదిన్నర కాలంలో 57, ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసాం మరో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నాం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలతోపాటు యువతను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు తొమ్మిది వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం అనే స్వయం ఉపాధి పథకాన్ని తీసుకు వచ్చాం. 5 లక్షల మంది నిరుద్యోగులు వారి కాళ్లపై వారు నిలబడేలా ప్రోత్సహించేందుకు తొమ్మిది వేల కోట్ల నిధులు ఖర్చు చేయనున్నాం. జూన్ 2న నిరుద్యోగ యువకులకు రాజీవ్ యువ వికాసం శాంక్షన్ లెటర్లు అందజేస్తాం అన్నారు. రైతు భరోసా పథకానికి మరో రెండు వేలు అదనంగా జోడించి అందజేస్తున్నాం అన్నారు. నీటిపారుదల ప్రాజెక్టులను మేము రాగానే ఆరు నెలల్లో పూర్తి అయ్యేవి, మూడు సంవత్సరాల్లో పూర్తి అయ్యేవి గుర్తించి నిధులు కేటాయించి వాటిని పూర్తి చేసే పనిలో పడ్డాం అన్నారు. రాబోయే రోజుల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, వైరా శాసనసభ్యులు రామ్ దాస్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, విద్యుత్ సిఎండి వరుణ్ రెడ్డి, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేక, అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మాచారి, సూపరిండెంట్ ఇంజనీర్ నరేష్, ఆర్డీవో కృష్ణవేణి, మూల మధుకర్ రెడ్డి, వివిధ విభాగాల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం 14 మే 2025
తెలంగాణ



## నీడ

నీ నీడను కూడా నువ్వు నమ్మకు
నీతో ఎప్పుడూ నీడలా ఉంటుందని
ఆ నీడ కూడా వెలుతురులోనే నీ వెనుక
చీకట్లో మైనస్
ధైర్యమే నీకు ఆయుధంలా ప్లస్

కోటం చంద్రశేఖర్, 9492043348





## యుద్ధం

సామాన్యులకు ఏమి
పసిపిల్లలకు ఏమి
ఏ మతం చెప్పింది
మనిషిని చంపమని
దాయాది దేశం
ఇక మారు
నీ తల కొరివి
నీవే పెట్టుకుంటున్నావు
ఉగ్రవాదులు పెంచితే
పాము విషం అని
తెలిసి పెంచినట్లు
ఒక్కరిది పై చెయ్యి
మరొకరిది ఓటమి
అంచుల్లోకి
ప్రపంచ మానవుడిగా
విశ్వం మారినప్పుడు
పాలకుల కుతంత్రాలు
ఎత్తుగడలు
యుద్ధం వైపు మళ్ళి
పెద్దన్న పాత్ర పోషిస్తూ
ఆయుధాలను అమ్మి
ఆదాయాలు సంపాదించుకొని
కుతంత్రాలు మధ్య
అభివృద్ధి చెందని దేశాలు మేల్కొనాలి
యుద్ధం ఎప్పుడు మిథ్య
శాంతి అంతిమ సత్యం
చర్చలే రాజమార్గం


ఉమాశేషారావు వైద్య
లెక్చరర్, 9440408080

# 'వరంగల్.. జరూర్ ఆనా'

**మైమరిపించేలా ఓరుగల్లు అందాలు.. తిలకించేందుకు ప్రపంచ సుందరీమణుల రాక.. విశ్వవ్యాప్తం కానున్న వరంగల్ జిల్లా ఖ్యాతి.. నేడు వరంగల్, ములుగు జిల్లాలో పర్యటన కలెక్టర్ల ఆధ్వర్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు.. వేయి కళ్లతో ఎదురుచూస్తున్న ప్రజలు..**



ఓరుగల్లు అంటేనే తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు.. చరిత్రకు నిలువెత్తు నిదర్శనం.. భవ్య దివ్య నవ్య నగరంగా పేరు గాంచింది. అంతేకాకుండా కాకతీయ సామ్రాజ్య రాజధాని నగరం.. రమణీయ శిల్ప సౌందర్యం.. అద్భుతమై ఆలయాలు..అలరించే రాజస కట్టడాలు వెయ్యేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఆలయం..ఒకటి కాదు రెండూ కాదూ..వేయి స్తంభాలతో కొలువైన కోవెల నగరం..త్రినగరిలో.. కొలువైన త్రికూటాలయం..వరంగల్ నగరానికి వన్నె తెచ్చిన కట్టడాలు అనేకం..కాకతీయ రాజుల కట్టడాలు.. నేటికీ ఆనాటి చరిత్రకు నిలువెత్తు నిలబడి ఉన్న సాక్ష్యాలు..వరంగల్ కోట కాకతీయ సామ్రాజ్య కాలంలో ఒక ఐతిహాసిక దుర్గం..కాకతీయులు అద్భుతంగా నిర్మించారు. వరంగల్ కోటలోని కీర్తి తోరణాన్ని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర చిహ్నంగా ఎంచుకుంది.. తద్వారా తెలంగాణ సాంస్కృతిక గుర్తింపును ప్రపంచవ్యాప్తంగా చాటుతోంది.. దీంతోపాటు రామప్ప ఆలయం కాకతీయ రాజవంశం ఆధ్వర్యంలో 13వ శతాబ్దంలో అద్భుతంగా నిర్మించారు. ఈ ఆలయాన్ని కాకతీయ రాజు గణపతి దేవుని సైన్యాధ్యక్షుడైన రేచర్ల రుద్రుడు నిర్మించారు. శిల్పి రామప్ప పేరు మీదుగా ఈ ఆలయాన్ని పిలుస్తారు. ఇది ఒక అరుదైన ప్రత్యేకత. ఇంతటి ప్రఖ్యాతులు సాధించిన ఆలయాలు.. పర్యాటకంగా పేరుగాంచిన ప్రాంతాలను తనివీ తీరా పరిశీలించేందుకు ప్రపంచ సుందరీమణులు తరలిరావడం వరంగల్ గొప్ప తనం ఇట్టే తెలుస్తోంది..



-ప్రపంచ సుందరీమణులు (మిస్ వరల్డ్-2025 పోటీదారులు) బుధవారం వరంగల్ జిల్లా పర్యటనకు వస్తున్నారు. ఈ నేపథ్యంలో వరంగల్‌లోని పలు దర్శనీయ ప్రాంతాలను సందర్శించనున్నారు. ఇందులో భాగంగానే వరంగల్ నగర వారసత్వాన్ని, సాంస్కృతిక సంపదను ప్రపంచానికి పరిచయం చేసే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నది. ఇందుకోసం పర్యాటక శాఖ విస్తృతంగా ఏర్పాట్లు చేస్తోంది. బుధవారం తొలుత 35 మందితో కూడిన అందాల భామల బృందం వేయిస్తంభాల ఆలయ నిర్మాణం, శిల్ప వైభవాన్ని, వరంగల్ కోటలో కాకతీయుల కీర్తి తోరణంతో పాటు శిల్పసంపదను పరిశీలిస్తుంది. కాగా, 22 మంది అందగత్తెలతో కూడిన మరో బృందం హైదరాబాద్ నుంచి నేరుగా ములుగు జిల్లాలోని రామప్ప ఆలయానికి చేరుకుని... అక్కడి శిల్ప సౌందర్యాన్ని పరిశీలిస్తారు. పేరిణి నృత్య ప్రదర్శనను తిలకి స్తారు. రాత్రి హరిత హోటల్‌లో డిన్నర్ పూర్తి చేసుకుని హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమవుతారు. ఆయా జిల్లాల కలెక్టర్లు అందాల భామల పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. వారికి ఎక్కడా ఎలాంటి ఇబ్బందిరాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటు న్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భద్రత ఏర్పాట్లు చేపడుతున్నారు. ప్రభుత్వం వీరి పర్యటనను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నది. మిస్ వరల్డ్ పోటీల నేపథ్యంలో ప్రతి అంశంలోనూ తెలంగాణ ఖ్యాతి ప్రతిబింబించేలా అధికారుల ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. 'తెలంగాణ జరూర్ ఆనా'అనే థీమ్‌తో ప్రభుత్వం అందాల భామలు ప్రాచీన ఆలయాలు.. పర్యాటక ప్రాంతాల అందాలు తిలకించేలా ప్రణాళిక రచించింది. తద్వారా వరంగల్ ఖ్యాతి ప్రపంచానికి పరిచయం చేయనున్నారు.

**చారిత్రాత్మక ఆలయం.. వేయి స్తంభాల గుడి..**

వరంగల్‌లోని వేయి స్తంభాల గుడి, రుద్రేశ్వర స్వామి ఆలయం అని కూడా పిలువబడే ఈ చారిత్రాత్మక హిందూ దేవాలయం. తెలంగాణ రాష్ట్రంలోని హనుమకొండలో ఉంది. ఈ ఆలయం కాకతీయ వంశ రాజుల కళా నైపుణ్యానికి, శిల్పకళా చాతుర్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. ఈ ఆలయం శివుడు, విష్ణువు, సూర్యునికి అంకితం చేయబడింది. యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశాల తాత్కాలిక జాబితాలో చేర్చబడింది. ఈ ఆలయం..ఈ గుడి క్రీ.శ. 1163లో కాకతీయ రాజు రుద్రదేవుని ఆదేశాల మేరకు నిర్మించారు. ఈ ఆలయం చాళుక్య శైలిలో నిర్మించబడింది. అయితే కాకతీయుల శిల్పకళా వైభవం దీనిలో స్పష్టంగా కనిపిస్తుంది. నక్షత్రాకార పీఠంపై నిర్మితమైన ఈ త్రికూటాలయం అద్భుతమైన వాస్తుకళను ప్రదర్శిస్తుంది. ఆలయం కళ్యాణ మంటపం.. ప్రధాన ఆలయంతో కలిపి సుమారు వేయి స్తంభాలతో నిర్మించడంతో దీనికి "వేయి స్తంభాల గుడి" అనే పేరు వచ్చింది.2005%-%2006లో భారత పురావస్తు శాఖ ఆధ్వర్యంలో కళ్యాణ మంటపం కొన్ని స్తంభాల పునర్నిర్మాణం జరిగింది. 2024లో 17 సంవత్సరాల తర్వాత కళ్యాణ మంటపం ప్రధాన పాత్ర పోషిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులను, చరిత్ర పరిశోధకులను ఆకర్షిస్తోంది.

**కాకతీయుల వైభవానికి నిదర్శనం..**

**వరంగల్ కోట..**



వరంగల్ కోట కాకతీయ సామ్రాజ్యం కాలంలో నిర్మితమైన ఒక ఐతిహాసిక దుర్గం. ఈ కోట క్రీ.శ. 8వ శతాబ్దం నుండి 13వ శతాబ్దం వరకు విస్తరించిన చరిత్రను కలిగి ఉంది. కాకతీయులు (క్రీ.శ. 750–1323) ఈ కోటను నిర్మించి, తమ రాజధానిగా చేసుకున్నారు. కాకతీయులు తమ పరిపాలనలో ఈ కోటను దుర్భేద్యంగా, అద్భుత నిర్మాణాలతో తీర్చిదిద్దారు. కోటలోని మూడు వృత్తాకార పొరలు, నాలుగు భారీ రాతి ద్వారాలు (కీర్తి తోరణాలు), స్వయంభూ శివాలయం వంటివి కాకతీయుల నిర్మాణ వైభవానికి నిదర్శనం.. కాకతీయ రాజు ప్రోల రాజు ఈ కోట నిర్మాణానికి పునాది వేశారని ప్రజలు నమ్ముతారు. గణపతి దేవుడు, రుద్రమ దేవి, ప్రతాపరుద్రుడు వంటి రాజులు ఈ కోటను మరింత బలోపేతం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వరంగల్ కోటను ఒక ముఖ్యమైన చారిత్రక, సాంస్కృతిక వారసత్వ స్థలంగా గుర్తించి, దాని పరిరక్షణ.. పర్యాటక అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోంది. కాకతీయ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రోత్సహించేందుకు కాకతీయ వైభవ సప్తాహం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తోంది.వరంగల్ కోటలోని కాకతీయ కళా తోరణం (కీర్తి తోరణం) తెలంగాణ రాష్ట్ర అధికారిక చిహ్నంగా గుర్తింపు పొందింది. ఈ తోరణం కాకతీయుల నిర్మాణ కళాత్మకతకు, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలుస్తుంది. తద్వారా తెలంగాణ సాంస్కృతిక గుర్తింపును ప్రపంచవ్యాప్తంగా చాటుతోంది.

**రామప్ప ఆలయం విశిష్టత..**

ములుగు జిల్లా, వెంకటాపూర్ మండలం పలంపేట గ్రామంలో రామప్ప ఆలయం ఉంది. ఈ ఆలయం కాకతీయ రాజవంశం ఆధ్వర్యంలో 13వ శతాబ్దంలో నిర్మించారు. ఈ ఆలయాన్ని కాకతీయ రాజు గణపతి దేవుని సైన్యాధ్యక్షుడైన రేచర్ల రుద్రుడు నిర్మించారు. శిల్పి రామప్ప పేరు మీదుగా ఈ ఆలయాన్ని పిలుస్తారు. ఇది ఒక అరుదైన ప్రత్యేకత. ఈ ఆలయం రామలింగేశ్వర దేవాలయం అని కూడా పిలుస్తారు. శివునికి అంకితం చేయబడింది. రామప్ప ఆలయం కాకతీయ శైలిలో నిర్మించారు. ఇది ఎత్తైన నక్షత్ర ఆకారపు పీఠంపై తూర్పు దిశాభిముఖంగా నిర్మితమై ఉంది. జులై 25, 2021న, రామప్ప ఆలయం యునెస్కో ప్రపంచ వారసత్వ స్థలంగా గుర్తింపు పొందింది. ఈ గుర్తింపు కోసం 255 కట్టడాలు పోటీపడగా, 17 దేశాల ప్రతినిధులు రామప్పకు అనుకూలంగా ఓటు వేశారు. యునెస్కో వారసత్వ హోదా సాధించింది. ఆలయం కాకతీయ శిల్పకళా వైభవానికి చిహ్నంగా నిలుస్తుంది. దీని నిర్మాణ సాంకేతిక సౌందర్యం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయని ఓ సందర్భంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. ఇంతటి అద్భుతమైన ఆలయాలు,, పర్యాటక ప్రాంతాల అందాలను తిలకించేందుకు ప్రపంచ అందాల భామలు తరలిరావడం చరిత్రలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతోంది. వరంగల్ కీర్తి ప్రతిష్టలు ప్రపంచ వ్యాప్తంగా మారుమ్రోగడం జిల్లా ప్రజల అదృష్టంగా చెప్పవచ్చు. వీటన్నింటినీ తిలకించేది అందాల భామలు మంత్రముగ్ధులు కావడం మాత్రం నిజం.. ప్రపంచసుందరీమణుల పర్యటనను విజయవంతం చేసేందుకు జిల్లా అధికారులు సకల ఏర్పాట్లు చేస్తుంది.. జిల్లా ప్రజానీకం మాత్రం అందాల భామలను చూసేందుకు వేయి కళ్లతో నిరీక్షిస్తున్నారు.



# కాల్పుల విరమణ

## వ్యూహంతోనా... ఒత్తిడితోనా?


**పహల్గాం ఉగ్రదాడి భారతదేశ ప్రజల హృదయాలను తీవ్రంగా గాయపరిచింది. అమాయకులైన పర్యాటకులను మతం పేరు అడిగి మరీ చంపిన విధానాన్ని దేశం జీర్ణించుకోలేకపోయింది. దేశవ్యాప్తంగా ఆందోళనలు, ఆవేదనలు వెల్లువెత్తాయి. ఈ దాడికి ప్రతిగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ఉగ్రవాద స్థావరాలపై సంచలనాత్మక ప్రతీకార చర్యగా నిలిచింది. శత్రు శిబిరాల్లో వందకు పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టడం ద్వారా భారత సైన్యం తమ నిపుణతను, ధైర్యాన్ని మరోసారి నిరూపించింది.**

ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే క్రమంలో కుల, మత, ప్రాంతాలకు అతీతంగా దేశ ప్రజలు ఒక్కటైన తీరు, రాజకీయాలను వీడి ఏకమైన నాయకుల ప్రవర్తన, ప్రతి భారతీయుడి గుండెచప్పుడులో ఉగ్రవాదాన్ని అణిచివేయాలనే ఆకాంక్ష, అన్నీ కలిసి దేశంలో జాతీయ చైతన్యాన్ని రగిలించాయి. కానీ, పరిస్థితి ఇక్కడితో ఆగలేదు. సరిహద్దుల్లో పాకిస్తాన్ కాల్పులకు తెరలేపింది. పాకిస్తాన్ ప్రతీ ఒక్క దాడికి భారత సైన్యం అనూహ్య ధైర్యంతో, సమర్థవంతంగా బదులిచ్చింది. ఈ పరిణామాల వల్ల రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు ఉధృత స్థాయికి చేరాయి. ఈ పరిణామాలు ఇలాగే కొనసాగితే, రెండు అణ్వాయుధ దేశాల మధ్య యుద్ధం తప్పదేమోననే భావన అంతర్జాతీయంగా వెల్లువెత్తింది. ప్రపంచంలోని అగ్రదేశాలన్నీ భారత్ – పాకిస్తాన్ల మధ్య నెలకొన్న ఈ ఉద్రిక్తతలు ఎంతవరకు వెళతాయోనని ఆందోళన చెందాయి. ఇటువంటి ఉద్విగ్న వాతావరణంలో "కాల్పుల విరమణ" అనే ప్రకటన ఒక్కసారిగా వినిపించడం దేశ ప్రజలకు ఆశ్చర్యాన్ని కలిగించింది. ఇది భారత్ తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయమా? లేక అంతర్జాతీయ ఒత్తిడికి స్పందనగా వచ్చిన ఫలితమా? అనే సందేహాలు, అనుమానాలు దేశ మొత్తం విస్తరించాయి. దేశ ప్రజలలో నెలకొన్న ఈ సందేహాలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ట్వీట్ మరింత బలపరిచింది. ఆయన ట్వీట్ కాల్పుల విరమణలో అమెరికా పాత్ర ఉందన్న ఊహాగానాలకు ఊపునిచ్చింది. అమెరికా దౌత్యనేత ఈ పరిణామాల్లో భాగం కావడం అనుమానాలకు తావిస్తోందని విశ్లేషకుల అభిప్రాయపడ్డారు.


ఈ క్రమంలో 2025 మే 12న, భారత్ మరియు పాకిస్తాన్ మధ్య డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ స్థాయిలో హాట్‌లైన్ ద్వారా కీలక చర్చలు జరిగాయి. ఈ చర్చలలో ప్రధానంగా చర్చించబడిన అంశాలు, పూర్తి కాల్పుల విరమణ: లైన్ ఆఫ్ కంట్రోల్ వద్ద రెండు దేశాలు కాల్పులు జరగకుండా పరస్పర అంగీకారానికి వచ్చాయి.సైనికుల తగ్గింపు: సరిహద్దు మరియు ముందస్తు ప్రాంతాలలో సైనికుల సంఖ్యను తగ్గించే చర్యలను వెంటనే పరిగణించేందుకు అంగీకరించారు. శాంతి మరియు స్థిరత్వం: పరస్పర శాంతి మరియు స్థిరత్వాన్ని కాపాడేందుకు, ఎటువంటి శత్రుత్వ చర్యలు లేకుండా ముందుకు సాగాలని నిర్ణయించారు. ఈ చర్చలు, 2025 మే 10న ప్రారంభమైన కాల్పుల విరమణ ఒప్పందాన్ని కొనసాగించేందుకు మరియు సరిహద్దు ప్రాంతాలలో శాంతిని పునరుద్ధరించేందుకు కీలకంగా ఉన్నాయి. అయితే, ఈ డీజీఎంఓల చర్చల తర్వాత కొన్ని గంటల్లోనే, లైన్ ఆఫ్ కంట్రోల్ వద్ద కాల్పులు జరిగాయనే వార్తలు కొన్ని వచ్చాయి. భారత్, పాకిస్తాన్ కాల్పుల విరమణ ఉల్లంఘించిందని ఆరోపించింది. అయితే, ఈ ఆరోపణలను పాకిస్తాన్ ఖండించింది. ప్రస్తుతం పరిస్థితి సున్నితంగా ఉంది, మరియు రెండు దేశాలు పరస్పరం శాంతిని కాపాడేందుకు చర్చలు కొనసాగిస్తున్నాయి. ఈ చర్చలు మొదటి దశ మాత్రమే.

భారత్-పాకిస్తాన్ మధ్య జరిగిన చర్చలు, రెండు దేశాల మధ్య మారుతున్న దృక్పథానికి సంకేతంగా భావించవచ్చు. ఈ చర్చలు ఒక సానుకూల సంకేతంగా కనిపిస్తున్నా, వీటి వెనక దాగిన మౌలిక ఉద్దేశ్యం ఏమిటో స్పష్టంగా తెలియడం లేదు. యుద్ధ వాతావరణం నుండి చర్చల దశకు జరిగిన ఈ మార్పు ఒక ఊరట నిచ్చే అంశమే. అయితే, ఈ మార్పు తాత్కాలిక శాంతికి సంకేతమా? లేక దీర్ఘకాలిక సుస్థిరతకు మార్గదర్శకమా? అనే ప్రశ్నలకు స్పష్టత రావాల్సి ఉంది. ఇక్కడే మన భారత ప్రధాని నరేంద్ర మోదీ గారు జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగం ప్రాధాన్యతను సంతరించుకుంది. 2025 మే 12న జాతిని ఉద్దేశించి ప్రసంగించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఇటీవల పహల్గాం లో జరిగిన ఉగ్రదాడిపై తీవ్రంగా స్పందించారు. ఆ దాడిలో అమాయక ప్రజల ప్రాణాలు పోవడం దేశాన్ని కలచివేసిందని పేర్కొన్నారు. దానికి ప్రతిగా భారత్ చేపట్టిన "ఆపరేషన్ సిందూర్" విజయవంతమైందని, భారతదేశ సైనికుల వీరత్వానికి నిదర్శనమని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైనా, భవిష్యత్తులో కూడా దేశ భద్రతకు భంగం కలిగించే శక్తులపై భారత్ తగిన తీరులో స్పందిస్తుందని హెచ్చరించారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తే పాకిస్తాన్ కఠిన పరిణామాలకు సిద్ధంగా ఉండాలని మోదీ స్పష్టంగా హెచ్చరించారు. శాంతి కోసం మన ప్రయత్నం కొనసాగుతుంది, కానీ దేశ భద్రతకు భంగం కలిగించే ఎవ్వరినీ విడిచిపెట్టం అనే నరేంద్ర మోదీ గారి సందేశం, ఒక వైపు శాంతికి కట్టుబడి ఉన్నామనే మరోవైపు దేశ రక్షణ విషయంలో ఏ మాత్రం వెనక్కి తగ్గబోమనే సంకేతాన్ని ప్రపంచానికి చాటి చెప్పింది. శాంతికి మద్దతు, భద్రత విషయంలో రాజీ లేదు అనే ప్రధాని సందేశం మలిదశ చర్చలకు గట్టి పునాది వేసిందని చెప్పవచ్చు.

ఈ మొత్తం పరిణామాలను సమగ్రంగా విశ్లేషిస్తే, కాల్పుల విరమణ వెనక వ్యూహాత్మక స్పష్టత ఉందా? లేక అంతర్జాతీయ ఒత్తిడికి లోబడి తీసుకున్న తాత్కాలిక నిర్ణయమా? అనే సందేహం ప్రజల మనసుల్లో ఇంకా మిగిలే ఉంది. శాంతి అత్యవసరం అయినా, అది స్థిరంగా నిలవాలంటే స్పష్టమైన దిశా నిర్దేశం, బలమైన కార్యాచరణ అవసరం. శాంతి పేరుతో మౌనంగా తల వంచడం భవిష్యత్‌కి ప్రమాదకరంగా మారవచ్చు. శాశ్వత శాంతికి ధైర్యవంతమైన నిర్ణయాలు, ప్రజల రక్షణను కేంద్రీకరించిన వ్యూహం అవసరం. ప్రపంచ ఒత్తిడుల కంటే దేశ భద్రతే ప్రథమ లక్ష్యం కావాలి. యుద్ధం ఉపశమనం ఇవ్వదు, కానీ శాంతి నిలబడాలంటే దానిని భంగం చేసే శక్తులకు భయం కలిగించే సామర్థ్యం మనకు ఉండాలి. బలహీన దేశాల శాంతి ఎప్పుడూ దాడుల అంచుపై నడిచిందని,శాంతి కోసం మూల్యం చెల్లించాల్సి వచ్చిందని చరిత్ర చెబుతోంది. అందుకే, శాంతిని మాటలతో కాదు, శక్తితో రక్షించాలి. శత్రువు మనపై దాడికి ముందు పదిమేరలు ఆలోచించాలంటే, మన దగ్గర అగ్ని పేటిక ఉందనే భయం ఉండాలి. అది అణ్వాయుధం కావచ్చు, అధునాతన సైనిక శక్తి కావచ్చు, అంతర్జాతీయ మద్దతు కావచ్చు. కనికరం లేకుండా ఉగ్రవాద దేశాలకు ఇవ్వదలిచిన సందేశం ఒకటే: "మన దేశాన్ని తాకదమంటే చితిమంటకు ఆహ్వానం" పలకడమని. జై భారతమాత.



నునుబోలు రాజశేఖర్,
హెచ్.ఓ.డి, అసోసియేట్ ప్రొఫెసర్,
ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్,
శ్రీ వాసవి ఇంజినీరింగ్ కళాశాల,
తాడేపల్లిగూడెం, పశ్చిమగోదావరి జిల్లా.



## "విశ్వ గురువు" ప్రతిష్టను

# దిగజార్చిన డోనాల్డ్ ట్రంప్

**ఆవేదనతో రగిలిపోతున్న భారత ప్రజలు**

అమెరికా దేశ అధ్యక్షులకు కేవలం కష్టమర్లే ఉంటారు.స్నేహితులు ఉండరు. కొంతమందికి ఎవడైనా గొప్ప వాడు, సంపన్నుడు స్నేహితుడు గానో , చుట్టంగానో ఉంటే వాడితో ఒక ఫోటో దిగి ఫలానా వాడు నాకు మంచి మిత్రుడు లేదా దగ్గర బంధువు అని చెప్పుకోటం ఘనతగా భావిస్తారు. ఆ చుట్టం తో దిగిన ఫోటో ను అందరికీ చూపుతారు. అలాగే మన మోదీ కూడా తనకు తాను వెళ్ళి ట్రంప్ ను కౌగిలించుకొని,"ట్రంప్ నా మిత్రుడు" అని చెప్పుకోవడం గొప్పగా భావించారు.అసలే మోదీ ఫోటోల పిచ్చోడు. ప్రచారం యావ ఉన్నోడు అని అందరికీ తెలిసిందే. పోనిలే పాపం అని ట్రంప్ కూడా మోదీ నా మిత్రుడు, ఇండియా అంటే నాకు చాలా ఇష్టం అని చెప్పాడు.కలసి ఫోటోలకు ఫోజులు ఇచ్చాడు.కానీ మోదీ కి ట్రంప్ సంగతి తెలియదు. "ఏకదైనా బావా" అను కానీ "కారిఫ్" ల వద్ద కాదు. అంటూ పన్ను (టాక్స్ ) వడ్డనతో మోదీ నడ్డి విరిచాడు.ఇప్పుడు పాకిస్తాన్ కు ఐఎంఎఫ్ తో 1 బిలియన్ డాలర్ల రుణం కూడా ఇప్పించాడు.మన మోదీ ఎంత మొత్తుకున్నా ఐఎంఎఫ్, కానీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కానీ పట్టించుకోలేదు. మన సైనిక నిపుణులు సాంకేతికంగా జెట్ డేటెడ్ యుద్ధ విమానాలు మనకు అక్కర్లేదు అన్నా... మోదీ పట్టించుకోలేదు.మోత్తానికి అమెరికా తన వద్ద ఉన్న నాసిరకం యుద్ధ విమానాలు మోదీతో మార్కెట్ రేటు కన్నా ఎక్కువ ధరకు మనచేత కొనిపించాడు. ఆర్థికంగా అమెరికాకు ఈడీల్ తో లాభం వచ్చింది. ఇప్పుడు పిలవని పేరంటానికి ట్రంప్ మధ్యవర్తిత్వం వహించి భారత -పాకిస్తాన్ యుద్ధం మధ్యలో ఆపించాడు. అంతర్జాతీయ "శాంతి కాముకుడు" బిరుదు కొట్టేశాడు."నేను ఉండగా నువ్వు ఎట్లా 'విశ్వ గురువు' అవుతావని" మోదీ అభిప్రాయంతో సంబంధం లేకుండానే "ఇండియా తో వ్యాపారం ఆపేస్తా" అని బెదిరించి .. పాకిస్తాన్ తో యుద్ధం మధ్యలో ఆపించాడు.ట్రంప్... మనోళ్లకి గోదీ మీడియా, ఇప్పటి "విశ్వ గురువు" పదవిని... అలాగే ...బయోలాజికల్ గా తాను పుట్ట లేదు"దైవాని ప్రాతినిధిని" చెప్పుకున్నందుకు మోదీ కి ట్రంప్ శిక్ష వేశాడు. మోదీ సమక్షంలో భారతీయులకు వీసా నిబంధనల మేరకు సరిగా లేవు అనే అభియోగం మోపి కాళ్లకు, చేతులకు సంకెళ్ళు వేసి మిలిటరీ కార్గో విమానంలో ఇండియాకు పంపించి మోదీని అమెరికా మీడియా ముందు అవమానించాడు. అప్పుడు చేసేది ఏమీ లేక మోదీ కిక్కురు మనలేదు.అదే దృశ్యాన్ని తమిళనాడు కార్టూనిస్ట్ ఒక కార్టూన్ వేసి పత్రికలో దానిని ప్రచురించారు.ఎంతైనా మన బీజేపీ వాళ్ళకు నిజం చెబితే నచ్చదు కదా! అందుకే బీజేపీ కార్యకర్తలకు కోపం వచ్చి పోలీసు స్టేషన్ లో కేసులు పెట్టి ఆ కార్టూనిస్ట్ ను లోపలేశారు. మోదీ నుంచి అవమానం చేసిన ట్రంప్ ను ఏమీ చేయలేక "అత్త మీద కోపం దుత్త మీద"చూపించారు. ఇప్పుడు ప్రపంచంలో ఏ దేశంలో అయినా ట్రంప్ చెప్పినట్లు వినాల్సిందే. చైన తప్ప. అమెరికాతో స్నేహం ఎంత ప్రమాదమో ఉక్రెయిన్ కి, పాకిస్తాన్ కు తెలిసి వచ్చింది.మన మోదీకి కూడా ఇప్పుడిప్పుడే ట్రంప్ ఎంత గడుసు పిండమో అర్థం అవుతుంది. పాకిస్తాన్-భారత్ నాలుగు రోజుల యుద్ధంలో ఆర్థికంగా,సైనికంగా, ఆయుధాల పరంగా చాలా నష్టపోయాయి. ఈ రెండు దేశాలు యుద్ధం చేస్తే ఇప్పుడు గెలిచింది మాత్రం ట్రంప్. మోదీ గత 11 సంవత్సరాలుగా సంపాదించుకున్న పేరు, ప్రతిష్టలను ట్రంప్ గంగపాలు చేశాడు. గోదీ మీడియా, ఆరెస్సెస్, బీజేపీ ఈ 11 ఏళ్ళు మా మోదీ "వీరుడూ, శూరుడు, లేస్తే తనంత మొగోడు" ఎవరూ లేరంటూ ఎక్కించిన గ్యాస్ అంతా ట్రంప్ పిన్ తో గుచ్చి"తుస్" అని పించాడు. ఇప్పటికైనా, బీజేపీ, ఆరెస్సెస్ వాళ్ళు మోదీ పలుకుబడి ఏమిటో తెలిసిపోయి ఉంటుంది. నిన్నటి వరకు మోదీ విశ్వ గురువు అంటూ గోదీ మీడియా, వాట్సాప్ యూనివర్సిటీ వాళ్ళు తెగ బాకాలు ఊదారు. పైగా మోదీ తలచుకొంటే "ఉక్రెయిన్ –రష్యా" మధ్య యుద్ధం ఆపగలడని..."ఇజ్రాయిల్ –గాజా" యుద్ధాన్ని అమాంతం ఆజ్ఞ వేయగలడనే గప్పాలు కొట్టారు. ఇప్పుడు భారత్ –పాకిస్తాన్ యుద్ధం మధ్యలో ఆపేయాలని ట్రంప్ ఆజ్ఞ వేయగానే "జీ హుజూర్" అంటూ భారత్ –పాకిస్తాన్ యుద్ధం మధ్యలో ఆపేశారు. ఎలాంటి భారత్ డిమాండ్ లు సాధించకుండానే అవమానకర రీతిలో యుద్ధ విరమణ జరిగింది.



డాక్టర్ కోలాహలం
రామ్ కిశోర్
9849328496.

# ఉపాధి కూలీల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

- బికేయంయు రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య

**చేవెళ్ల, మే 13 (జనంసాక్షి) :** ఉపాధి కూలీల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని బికేయంయు రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య అన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు చేవెళ్ల నియోజకవర్గం పరిధిలోని నాలుగు మండలాల మహాసభలు చేవెళ్ల పట్టణ కేంద్రంలో అంబేద్కర్ భవన్ లో జరిగాయి. ఈ మహా సభలకు ముఖ్య అతిథిగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉపాధి కూలీలకు పనులు చేసే దగ్గర కనీస వస్తువులైన మంచినీళ్లు, టెంటు, వైద్య కిట్టు, రవాణా సౌకర్యం, పారలు, గడ్డపారలు, ఇలాంటివి లేకుండా సౌకర్యాలు ఏవి లేకుండా పనులు చేయిస్తున్నారని ఇదెక్కడి న్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి కూలీలు పనులు చేస్తుంటే కనీస వేతనం కూడా రావడంలేదని ఐదు వారాల నుంచి ఉపాధి కూలిల బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని, ఏం తిని పనిచేయాలో కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన అన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ కు రూ.2 లక్షల 85 వేలకోట్ల



కేటాయించి కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలి 700 ఇవ్వాలని, 200 రోజులు పనులు కల్పించాలని, కూలి లందరికీ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని పెండింగ్ బిల్స్ వెంటనే విడుదల చేసి, వారి అకౌంట్లో వేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ... 2005కు ముందు వామపక్ష పార్టీలు వ్యవసాయ కార్మిక సంఘాలు వ్యవసాయ కార్మికులకు సమగ్రమైన చట్టం కావాలని పోరాడితే 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వం ఎన్ఆర్ఈజీఎస్ పథకం తీసుకువచ్చి పేద ప్రజలకు పనులు కల్పిస్తుందని అది ఎర్రజెండా సిపిఐపోరాట ఫలితమని, కానీ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి పథకానికి నిధుల కోత విధించి నిర్వీరియ పరుస్తూ పథకాన్ని ఎత్తివేశే దిశలో ఆలోచన చేస్తుందని ఆయన మండిపడ్డారు. ఉపాధి కూలీల పథకాన్ని జోలికి వస్తే ఖబర్దార్ అని మోదీ బిజెపిప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కె.రామ స్వామి, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభులింగం, బికేఎన్ యు జిల్లా అధ్యక్షులు జే అంజయ్య, ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, మహిళా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, ఇన్సాప్ జిల్లా అధ్యక్షుడు మక్బూల్, బికేఎంయు నాలుగు మండలాల శంకర్పల్లి మండల అధ్యక్షులుగా యశోద, కార్యదర్శిగా కుందన భాయ్, షాబాద్ మండల అధ్యక్షులుగా వెంకటేష్, కార్యదర్శిగా ఎస్ రాములు, మొయినాబాద్ మండల అధ్యక్షులుగా మల్లేష్, కార్యదర్శిగా టీ నర్సింహులు, చేవెళ్ల మండల అధ్యక్షులుగా సత్యనారాయణ, కార్యదర్శిగా నరసింహులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాలుగు మండలాల సిపిఐ మండల కార్యదర్శి నక్క జంగయ్య, మల్గారి సత్తిరెడ్డి, శ్రీనివాస్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా నియోజకవర్గ అభివృద్ధి



**మల్కాజిగిరి, మే 13 (జనంసాక్షి) :** నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నామని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మిర్జాలగూడ చిన్మయి మార్క్ లో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రామ యాదవ్, మున్సిపల్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరద ముంపు గురవుతున్న చిన్మయ మార్గంలో వరద నీరు సజావుగా పోవడానికి వెంట్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే చిన్మయి మార్గంలో ఉన్న 277 గజాల పార్కు స్థలంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అనంతరం వెంకటాద్రి నగర్ లో పర్యటించి స్థానికంగా నెలకొన్న రోడ్డు, భూగర్భ డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరారు. అనంతరం హనుమాన్ పేట్ లోనీ రైల్వే లైన్ కింది నుండి కొనసాగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ను ఎమ్మెల్యే పరిశీలించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నుండి మరో డ్రైనేజీ లైన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఏసిపి శ్రీనివాస్, డి ఈ లౌక్య, ఏఈ దివ్య జ్యోతి, నాయకులు జేపీసీ వెంకన్న, మేకల రాము యాదవ్, బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈ నెల 15 నుండి రెండు రోజుల సిఐఐ ఎక్స్‌పో - 25

**ఖైరతాబాద్, మే 13 (జనం సాక్షి) :** కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ(సిఐఐ)- గ్రీన్ బిజినెస్ సెంటర్ మే 15, 16 తేదీలలో హైదరాబాద్ హెచ్ఐ సిసిలో 21వ ఎడిషన్ గ్రీన్ సిమెంటెక్ 2025 సదస్సు, ఎక్స్‌పోజిషన్‌ను నిర్వహిస్తున్నట్లు సిఐఐ ప్రతి నిధులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నా రు. ఈ కార్యక్రమం సిమెంట్ తయారీదారుల సం ఘం(సిఎంఏ) భాగస్వామ్యంతో నిర్వహించ బడు తోందన్నారు. రోడ్ టువార్డ్స్ నెట్ జీరో కార్బన్(జీరో కార్బన్ దిశగా ప్రయాణం) అనే నేపథ్యంతో, నిర్వ హించబడనున్న గ్రీన్ సిమెంటెక్-25, సిమెంట్ పరిశ్రమ నాయకులు, పర్యావరణ పరిరక్షణ నిపుణు లు నికర, సున్నా పరివర్తన దిశగా తాజా పురోగ తులను చర్చించడానికి ఒక శక్తివంతమైన వేదికను అందించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

## తాగుబోతులకు అడ్డగా మారిన ప్రయాణ ప్రాంగణం

- లైట్లు లేక అంధకారంలో బస్టాండ్
- ఇష్టానుసారంగా తిరుగుతున్న మద్యం ప్రియులు
- బస్టాండ్‌లో ప్రయాణికులకు దర్శనమిస్తున్న మద్యం సీసాలు
- గ్రామంలో పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణ ఎక్కడ

**రేవల్లి, మే 13 (జనంసాక్షి) :** సర్పంచుల కాలం ముగియడంతో గ్రామాల పర్యవేక్షణ కరువైంది. ప్రస్తుతం గ్రామ పంచాయతీలు కార్యదర్శుల పర్యవేక్షణలోకి వెళ్లాయి. లైట్లు లేకపోవడంతో మద్యం ప్రియులకు అడ్డాగా మారిన ఘటన వనపర్తి జిల్లా గోపాలపేట మండలం బుద్ధారం గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామ పంచాయితీకి పది అడుగుల దూరం, నిత్యం ప్రయాణికులతో కిటకిటలాడుతూ ప్రధాన రహదారిపై ఉన్న బస్టాండ్ అంధకారంలో నెలకొన్న నేటికి ఏ అధికారి పర్యవేక్షణ లేకపోవడం ఎంత దుర్భరంగా ఉందో అర్థమవుతుందని పలువురు వాపోతున్నారు. మద్యం కొనుగోలు చేసి నేరుగా హైదరాబాద్ వనపర్తి వెళ్లే ప్రధాన రోడ్డు పక్కనే ఉన్న బస్టాండ్ ను తాగడానికి అడ్డాగా మార్చుకున్నారు. గ్రామపంచాయతీ అధికారులు సరైన పర్యవేక్షణ చేస్తూ అంబేద్కర్ చౌరస్తా నుండి ఊరు చివరి వరకు వీధి లైట్లను ఏర్పాటు చేసి ఉంటే ఇలాంటి బస్టాండ్లు, పాఠశాలలో తాగుబోతులకు అడ్డాగా మారకుండా ఉండేవని స్థానికులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా గతంలో పోలీసులు నిత్యం రాత్రి వేళలో పెట్రోలింగ్ చేసేవారు.



దీంతో తాగుబోతులు వారి ఇష్టానుసారంగా బస్టాండ్ ప్రాంతాల్లో తిరగకుండా జాగ్రత్తపడేవారు. కానీ ఓ పక్క గ్రామపంచాయతీ అధికారులు పర్యవేక్షణ లేకపోవడం పట్ల ఆ బస్టాండ్ ప్రాంతం అంధకారంలో నెలకొంది. మద్యం సీసాలు అక్కడే వదిలేయడం పట్ల ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. ఉదయం నుంచి ప్రయాణికులు పలు ప్రాంతాలకు వెళ్లేందుకు బస్టాండ్ ప్రాంతంలో వేచి ఉంటారు. లైట్లు లేక బస్టాండ్ అంధకారంలో ఉండటంతో మహిళలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇకనైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి బస్టాండ్, బడి, గుడి ప్రాంతాల్లో లైట్లు వేయాలని, పోలీసులు నిఘా పెంచాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామాన్ని పరిశుభ్రతలో కానీ పర్యవేక్షణలో కానీ పంచాయతీ కార్యదర్శిదే కీలక పాత్ర ఉంటుంది. అలాంటి పంచాయతీ కార్యదర్శి గ్రామానికి విధిగా ప్రతి రోజు హాజరైనా కూడా పర్యవేక్షణ కరువైందని స్థానికులు వాపోయారు.

## హైసియా స్పోర్ట్స్ టోర్నమెంట్ ఛాంపియన్‌గా ఇన్ఫోసిస్

- విజేతలకు అవార్డులు అందజేసిన భారత బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్



**ఖైరతాబాద్, మే 13 (జనం సాక్షి) :** హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్‌ప్రైజెస్ అసోసియేషన్(హైసియా) నిర్వహించిన నగరంలోని అతిపెద్ద ఇంటర్ కార్పొ రేట్ స్పోర్ట్స్ టోర్నమెంట్ 2024-25లో ఇన్ఫోసిస్ లిమిటెడ్ ఓవరాల్ చాంపియన్‌షిప్ సొంతం చేసు కుంది. టీసీఎస్ రన్నరప్‌గా నిలవగా, సింక్రోనీ మూడో స్థానం సాధించింది. గచ్చిబౌలిలోని ఇన్ఫోసిస్ క్యాంపస్‌లో జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో భారత బ్యాడ్మింటన్ జాతీయ కోచ్ పుల్లెల గోపీచం ద్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్ఫోసిస్ గచ్చి బౌలి వీపీ, డీసీ హెడ్ రఘు బొడ్డుపల్లి, హైసియా అధ్యక్షుడు ప్రశాంత్ నందెల్ల పాల్గొన్నారు.

## గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి



**గద్వాల్ రూరల్, మే 13 (జనంసాక్షి) :** కార్మిక వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు బి ఆంజనేయులు గోడ పత్రికలను విడుదల చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పరిరక్షణ కొరకు మే 20న జరిగే దేశవ్యాప్త గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ పిలుపునిచ్చారు. మంగళవారం శనుగొనిపల్లి, కొత్తపల్లి, గుంటిపల్లి గ్రామాలలో ఉపాధి కూలీలను కలిసి సమ్మె ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వలసలను నివారించి స్థానికంగానే ప్రజలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో వామపక్షాలు చేసిన పోరాటాల ఫలితంగా నాటి ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకం తీసుకవచ్చిందని కానీ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంపై వ్యవహరిస్తున్న విధానాల వల్ల వలసలు పెరుగుతున్నాయి తప్ప తగ్గడం లేదని దేశవ్యాప్తంగా గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిరక్షణకు ఉపాధి కూలీలు గ్రామీణ బంద్కు పిలుపునిచ్చారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన 300 రూపాయల కూలీ కూడా అమలు కావడం లేదని కేవలం 150 నుండి 200 మాత్రమే కూలీల ఖాతాలలో జమ అవుతున్నదని అన్నారు. బడ్జెట్లో ఉపాధి హామీకి అధిక నిధులు కేటాయించి ప్రతి కుటుంబానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని కూలీలకు కనీస కూలి 600 ఇవ్వాలని తదితర డిమాండ్లతో మే 20న జరిగే గ్రామీణ బంద్ లో ఉపాధి కూలీలు పని బంద్ చేసి సమ్మెలో పాల్గొని తమ నిరసన వ్యక్తం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు సత్యరాజు, ఇఫ్ట్ దానయ్య ఏఐటియుసి ఆటో యూనియన్ అధ్యక్షులు తాటికుంట వెంకటేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఉపాధి కూలీలు, కళ్యాణ్ నరేష్ రంగన్న మరియమ్మ సువార్త వంశీ శాకీర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దశలవారీగా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం

- తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

**వికారాబాద్ జిల్లా బ్యూరో, మే 13 (జనం సాక్షి) :** గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యం కోసం పెద్ద మొత్తంలో రోడ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ మంగళవారం నియోజకవర్గ పర్యటనలో భాగంగా మోమిన్ పేట మండలంలో 10 కోట్ల వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు గావించారు. ఈ సందర్భంగా రాళ్ళ గుడుపల్లి నుండి గుట్టమిది తాండా వరకు 2.40 కోట్లతో విలువ గల గిరిజన అభివృద్ధి ప్రత్యేక నిధులతో చేపట్టిన బీటీ రోడ్డు, ఉపాధి హామీ పథకం కింద రాళ్ళ గుడుపల్లి లో 15 లక్షల వ్యయంతో, లచ్చ నాయక్ తాండా లో 20 లక్షల సీసీ రోడ్డు, మోమిన్ పేట్ లో 1.05 కోట్లతో సీసీ రోడ్డులను స్పీకర్ ప్రారంభించారు. అదేవిధంగా మోమిన్ పేట్ లో ఇందిరమ్మ ఇల్లు నమూనా నిర్మాణానికి భూమి పూజ, బిక్కరెడ్డి గూడెంకు 3 కోట్ల వ్యయంతో చేపట్టే బీటీ రోడ్డు, మల్లారెడ్డి గూడెం మొండి కట్ట వాడుక చెరువుకు 16.85 లక్షల వ్యయంతో చేపట్టే మరమ్మత్తుల పనులకు శంకుస్థాపన చేశారు.



వేల్చాల్‌లో 55 లక్షలు, దుర్గం చెరువులో 50 లక్షలు, మొరంగపల్లిలో 45 లక్షలు ఇజ్రా చిట్టెంపల్లి లో 30 లక్షలు, కేసారంలో 30 లక్షలు, ఎన్కేపల్లి లో 45 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్లకు స్పీకర్ ప్రారంభోత్సవాలు గావించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ... ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతుందని, దీని ద్వారా యువత ఉపాధి కల్పించుకొని ఆర్థికంగా ఎదగాలని స్పీకర్ సూచించారు. స్పీకర్ పర్యటనలో భాగంగా పంచాయతీరాజ్ శాఖ ఇఇ ఉమేష్, తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి, ఎంపీడీఓ విజయ లక్ష్మి, హౌసింగ్ డీఈ,ఇఇ సయ్యద్ సాజిద్, శిరాజుద్దీన్, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, స్థానిక నాయకులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వీరజవాన్ల త్యాగాల ఫలితమే సురక్షిత భారతం

- వికారాబాద్‌లో ఆపరేషన్ సింధూర్ సంఘీభావ యాత్ర
- బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి



**వికారాబాద్, మే 13 (జనంసాక్షి) :** ఆపరేషన్స్ సింధూర్‌లో దేశం కోసం ప్రాణాలు అర్పించిన భారత ఆర్మీ అమరవీరులకు గౌరవంగా వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఆపరేషన్ సింధూర్ సంఘీభావ యాత్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వీర జవాన్ల త్యాగాలను గుర్తు చేసుకుంటూ అమరులైన జవాన్లకు అశ్రునివాళ్లు అర్పించారు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మరియు బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని కుల సంఘాలు అన్ని రాజకీయ పార్టీలు వివిధ ప్రజా సంఘాలు మరియు మాజీ సైనికులు, న్యాయవాద సంఘాలు, వ్యాపార సంఘాలు, అందరూ కలిసి కార్యక్రమంలో పాల్గొని జవాన్లకు నివాళులు అర్పించి భారత సైన్యానికి సంఘీభావము తెలిపారు. పుష్పమాలలు నినాదాలతో కార్యక్రమం మిన్నంటగా కార్యక్రమ విజయవంతం కోసం ఆలంపల్లి వీరహనుమాన్ టెంపుల్ లో పూజా కార్యక్రమం నిర్వహించి తదనంతరం ఆలంపల్లి కమాన్ దగ్గర ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల అర్పించి అక్కడి నుండి ప్రారంభమై ర్యాలీ ఎన్టీఆర్ చౌరస్తాలో వీరమరణం పొందిన అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 1000 మందికి పైగా పాల్గొని జాతీయ గీతంతో కార్యక్రమం ముగించారు.

# ప్రభుత్వ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎంజేపీ కార్యదర్శి బడుగు సైదులు ఐఎఫ్ఎస్

**కీసర, మే 13 (జనంసాక్షి) :** బీసీ విద్యార్థులను విద్యతో పాటు అన్నిరంగాల్లో ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు ఐఎఫ్ఎస్ సూచించారు. కీసర బాలికల గురుకుల విద్యాసంస్థలో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరాల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన కల్చరల్ ప్రోగ్రామ్స్ సమ్మర్ క్యాంపులో చేసిన ఆర్ట్ వర్క్స్ తో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ఎంతో సృజనాత్మకంగా ఉన్నాయని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. భినందించారు. వేసవి శిబిరాలను సద్వినియోగం చేసిన విద్యార్థులను, ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 294 బీసీ గురుకుల పాఠశాలల నుంచి 2539 మంది విద్యార్థులు ఈ ఏడాది నిర్వహించిన వేసవి శిబిరాల్లో శిక్షణ పొందారని ఆయన తెలిపారు. స్పోర్ట్స్ లో వాలీబాల్, కబడ్డీ, కోకో, అథ్లెటిక్స్ లో శిక్షణ ఇచ్చారని ఆయన తెలిపారు. ఫైన్ ఆర్ట్స్ లో పెయింటింగ్, ఫోక్ ఆర్ట్స్, ట్రెడిషనల్ ఆర్ట్స్, మ్యూజిక్ లో క్లాసికల్, ఫోక్, డ్రామా, డాన్స్ తో పాటు కీబోర్డ్, వాయిలిన్, తబలా మొదలైన



సంగీత వాయిద్యాలలో శిక్షణ ఇచ్చారని ఆయన చెప్పారు. ఈ వేసవి శిబిరాల్లో మెరుగైన ప్రతిభ కనబరిచిన వారిని సర్టిఫికెట్ కోర్స్ లో చేరే అవకాశం కల్పిస్తామని ఆయన తెలిపారు. ఏప్రిల్ 23 న ప్రారంభమైన ఈ క్యాంప్ లో 21 రోజుల శిక్షణ కాలంలో విద్యార్థులకు నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఆహారం అందించామన్నారు. హైదరాబాద్ లో ఫైన్ ఆర్ట్స్ శిక్షణ శిబిరాలు బోగారం (బాయ్స్ ), కీసర (బాలికల )లో, స్పోర్ట్స్ కేంద్రాలు బాయ్స్ కోసం నోముల, తుర్కపల్లి, బాలికల కోసం యాచారం, ఇబ్రహీం పట్నం క్యాంపస్ లో నిర్వహించామని ఆయన తెలిపారు. స్పోర్ట్స్, ఫైన్ ఆర్ట్స్ శిక్షణతో పాటు ఆసక్తి గల 60 మంది విద్యార్థులకు సెయిలింగ్, 20 మంది విద్యార్థులకు మౌంట్ క్లైంబింగ్ లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని, ఈనెల 21న వారు ఎవరెస్ట్ బెస్ క్యాంప్ కు బయలుదేరుతున్నారు ఆయన పేర్కొన్నారు. వేసవి శిక్షణ శిబిరాల వల్ల విద్యార్థుల్లో చదువుతో పాటు క్రీడల్లో ఆసక్తి పెరుగుతుందని, వారిలోని నైపుణ్యాలను గుర్తించి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం వీలు అవుతుందన్నారు. సృజనాత్మకతతో పాటు వారిలో ఏకాగ్రత పెరుగుతుందన్నారు. క్రీడల్లో, ఇతర రంగాల్లో విద్యార్థులు తమ శక్తిసామర్థ్యాలను పెంచుకునే వీలు కలుగుతుందన్నారు. కార్యదర్శి విద్యార్థులు తీసుకున్న శిక్షణ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన ప్రముఖ మౌంటెరియన్ పూర్ణ మాలావత్ మాట్లాడుతూ అసాధ్యమన్నది ఏదీ లేదని, నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన తాను గురుకుల పాఠశాలలో చదువుకున్నానని, తనకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఎవరెస్ట్ తో పాటు అనేక ఎత్తైన శిఖరాలు అధిరోహించి గలిగానని అన్నారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు వేసేవారికి ఎవరెస్ట్ కూడా చిన్నగా కనిపిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంజేపీ జాయింట్ సెక్రటరీ డాక్టర్ జి. తిరుపతి, హైదరాబాద్ ఆర్ సిఓ ఆదిత్యవర్మ, రంగారెడ్డి ఆర్ సిఓ వెంకటేశ్వర్ రెడ్డి, కీసర ప్రిన్సిపల్ రాములు గౌడ్, టీచర్స్, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆటోనగర్ ఏర్పాటుకు కృషి

- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు, మే 13 (జనంసాక్షి) :** తాండూరులో ఆటోనగర్ ఏర్పాటుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తాండూరులో ఆటోనగర్ ఏర్పాటుకు కృషి చేయాలని హైదరాబాద్ లోని కోకపేట్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిని తాండూరు మెకానిక్ అసోసియేషన్ సభ్యులు కలిశారు. తాండూరు పట్టణంలో ఆటోనగర్ లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఎమ్మెల్యే దృష్టికి మెకానిక్ అసోసియేషన్ సభ్యులు తీసుకెళ్లారు. అసోసియేషన్ సభ్యుల విజ్ఞప్తి మేరకు జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి హైదరాబాద్ రోడ్ మార్గంలో త్వరలో ఆధునాతన వసతులతో ఆటోనగర్ అందుబాటులోకి వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హామీ ఇచ్చారు. దీంతో మెకానిక్ అసోసియేషన్ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
14 మే 2025

# రైతులు భావితరాల కోసం భూమిని కాపాడాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి బ్యూరో, మే 13 (జనంసాక్షి) :** రైతులు సేంద్రీయ వ్యవసాయం చేస్తూ భావి తరాలకు భూమిని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. జిల్లాలో ప్రతి మంగళవారం రైతు వేదికల్లో నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమానికి మంగళవారంనాగవరం రైతు వేదికలో నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ భూసారం తగ్గిపోయిందని, ప్రతి సంవత్సరం డి. ఏ.పి., యూరియా వంటి రసాయనిక ఎరువులు వాడుతూ పోతే అనతి కాలంలోనే భూమి నిస్సత్తువగా మారిపోయి భావితరాలకు పంటలు రాకుండా చవట నేలగా మారిపోతుందన్నారు. భావితరాలకు సైతం భూమి ఉపయోగపడి పంటలు పండాలంటే సేంద్రీయ వ్యవసాయం చేయాలని రైతులను కోరారు.పంట వేసే 45 రోజుల ముందు జీలుగా పచ్చ రొట్ట పెసర జనుము వంటి పంటలు సాగు చేసి వాటిని భూమిలో దుక్కడం వల్ల మంచి సేంద్రియ ఎరువుగా మారుతుందని తెలిపారు. దీనితో పాటు పశువుల ఎరువు వాడటం వల్ల అధిక దిగుబడి రావటమే కాకుండా భూమి సారవంతంగా మారుతుందన్నారు.జిల్లాలో జీలుగ విత్తనాలు 1010 క్వింటాలు సరఫరా అయ్యాయని, మరో రెండు వేల క్వింటాళ్ల విత్తనాలు పంపించాల్సిందిగా వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులకు నివేదిక పంపినట్లు తెలిపారు.ప్రతి మంగళవారం రైతు వేదికల్లో రైతు నేస్తం అనే కార్యక్రమం ద్వారా ఆన్లైన్లో వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి శాస్త్రవేత్తలు రైతులకు వ్యవసాయ సాగు, తెగుళ్ళ నివారణ పై సలహాలు, సూచనలు ఇస్తున్నారని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ అనుమానాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. భారత దేశంలో ఆయిల్ పామ్ కు చాలా డిమాండు ఉందని, రైతులు ఆయిల్ పామ్ సాగు వైపు ఆలోచించాలని సూచించారు. పంట చేతికి వచ్చే వరకు రైతులకు అంతరపంట సహాయం కింద ఎకరాకు 4 వేల రూపాయలు సహాయం చేస్తుందన్నారు. ఆన్లైన్ ద్వారా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు సుచరిత మాట్లాడుతూ ఆకుపచ్చ వ్యవసాయం చేయడం వల్ల భూమి సారవంతంగా మారటంతో పాటు అధిక దిగుబడి, పంట తెగుళ్లు తగ్గుతాయని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్ మాట్లాడుతూ జీలుగా పచ్చ రొట్ట విత్తనాలు పిఎసిఎస్ కేంద్రాలలో ఇస్తారని వాటిని పొలాల్లో పండించి పూత దశలో రోటోవేటర్ ద్వారా దున్నటం వల్ల మట్టిలో కలిసిపోయి నేల సారవంతంగా మారుతుందన్నారు. ప్రస్తుతము జిల్లాకు ఒక వెయ్యి పది క్వింటాలు విత్తనాలు వచ్చాయని త్వరలోనే మరిన్ని క్వింటాళ్లు వస్తాయని ప్రతి రైతు పచ్చరొట్ట, పెసర, జీలుగా పంటలు తప్పనిసరిగా సాగు చేయాలని తెలిపారు.జిల్లా ఉద్యాన శాఖ అధికారి విజయ భాస్కర్ రెడ్డి, స్థానిక తహసీల్దార్ రమేష్ రెడ్డి, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా కౌరంపల్లి మైసమ్మ జాతర మహోత్సవాలు



**నారాయణపేట, మే 13 (జనం సాక్షి) :** నారాయణపేట మండలం, సింగారం గ్రామ శివారులోని కౌరంపల్లి మైసమ్మ జాతర మహోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఒకరోజు పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా ఉదయం అమ్మవారికి అభిషేకం, అలంకరణ, మహామంగళహారతితో ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామంలోని చౌడేశ్వరి ఆలయం నుంచి భారీ ఎత్తున మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలతో ఊరేగింపుగా బయలుదేరి గ్రామ శివారులోని కౌరంపల్లి మైసమ్మ ఆలయం వద్దకు చేరుకున్నారు.మహిళలు అమ్మవారిని దర్శించుకుని బోనాలతో, కోళ్లతో, గొర్రెలతో నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదలు పంచి పెట్టారు. ఆలయ పునర్నిర్మాణం తరువాత ప్రతి ఏటా మే నెలలో జాతర ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.ఈ కార్యక్రమంలో కాట్రే చింతలప్ప, సిద్దప్ప, ఉషప్ప, అశోక్ కుమార్, జెంగిటి శ్రీనివాస్, బొంబాయి నర్సింహులు, శంకరప్ప, మహిళలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలి

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి ప్రతినిధి, మే 13 (జనం సాక్షి) :** సంగారెడ్డి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయుల వృత్తాంతర శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం కలెక్టర్ క్రాంతి వల్లూరు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బోధన విషయంలో జాగ్రత్తలు పాటిస్తూ విద్యార్థులు నమోదు పెంచే ప్రయత్నం చేయాలని సూచించారు. ఇంగ్లీష్ శిక్షణ కార్యక్రమంలో రెగ్యులర్గా అన్ని క్లాసులు తీసుకొని ఇంగ్లీష్ అందరు పిల్లలకు చదవడం,రాయడం,మాట్లాడడం నేర్పించాలని సూచించారు .అదేవిధంగా సాంఘిక శాస్త్రం శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించి ఈ ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం ప్లానింగ్ గూర్చి కోర్స్ వివరాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు శిక్షణ కార్యక్రమంలో సమయపాలన పాటించాలని సూచించారు.ఉపాధ్యాయుల వృత్తాంతర శిక్షణ కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయిలో జరుగుతున్న మౌలిక ,భాషా ,గణిత సామర్థ్యం అభివృద్ధి, ప్రాథమిక పాఠశాలల ఎమ్మార్పీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోతిరెడ్డిపల్లి లో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు ప్రారంభించారు.ఈరోజు మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోతిరెడ్డిపల్లి లో 126ఎస్ జి టి ఆర్పి లకు



ఎస్ ఏ, 62 ఎస్జీటీ స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లకుఐఆర్పి లకు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు సంగారెడ్డిలో 201 సోషల్, ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్లకు, సెయింట్ ఆర్నాల్డ్ పాఠశాలలో 126 గణితం స్కూల్ అసిస్టెంట్ హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో 28 మంది డిఆర్పీలు , ఏ ఎం ఓ బాలయ్య సీఎంఓ వెంకటేశం కోర్స్ డైరెక్టర్లు విద్యాసాగర్, భాస్కర్, రోజా రాణి పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి

- జెడ్పి సీఈఓ ఎల్లయ్య

**శివ్వంపేట మే 13 (జనంసాక్షి) :** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని జిల్లా పరిషత్ కార్యా నిర్వహణ అధికారి ఎల్లయ్య పేర్కొన్నారు. మండల కేంద్రమైన శివ్వంపేట ఎంపీడీవో కార్యాలయాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా సందర్శించి, పలు రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో పాటు రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులను గుర్తించి, గతంలో ప్రభుత్వం నుంచి ఎటువంటి లబ్ధి పొందని వారిని ఎంపిక చేయాలని ఆయన సూచించారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని ఇక్కడ కూడా ప్రజలకు త్రాగునీటి విషయంలో ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని, ఈ విషయంలో అధికారులు అలసత్వం ప్రదర్శించకుండా తగు ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో నాగేశ్వర్, సీనియర్ అసిస్టెంట్ నరేందర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ స్వామి, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు. ఇదిలా ఉండగా కార్యాలయంలో కొంతమంది అధికారులు సిబ్బందిపై ఆగ్రహ ఆవేశాలు, పెత్తనం చలాయించడంతో దీంతో కలత చెందిన సిబ్బంది ఈ గొడవ విషయాన్ని మండల అభివృద్ధి అధికారి దృష్టికి తీసుకువెళ్లారు. అయిన



సమస్య పరిష్కారం కాకపోవడంతో అటూ ఇటూ ఈ విషయం జడ్పీ సీఈఓ కు చేరింది. దీంతో ఆయన హుటా హుటిన మంగళవారం శివంపేటకు చేరుకొని ఎంపీడీవో కార్యాలయంలోనే డోర్ వేయించి, అటువైపు సిబ్బందిని, ఇక్కడ వైపు అధికారులను నిల్చో బెట్టి గట్టిగా వారించినట్లు తెలిసింది. మీరు ప్రభుత్వ ఉద్యోగులుగా పని చేస్తున్నారా.. లేదా కంపెనీ ఉద్యోగులు అనుకుంటున్నారా మీ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే చూస్తూ ఊరుకునేది లేదని, విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి తగు చర్యలకు పూనుకుంటానని ఆయన గట్టిగా హెచ్చరించినట్లు తెలిసింది.

## డివిజన్ల అభివృద్ధికి నిధులు కేటాయించండి

- బల్దియా కమిషనర్ కి విన్నవించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్చెరు, మే 13 (జనంసాక్షి) :** పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రామచంద్రపురం, భారతీ నగర్, పటాన్చెరు డివిజన్ల పరిధిలో అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి కర్ణన్‌ను పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. మంగళవారం హైదరాబాద్‌లోని జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో బల్దియా కమిషనర్‌తో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశం



అయ్యారు. మూడు డివిజన్ల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులు, నిధుల సమస్యపై ఆయనకు వివరించారు. ప్రధానంగా నూతన కాలనీలలో రహదారులు, అంతర్గత మురుగునీటి కాలువలు, పార్కుల ఏర్పాటు, వీధి దీపాలు ఏర్పాటుకు వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు. పలు కాలనీలలో నిధుల కొరత మూలంగా అభివృద్ధి పనులు నిలిచిపోయాయని తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన కమిషనర్ కర్ణన్ త్వరలోనే నిధుల మంజూరుకు ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు.

## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు కాపాడాలి



- బీజేపీ గీత సెల్ జిల్లా కన్వీనర్ విజయన్ గౌడ్

**మక్తల్, మే 13 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో సంస్కృతి విలువలు పెంపొందించేందుకు, గ్రామీణ సంస్కృతుల్ని కాపాడందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భాజపా జిల్లా గీత సెల్ జిల్లా కన్వీనర్ విజయన్ గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని బిజ్వార్ లో గ్రామ దేవత, గౌడ కుల దేవత శ్రీ రేణుక ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామదేవతలు సంస్కృతికి ప్రతిబింబాలని, గత ప్రభుత్వాలు తెలంగాణ ప్రజల ఆచారాలను సాంస్కృతిని కనుమరుగు చేసేందుకు గ్రామదేవతల ఆలయాల అభివృద్ధిని విస్మరించాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రజల ఆదరణతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ దేవతల ఆలయాల అర్చకుల సమస్యలను పరిష్కరించాలని, ఆలయాలకు మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వం హైడ్రా పేరుతో ఏ రకంగా అయితే చెరువుల అభివృద్ధిని చేస్తున్నారో అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ దేవతల ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక మిషన్ ఏర్పాటు చేసి నిధులు విడుదల చేసి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. అంతకుముందు గౌడ కులస్తులు బండారు మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాజపా కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ గౌడ్, భాజపా సీనియర్ నాయకులు ధన్వాడ రామచంద్రయ్య గౌడ్, మహేష్ గౌడ్, జీవన్ గౌడ్, సాయి శివ శంకర్ గౌడ్, రాజేందర్ గౌడ్, సురేందర్ గౌడ్, దండు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రూ.90 కోట్లతో అభివృద్ధి పనులు

- గ్రామ స్థాయిలో సంపద సృష్టించడమే ప్రభుత్వ లక్ష్యం
- నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

సంగారెడ్డి టౌన్, మే 13 (జనం సాక్షి) : సంగారెడ్డి నియోజకవర్గంలో రూ. 90 కోట్లతో రహదారుల నిర్మాణానికి శంకుస్థాపనలు చేసినట్లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. మంగళవారం సంగారెడ్డి నియోజక వర్గంలో రహదారుల అభివృద్ధి పనులకు రూ.90 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పోతిరెడ్డిపల్లి (ఎన్‌హెచ్ 65) రోడ్డు నుంచి భూలక్ష్మమ్మ, కలివేముల రోడ్డు, సదాశివపేట మండలం ఆత్మకూరు నుండి సింగూరు వరకు ,కొండాపూర్ మండలంలోని మరేపల్లి నుంచి సిత్రంకుంటకు గల వివిధ బీటీ రోడ్డు నిర్మాణాలకు ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, టీజీ ఐ ఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా



మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ 15 గ్రామాల్లో రోడ్ల అనుసంధానంతో గ్రామస్థాయిలో సంపదను సృష్టించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సంగారెడ్డి నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి బలమైన రవాణా వ్యవస్థ అవసరం అని ఇందులో భాగంగా గ్రామాల మధ్య రోడ్లను అనుసంధానించడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో బలోపేతం అవుతుందని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. గ్రామాల మధ్య రోడ్ల నిర్మాణం ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్‌కు చేరువ అవడం, చిన్న పారిశ్రామిక యూనిట్ల స్థాపనకు అనుకూల వాతావరణం ఏర్పడటం, యువతకు ఉపాధి అవకాశాలు కలగడం వంటి పలు మార్గాల్లో సంపద సృష్టి జరుగుతుందనీ పేర్కొన్నారు. రహదారులు పూర్తయితే గ్రామాల మధ్య రవాణా వేగ వంతమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ గ్రామాల మధ్య సరైన రవాణా మౌలిక సదుపాయాలు ఉంటే గ్రామీణ ప్రజల జీవనోపాధిలో గణనీయమైన మార్పు వస్తుందనీ పేర్కొన్నారు. టిజిఐఐ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డి నియోజకవర్గం ఆదర్శంగా తయారు చేస్తామన్నారు. ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తోందని, త్వరితగతిన ఈ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, సి డి సి రాంరెడ్డి, ఆర్డీఓ రవీందర్ రెడ్డి, నేషనల్ హైవే అథారిటీ అధికారులు, పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు,ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానంతో బోధించాలి

- బిఎంఈఓ రఘునాథ శర్మ

**బిజినపల్లి, మే 13 (జనం సాక్షి) :** రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకొని తరగతి గదిలో బోధన సాగించేలా, ప్రభుత్వ పాఠశాలల ఉపా ధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి రఘునాథ శర్మ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం ఇంగ్లీష్ బోధన ఉపాధ్యాయులకు రెండో విడతలుగా, ఉర్దూ మీడియం ఎస్జీటీ ఉపాధ్యాయులకు వృత్యాంతర ఐదు రోజుల శిక్షణ చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఉపాధ్యాయుల నైపుణ్యాలను మెరుగుపరచడం ద్వారా విద్యార్థుల భవిష్యత్తు దోహదపడుతుందన్నారు. మొదటి విడత శిక్షణ 13 నుంచి 17వ తేదీ వరకు వివిధ అంశాలపై శిక్షణ కొనసాగించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ శిక్షణా తరగతులకు వచ్చే ఉపాధ్యాయులకు అవసరమైన సదుపాయాలు కల్పించి రోజూ ఉదయం 9:30 గంటలకు శిక్షణ తరగతులకు ప్రారంభించేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శిక్షణ తరగతులకు ప్రతి ఉపాధ్యాయుడు విధిగా హాజరు కావాలని కోరారు. డిజిటల్ ఎడ్యుకేషన్, కాంటెంట్ ఎనిచ్మెంట్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్,



లైఫ్ స్కిల్లింగ్, అవుట్కమ్స్ తదితర విషయాలపై సమగ్ర శిక్షణా తరగతులను నిర్వహించాలని సూచించారు. సమావేశంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి షర్ఫుద్దీన్, డిఆర్పీలు సురేందర్, రాములు, శ్రీను, నరసింహ, సీఆర్పీలు మల్లేష్, శేఖర్, సాంబశివుడు, మురళి, బాలయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ప్రారంభించిన మంత్రి దామోదర రాజనర్సింహ

- ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలి
- ఎస్పీ పరితోష్ పంకజ్



**సంగారెడ్డి టౌన్, మే 13 (జనం సాక్షి) :** సంగారెడ్డి పట్టణంలో ఐబి, పోతిరెడ్డిపల్లి చౌరస్తాలలో ట్రాఫిక్ సిగ్నల్స్ ను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సిలారపు దామోదర రాజనర్సింహ మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి టిజిఐఐసి చైర్మెన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, ఎస్పీ పరితోష్ పంకజ్ హాజరైనారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ రద్దీని అదిగమించి, ప్రజల సురక్షిత ప్రయాణానికి సంగారెడ్డి ఐబి, పోతిరెడ్డిపల్లి ప్రధాన కూడళ్లలో అధునిక సాంకేతికతతో కూడిన ట్రాఫిక్ సిగ్నల్స్‌ను మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందన్నారు. వాహనదారులు విధిగా ట్రాఫిక్ నియమాలు పాటించి, సురక్షిత ప్రయాణం చేయాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ జంప్ చేసినా, ట్రిపుల్ రైడింగ్ వంటి ట్రాఫిక్ ఉల్లంగాన చేసినట్లయితే హై రెజల్యూషన్ గల ఎ.ఎన్.పి.ఆర్. సిసి కెమెరాల ద్వారా గుర్తించి ఫైన్ విధించడం జరుగుతుందన్నారు. ఈ ట్రాఫిక్ సిగ్నల్స్ ఆధునిక సాంకేతికత కలిగి పనిచేస్తాయని, అత్యవసర సమయాలలో సిగ్నల్స్ మార్పు చేసుకోవడానికి అనుకూలంగా ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డియస్పి సత్యయ్య గౌడ్, సంగారెడ్డి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్స్ సుమన్, టౌన్ ఇన్స్పెక్టర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి కార్పస్ ఫండ్



**కరీంనగర్ బ్యూరో, మే 13 (జనంసాక్షి)**

: ఇటీవల అనారోగ్యంతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ జి. రాజిరెడ్డి కుటుంబానికి కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మంగళవారం రోజు కార్పస్ ఫండ్ చెక్కును అందజేశారు. రామడుగు మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన రాజిరెడ్డి కరీంనగర్ కమిషనరేట్‌లోని ట్రాన్స్‌పోర్ట్ విభాగంలో డ్రైవర్‌గా విధులు నిర్వర్తిస్తూ.. గత డిసెంబర్ నెలలో అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ, రాజిరెడ్డి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్పస్ ఫండ్ ద్వారా మంజూరైన ఈ ఆర్థిక సహాయం వారి కుటుంబానికి కొంతైనా ఊరట కలిగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బి సెక్షన్ సూపరింటెండెంట్ రాజ్ కుమార్, బి సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు. మృతి చెందిన రాజిరెడ్డి భార్య వజ్రమ్మకు కమిషనర్ స్వయంగా చెక్కును అందజేశారు. ఈ విషాద సమయంలో పోలీస్ శాఖ తమకు అండగా నిలవడం పట్ల వజ్రమ్మ కృతజ్ఞతలు తెలిపారు.

# రేవంత్ రెడ్డి సర్కారు హయాంలో ఇందిరమ్మ పాలన

## బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



**బోధన్, మే 13 ( జనంసాక్షి ) :**

రేవంత్ రెడ్డి హయాంలో ఇందిరమ్మ పాలన నడుస్తుందని మునుముందు సైతం తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు పాలన కొనసాగుతుందని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం బోధన్ మండలం ఆమ్దాపూర్ గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేయడంతో పాటు ఇంటి నిర్మాణ పనులను ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇంటి పథకాన్ని వర్తింపజేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. బోధన్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ పథకం ద్వారా లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయడంతో పాటు నిర్మాణ పనులను చేపట్టాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లెన్నతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులను విడుదల చేయండి

## జిల్లా కలెక్టర్ కు బీసీ సంఘం వినతి పత్రం

**ఆదిలాబాద్ ప్రతినిధి. (జనంసాక్షి) :**



జిల్లా బీసీ సంక్షేమ సంఘం మొదటి అంతస్తు పెండింగ్ బిల్లును వెంటనే విడుదల చేయాలని కోరుతూ మంగళవారం జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షాను క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కలాలశ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఉన్న బీసీ సంఘం భవనం మొదటి అంతస్తు బిల్లుతో పాటు, సమీకృత బీసీ భవనాలకు నాలుగున్నర కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నందున ఈ బిల్లును కూడా మంజూరు చేయమని బీసీ సంక్షేమ సంఘం ద్వారా కలెక్టర్ కు వినతి పత్రం అందించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చిక్కాల దత్తు, ప్రధాన కార్యదర్శి కళాల శ్రీనివాస్, కోశాధికారి అంజన్ కుమార్, ప్రచార కార్యదర్శి కాసర్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మేకల అశోక్, దాముఖ రవీందర్, సత్యనారాయణ, మందపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రాజాపూర్ గ్రామ తరలింపునకు చర్యలు చేపట్టాలి



**మంథని, (జనంసాక్షి)**

: పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రాజాపూర్ గ్రామాన్ని సింగరేణి నిర్వాసిత గ్రామంగా గుర్తించి గ్రామాన్ని తరలింపుకు తగు చర్యలు చేపట్టాలని సింగరేణి సీ అండ్ ఎం డి బలరాం నాయక్ కు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సూచించారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రోద్ద బాపన్న,మాజీ సర్పంచ్ ఎరుకల బాపూరావు, మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, పొన్నం శ్రీనివాస్,,గ్రామ బీసీ సెల్ అధ్యక్షుడు మాటేటి సాగర్ పుల్లెల శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు పుల్లెల సతీష్ కలవేన శ్రీకాంత్, కన్నూరి పర్వతాలు, పాశం కొమురయ్య, కాశెట్టి తిరుపతి, చోటమియా గడ్డం రోహిత్ పుల్లెల రాజేశం పుల్లెల సదానందం, లింగం రాజయ్య, పుల్లెల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతివారం 250 పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్

**జులై 15 తర్వాత పాడి పశువుల కొనుగోలు ప్రక్రియ ప్రారంభించాలి**

**ప్రతి పాడి పశువుకు ఆర్.ఎఫ్.ఐ.డి. ట్యాగింగ్ కల్పించాలి**

**ఇందిరా మహిళా డెయిరీ నిర్వహణపై ఖమ్మం జిల్లా కలెక్టర్ సమీక్ష**



**ఖమ్మం టౌన్ (జనంసాక్షి)**

ఇందిరా మహిళా డెయిరీ క్రింద జూలై 15 తర్వాత ప్రతి వారం 250 పాడి పశువుల యూనిట్లు గ్రౌండ్ చేసేలా ప్రణాళిక రూపకల్పన చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, తన క్యాంపు కార్యాలయంలో ఇందిరా మహిళా డెయిరీ నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. పాడి రైతులకు పశువుల యూనిట్ గ్రౌండింగ్, ప్రస్తుతం ఎన్ని యూనిట్లు చేయాలి, ఎక్కడి నుండి కొనుగోలు చేయాలి వంటి పలు అంశాలపై కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పాడి పశువుల కొనుగోలు ప్రక్రియ వర్షాకాలం జూలై 15 తర్వాత ప్రారంభించాలని అన్నారు. ప్రతి నెలా ఎన్ని పాడి పశువులు కొనుగోలు చేయాలో ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. జూలై 15 నుంచి జనవరి వరకు 5 వేల యూనిట్ల పాడి పశువులను గ్రౌండ్ చేసేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇందిరా మహిళా డెయిరీ సభ్యత్వం ఉన్న మహిళల్లో అనుభవం ఉన్న పాడి రైతులను గుర్తించామని, వీరిని భాగస్వామ్యం చేస్తూ పశువులు ఎక్కడి నుంచి కొనుగోలు చేయాలో ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు. ప్రతి వారం ఎక్కడి నుండి పాడి పశువులు కొనుగోలు చేయాలి, ఏ లబ్ధిదారులకు అందించాలి పకడ్బందీ షెడ్యూల్ రూపొందించాలని అన్నారు. మనం కొనుగోలు చేసే ప్రతి పాడి పశువు ఆరోగ్యం స్థితిగతులు ముందుగానే పరీక్షించాలని, ప్రతి పాడి పశువుకు ఆర్.ఎఫ్.ఐ.డి. ట్యాగింగ్ చేయాలని కలెక్టర్ తెలిపారు. పాడి పశువులకు అవసరమైన మేత కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, వీటి తయారీ కోసం నిరుపయోగంగా ఉన్న అసైన్డ్ ప్రభుత్వ భూములను గుర్తించి వాటిని పశువుల మేతకు అవసరమైన గడ్డి పెంపకానికి వినియోగించాలని తద్వారా పేద బలహీన వర్గాల రైతులకు కూడా ఆదాయం లభిస్తుందని అన్నారు. పాడి రైతులకు రవాణా ఖర్చుతో సహా అంచనా వేస్తూ తక్కువ ధరకు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రస్తుతం 2 పాడి పశువులు ఉన్న లబ్ధిదారులకు మరో రెండు పశువులు అందించేందుకు ఎంపిక చేసే పక్షంలో వారికి షెడ్డు, ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయో లేదో పరిశీలించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ప్రతి పాడి పశువుకు బీమా కల్పించేలా ప్రణాళిక తయారు చేయాలని అన్నారు.

ఇందిరా మహిళా డెయిరీ ద్వారా రెండు రోజులలో పాడి రైతులకు చెల్లింపులు చేసేలా వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. బీఎంసి, కలెక్షన్ పాయింట్ల ఏర్పాటుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని అన్నారు. మన దగ్గర నుంచి విజయ డెయిరీ తప్పని సరిగా ఎంత పాలు కొనుగోలు చేస్తుందో స్పష్టమైన వివరాలతో ఒప్పందం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, మైనార్టీ సంక్షేమ అధికారి డా. పురందర్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

# సుస్థిర జీవనోపాధి లక్ష్యంగా మహిళా మార్ట్

**లాభాల బాటలో నడిపేలా అవసరమైన శిక్షణ**

**ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం (జనంసాక్షి)**



మహిళా మార్ట్ ను లాభాల బాటలో నడిపేలా మహిళా సంఘాలకు మార్ట్ నిర్వహణపై అవసరమైన శిక్షణ ముందస్తుగా అందించినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, సీక్వెల్ రోడ్డులోని మహిళా మార్ట్ ఏర్పాటు పనులను పరిశీలించి మార్ట్ లో ఏర్పాటు చేయు ఎక్విప్మెంట్ లపై, ప్రొడక్ట్స్, ఇతర ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మహిళా మార్ట్ నిర్వహణపై మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించామని అన్నారు. మహిళా మార్ట్ లో ఏ.సి. ఏర్పాటు ద్వారా ప్రతి నెలా కరెంట్ బిల్లు అధికంగా వస్తుందని, మహిళా మార్ట్ ప్రారంభించిన తర్వాత నిర్వహణ బాధ్యత స్వశక్తి మహిళా సంఘాలపై మాత్రమే ఉంటుందని, వీటిని పరిశీలించి ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. మహిళా మార్ట్ ముందు భాగంలో ఉన్న ఓపెన్ స్పేస్ లో రిటైల్ బిజినెస్ క్రింద ఏర్పాటు చేస్తున్న షాపు ముందు వర్షం వచ్చిన కూడా ఇబ్బంది లేకుండా నీడలో కూర్చొనే విధంగా సీటింగ్ అరేంజ్మెంట్, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. మహిళా మార్ట్ నిర్వహణ కట్టుదిట్టంగా ఉండాలని, తక్కువ సామాన్లు ఉన్నా కూడా నీట్ గా మెయింటైన్ చేయాలని తెలిపారు. మహిళా మార్ట్ లో పెట్టే వస్తువుల స్టాక్ నిల్వలు పకడ్బందీగా భద్రపరిచేందుకు ఏర్పాట్లు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుండి కాపాడాలి

**అధికార పార్టీ నాయకుల ఒత్తిడికి తలొగ్గి తే ఆందోళన ఉధృతం చేస్తాం**

**గణపురం తాసిల్దార్ కార్యాలయం ముందు దళిత కుటుంబాల నిరసన**



**గణపురం, మే 13 (జనంసాక్షి)**

: జిల్లా అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి చెల్పూర్ పెద్దాపూర్ మెయిన్ రోడ్డును ఆనుకొని ఉన్న ఎంతో విలువైన ప్రభుత్వ భూమిని రక్షించి దళిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని మంగళవారం గణపురం తాసిల్దార్ కార్యాలయం ముందు దళిత కుటుంబాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. సంబంధిత భూమి కబ్జాపై కలెక్టర్ తహసీల్దార్ లకు ఫిర్యాదు చేయగా సోమవారం రెవిన్యూ అధికారులు ఆ భూమిలో నిర్మాణాలను తొలగించే క్రమంలో కొందరు అధికార పార్టీ నాయకులు అడ్డుకున్నారని అందువల్లే అధికారులు వెనుకడుగు వేశారని నిరసన వ్యక్తం చేశారు. అక్రమంగా నిర్మాణం చేపట్టిన ఇండ్లను తొలగించే క్రమంలో ఎవరు అడ్డుపడ్డారు ఎందుకు నిలిపివేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.గత నెల 21 న కలెక్టర్ ఆర్డిఓ ఎమ్మార్వో ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శి కి, ఫిర్యాదు చేశామని ఎలాంటి పర్మిషన్ లేకుండా ప్రభుత్వ భూమిలో కొంతమంది అధికార పార్టీ నాయకుల అండదండలతో ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తూ నిరుపేదలైన దళిత కుటుంబాల పొట్ట కొడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ భూములను కాపాడి నిరుపేద ప్రజలకు పంచాలని, చెల్పూర్ దళిత కుటుంబాలు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన వినతి పత్రాన్ని పక్క దారి పట్టించిన కొంతమంది అధికారులు ప్రభుత్వం భూమిని కాపాడవలసిన వారే చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని దళిత కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో అధికారులకు కూడా వాటా ఉందా అని ప్రశ్నించారు. మా తాతలు తండ్రుల నుండి మాధవరావు పల్లి సమీపంలోని భూమిలో గతం నుండి సాగు చేసుకునే వారమని సంవత్సరం క్రితం 140 కుటుంబాలు మాధవరావుపల్లి పక్కన ఉన్న ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుంటే రెవెన్యూ గ్రామపంచాయతీ అధికారులు వచ్చి తొలగించారని కానీ చెల్పూర్ పెద్దాపూర్ మెయిన్ రోడ్డును ఆనుకొని ఉన్న భూమిని కొంతమంది అధికార పార్టీ నాయకులు అధికారులు కుమ్మక్కై ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే పట్టించుకునే నాథుడే లేరా అని, దళిత కుటుంబాలు తమ ఆవేదన వ్యక్తం చేశారు. కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమిలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించి దళిత కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వ భూమిలో నిర్మాణాలను వెంటనే తొలగించి కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని లేనట్లయితే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని అన్నారు. అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

# పుష్కరాలలో

## ఎన్ డిఆర్ఎఫ్, ఎస్ డిఆర్ఎఫ్ సేవలు

**కాళేశ్వరం, మే 12 (జనంసాక్షి)**

సరస్వతి పుష్కరాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సేవలు వినియోగించనున్నట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద కుమార్ తెలిపారు. మ%శీ%గళవారం కాళేశ్వరంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి విఐపి ఘాట్, సరస్వతి మాత విగ్రహం, భక్తులు పుష్కర స్నానాలు చేయు త్రివేణి సంగమం, గోదావరి ఘాట్, దేవాలయం, బందోబస్తు ప్రణాళిక తదితర రక్షణ ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరస్వతి నదీ పుష్కర మహోత్సవాల సందర్భంగా భక్తులకు అత్యుత్తమమైన భద్రత మరియు అత్యవసర సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ నెల 14వ తేదీ నుండి 25వ తేదీ వరకు కాళేశ్వరంలో జాతీయ, రాష్ట్ర విపత్తులు దళ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఎన్డి ఆర్ ఎఫ్ ఒక టీము 34 మంది, ఎస్డీఆర్ఎఫ్ రెండు టీములు 66 మంది సిబ్బంది మూడు షిఫ్టుల్లో 24%శ%7 విధులు నిర్వహిస్తారని తెలిపారు. సరస్వతి పుష్కరాల సమయంలో ఏదైనా అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు వెంటనే స్పందించి తక్షణమే సేవలు అందించేందుకు జాతీయ విపత్తుల స్పందనా దళం, రాష్ట్ర విపత్తుల స్పందనా దళం, బలగాలను వివిధ ఘాట్ల వద్ద సిద్ధంగా ఉంచుతున్నట్లు తెలిపారు. రెండు టీములు ఘాట్స్ వద్ద ఒక టీము దేవాలయం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సరస్వతి పుష్కరాలకు పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున రద్దీ నియంత్రణకు సంబంధించి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలు భద్రతా నిబంధనలను పాటిస్తూ, అధికారుల సూచనల ప్రకారం పుష్కర స్నానాలు చేయాలని ఆయన సూచించారు. భక్తులు ప్రమాద హెచ్చరికల సూచికలు దాటి నదిలోకి వెళ్లకుండా పటిష్ట పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పారిశుద్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. పుష్కరాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు అత్యంత ముఖ్యమని ఎప్పటికపుడు వ్యర్థాలను తొలగిస్తూ పరిశుభ్రంగా ఉంచాలని, నది, దేవాలయ పరిసరాలు మొత్తం జల్లెడ పట్టి పరిశుభ్రం చేయాలని, వ్యర్థాలు తొలగింపు పర్యవేక్షణ కు ప్రత్యేక అధికారులు ద్వారా పర్యవేక్షణ చేయాలని సూచించారు. పారిశుద్ధ్య, కార్యక్రమాలు నిరంతరాయంగా జరగాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కు సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఇరిగేషన్ ఎస్ఈ సత్యనారాయణ, జిల్లా అగ్నిమాపక అధికారి కెవి సతీశ్ కుమార్, తెలంగాణ రీజన్ ఎన్డి ఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ దామోదర్ సింగ్, కాటారం డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి, దేవస్థానం ఈఓ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయాలి



మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**నస్పూర్, మే 13, (జనంసాక్షి):**

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయాలని, ఉపాధ్యాయులతోనే సమాజ మార్పు సాధ్యం అవుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం నస్పూర్ మండలంలోని తీగల్ పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ యాదయ్య తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉత్తమమైన,ఆదర్శనీయమైన సమాజ స్థాపనలో విద్యార్థులను సిద్ధం చేయవలసిన గురుతర బాధ్యత ఉపాధ్యా యులదేనని అన్నారు .విద్యార్థుల సంపూర్ణ లక్ష్యసాధన కేవలం ఉపాధ్యాయులతోనే జరుగు తుందని,మంచి ఉపాధ్యా యులు ఉత్తమ విద్యార్థులను తయారు చేయగలుగుతారని, సామర్థ్యాల పెంపుపై నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని ప్రతి ఉపాధ్యాయుడు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థి అని,తాను నేర్చుకుంటూ విద్యాబోధన చేసినప్పుడే విద్యార్థులలో గుణాత్మకమైన మార్పు సాధ్యమవుతుందని

తెలిపారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలు నూతనమైన విషయాలను తెలియజేస్తాయని, ప్రతి ఉపాధ్యాయుడు శిక్షణలో అందిస్తున్న అంశాలను ఆవలింపు చేసుకొని పాఠశాల స్థాయికి తీసుకువెళ్లి విద్యార్థులలో ఆశించిన మార్పుల సాధనే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సమన్వయకర్తలు చౌదరి, సత్యనారాయణమూర్తి, కోర్స్ డైరెక్టర్ జి రామన్న, రిసోర్స్ పర్సన్ లు మహేష్,రాజేశ్వరి,రమేష్, రాజన్న,వివిధ మండలాలకు చెందిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి



ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామ చంద్రు నాయక్

**మహబూబాబాద్ బ్యూరో, మే 13(జనం సాక్షి):**

యువత వారి భవిష్యత్తు, దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, జిల్లావ్యాప్తంగా మాదకద్రవ్యాలపై ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ చేపట్టనున్న కార్యక్రమం అభినందనీయమని ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. మంగళవారం బయ్యారం మండలం లక్ష్మీ నరసింహపురం గ్రామంలో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మానుకోట జిల్లావ్యాప్తంగా చేపట్టనున్న మాదకద్రవ్యాలు, గుట్కా వ్యతిరేక కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ అద్వైత్ సింగ్, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సుధీర్ రాంనాథ్ కేకన్ తో కలిసి ఆవిష్కరించి జిల్లావ్యాప్త కార్యక్రమాన్ని ప్రారంభించారు. డాక్టర్ రామచంద్ర నాయక్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు బానిసలై భౌతికంగా మానసికంగా క్షీణించి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఇది ఒక సామాజిక సమస్యగా దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ సుధీర్ రాంనాథ్ కేకన్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల బానిసత్వంతో నేర ప్రవృత్తి పెరిగిపోవడంతో పాటు, చదువు ఉద్యోగం లాంటి లక్ష్యాలకు దూరమవుతున్నారని, మాదకద్రవ్యాల నిలువ, సరఫరా, రవాణా ప్రక్రియలో ఎవరైతే భాగస్వాములు అవుతారో వారికి కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మానుకోట శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్, జిల్లా వ్యాప్త కార్యక్రమ రూపకర్త డాక్టర్ పరికిపండ్ల అశోక్, డిఎస్పి తిరుపతిరావు, భారతి చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్ , ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యం

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**టేకులపల్లి, మే 13 (జనం సాక్షి) :** తెలంగాణ ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యమని, అందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని టేకులపల్లి మండలం ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు గ్రామంలో 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ రు. 2.46 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టుటకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క మంగళవారం శంకుస్థాపన చేశారు. మండలంలో ఇప్పటికే నాలుగు సబ్ స్టేషన్ల ద్వారా విద్యుత్ సరఫరా అందిస్తుండగా, మరింతగా మండల ప్రజలకు మెరుగైన విద్యుత్తు సరఫరాను అందించడం కోసం ముత్యాలంపాడు క్రాస్ రోడ్డులో సబ్ స్టేషన్ నిర్మాణానికి విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సబ్ స్టేషన్ ద్వారా ముత్యాలంపాడు టౌన్, ముత్యాలంపాడు ఏజిఎల్, శాంతినగర్, లక్ష్మీపురం 11 కెవి ఫీడర్లు ఏర్పాటు చేయనున్నారు. దీంతో ముత్యాలంపాడు, పాత తండా, కొత్త తండా, రాంపురం, దావూరియ తండా, ఈర్య తండా, తడికలపూడి, కోక్యా తండా,పాత తడికలపూడి లక్ష్మీపురం గ్రామాలు లబ్ధి పొందనున్నాయి. టేకులపల్లి మండలంలో ఉపముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా బేతంపూడి దర్గా నుండి మదిరాల తండా వరకు బీటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేయవలసి ఉండగా, అదేవిధంగా కోయగూడెం ఉపరితల గనిని సందర్శించాల్సి ఉండగా వాయిదా పడింది. అనంతరం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కోయగూడెంలోని స్వగృహానికి భోజన విరామానికి వెళ్లారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి హోదాలో అభివృద్ధి



పనులు శంకుస్థాపనలకు టేకులపల్లి మండలంలో మొదటిసారిగా పర్యటించగా మండల అభివృద్ధి పనులకు మరిన్ని వరాలు ఇస్తారని, మండల ప్రజలు ఎంతో ఆశతో ఎదురు చూశారు. మండల పర్యటన కేవలం ఒక సబ్ స్టేషన్ శంకుస్థాపన చేసి ఐదు నిమిషాలలో ముగించడంతో మండల ప్రజలు నిరాశకు గురయ్యారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య , జిల్లా కలెక్టర్ జితేశ్వి పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్, విద్యుత్ శాఖ అధికారులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలి



**కొండమల్లేపల్లి, మే 13 (జనంసాక్షి) :** కొండమల్లేపల్లి మండల కేంద్రం చిన్న అడిశర్లపల్లిలో ఎమ్మెల్యే బాలు నాయక్ తో కలిసి మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి. అనంతరం వారు ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు, రైస్ మిల్లులకు తరలించిన వివరాలు మద్దతు ధర చెల్లించిన వివరాలు మొదలగు అంశాలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రానికి సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. రైతులను లారీలు సమయానికి వస్తున్నాయా లేవా అని, రైస్ మిల్లర్లు సహకరిస్తున్నారా అని అడిగి వివరాలు తెలుసుకున్నారు. లారీలు ధాన్యం కొనుగోలు కేంద్రానికి సరిగా రావడం లేదని రైతులు ఎమ్మెల్యే బాలు నాయక్, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే జిల్లా కలెక్టర్ కాంట్రాక్టర్ తో మాట్లాడి రోజుకు అయిదు లారీలు ధాన్యం కేంద్రాలు పంపించాలని ఆదేశించారు. మిల్లర్స్ కూడా రైతుల ధాన్యాలను వెంటనే అన్లోడ్ చేసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విపరీతంగా ఎండలు, అకాల వర్షాలు, ఈదురు గాలులు వచ్చే ప్రమాదం ఉన్నందున కొనుగోలు కేంద్రాలలో ధాన్యం వెంటనే మిల్లులకు తరలించాలని రైతులకు ఇబ్బందులు గురి కాకుండా సంబంధిత అధికారులు చొరవ చూపాలని సూచించారు. రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. వారివెంట ఇంచార్జ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, డిసిఎస్ఓ వెంకటేష్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, డిసిఓ పత్యా నాయక్, ఆర్డిఓ రమణా రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, తహసీల్దార్ నరేందర్, డిటిసిఎస్ హనుమంతు శ్రీనివాస్ గౌడ్, ఏఓ జానకి రాములు, ఆర్ఐ శ్రీనివాస్, సీఈఓ పల్లా తిరుపతిరెడ్డి, ఏఈవోలు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయిని విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

- 680 గ్రాముల గంజాయి సీజ్



**గద్వాల్ రూరల్, మే 13 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో అనుమాన స్పదంగా తిరుగుతూ గంజాయి విక్రయించడానికి ప్రయత్నిస్తున్న యం డి బషీర్ తండ్రి మౌలాలి గద్వాల్ పట్టణం చింతల్ పేటకు చెందిన వాడిగా గుర్తించారు.అతన్ని వద్ద నుండి 680 గ్రాముల గంజాయిని స్వాధీన పరచుకున్నీ కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించిన గద్వాల్ పట్టణ ఎస్సై కళ్యాణ్ కుమార్.యం డి బషీర్ సోలాపూర్, హైదరాబాద్ దూల్పేట్ లో గుర్తు తెలియని వ్యక్తుల నుండి 2 కేజీల వరకు గంజాయిని కొనుగోలు చేసి గద్వాల పట్టణంలోని యువకులకు 10 గ్రాముల గంజాయిని 400 నుడి 500 రూపాయల వరకు గత కొన్ని నెలల నుండి విక్రయిస్తున్నట్లు ఇతను నుండి గంజాయిని కొనుగోలు చేసిన వ్యక్తులను గుర్తించి వారిపై చర్యలు తీసుకుంటామని గద్వాల్ పోలీసులు తెలియజేశారు.

## ఆకట్టుకున్న మల్ల యోధుల కుస్తీ పోటీలు



**నిజాంపేట్, మే 13 (జనం సాక్షి) :** దుర్గామాత జాతర ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన మల్లయోధుల కుస్తీ పోటీలు ఆకట్టుకున్నాయి. నిజాంపేట్ మండల కేంద్రంలో గత మూడు రోజులుగా దుర్గామాత జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నరు. మంగళవారం అమ్మవారికి పాలాభిషేకము, ప్రత్యేక అలంకరణతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన కుస్తీ పోటీకు మండలంలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలే కాకుండా మహారాష్ట్ర ,కర్ణాటక మల్ల యోధులు భారీ ఎత్తున తరలివచ్చారు. ఉత్సవాలకు హాజరైన భక్తులకు నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కుస్తీ పోటీల విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ జగదీశ్వరి చారి, సాయి రెడ్డి, లింగారెడ్డి, రాధా కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత స్థానం చేరేలా బోధన చేయాలి

- సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి, మే 13 (జనంసాక్షి) :** ప్రతి విద్యార్థి ఉన్నత స్థానం పొందేలా బోధన చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం చివ్వంల మండలం దురాజ్ పల్లిలోని స్వామి నారాయణ గురుకుల ఇంటర్నేషనల్ స్కూల్ నందు క్వాలిటీ ఎడ్యుకేషన్ పై ఉపాధ్యాయులకు జరుగుతున్న ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు నిబద్ధతతో పని చేసి ప్రతి పేద విద్యార్థి ఉన్నత స్థానం చేరుకునేలా చూడాలని అన్నారు.సమాజంలోని అసమానతలు తొలగాలంటే విద్య ముఖ్య పాత్ర పోషిస్తుందని, అట్టి విద్యను అందించే ఉపాధ్యాయులపై గురుతరమైన బాధ్యత ఉందని అన్నారు.వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రత్యేక బోధనపై ఉపాధ్యాయులకు మార్గ నిర్దేశం చేశారు. విద్యా సంవత్సరానికి గాను ప్రత్యేక ప్రణాళికలు రచించి ఆగస్టు 15లోగా ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం, గణితంలో చతుర్విధ ప్రక్రియలు వచ్చేలా చూడాలని సూచించారు.

ఈ కార్యక్రమానికి మండల రిసోర్స్ పర్సన్స్, ఇంగ్లీష్, గణితం, సాంఘిక శాస్త్రానికి సంబంధించిన పాఠశాలల సహోపాధ్యాయులు, కోదాడ, తుంగతుర్తి నియోజకవర్గ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, కోఆర్డినేటర్లు జనార్దన్, పూలమ్మ, స్వామి నారాయణ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఆర్పి రాంబాబు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన కలెక్టరేట్ భవన సముదాయ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్



**నారాయణపేట జిల్లా బ్యూరో, మే 13 (జనం సాక్షి) :** నారాయణ పేట జిల్లా కేంద్రంలోని సింగారం మలుపు దారి వద్ద రూ.56 కోట్ల వ్యయం తో నిర్మిస్తున నూతన కలెక్టరేట్ సమీకృత భవన నిర్మాణ పనులను మంగళ వారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు.భవన నిర్మాణ పనులను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.కలెక్టరేట్ భవన నిర్మాణ పనులలో వేగం పెంచాలన్నారు.కలెక్టరేట్ భవన నిర్మాణ మ్యాప్ ను చూశారు.మ్యాప్ ప్రకారం ఇప్పటి వరకు ఏ పనులు ఏ ఏ దశల్లో కొనసాగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఏది ఏమైనా మరో 6 నెలలలోపు కలెక్టరేట్ పనులు పూర్తి కావాలని ఆమె అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ ఈ రాజేందర్, డీ ఈ రాములు, ఏఈ లు, టెక్నికల్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

# నర్వ యాస్పిరేషన్ బ్లాక్‌పై సమీక్షించిన జిల్లా కలెక్టర్



**నారాయణపేట జిల్లా బ్యూరో, మే 14 (జనం సాక్షి) :** యాస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ నర్వ మండలం పై జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో సంబంధిత అధికారులతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆమె నర్వ బ్లాక్‌లో పోషకాహారం, ఆరోగ్యం, విద్య రంగంలో జోక్యం ద్వారా కీలక పనితీరు సూచికల సంతృప్తీకరణ కోసం కార్యాచరణ ప్రణాళిక/ప్రాజెక్ట్ ప్రతిపాదన తయారీ ఎంత వరకు వచ్చిందని అడిగారు. ప్రతి రంగంలో ఫలితాల ఆధారిత మరియు అత్యంత అవసరమైన ప్రతిపాదనను సమర్పించాలని కలెక్టర్ కోరగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్ స్పందిస్తూ.. ప్రతి రంగానికి బడ్జెట్ కేటాయింపు గురించిన వివరాలను వెల్లడించారు.ఇతర జిల్లా ప్రతిపాదన సమర్పణల ఆధారంగా, ఒక ప్రధాన బడ్జెట్ ఒక ప్రధాన రంగానికి కేటాయించడం జరిగిందని, మిగిలిన బడ్జెట్ ఇతర రంగాలకు కేటాయించడం జరుగుతుందని వివరించారు. అదనపు కలెక్టర్ సూచనల మేరకు అంగన్‌వాడీ కేంద్రాల పునరుద్ధరణ, నిర్మాణం కోసం పోషకాహార రంగానికి దాదాపు రూ.1 కోటి నిధుల మేజర్ బడ్జెట్ మరియు మిగిలిన బడ్జెట్ ను,15 నుండి 20 లక్షల మేజర్ బడ్జెట్ ను ఆరోగ్య విద్య రంగానికి కేటాయించాలనే ప్రతిపాదనను కలెక్టర్ కు తెలిపారు. విద్యా రంగంలో, పాఠశాలలో బాలికల మరుగుదొడ్ల నిర్మాణం, కేజీబీవీలో మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని ఆయన చెప్పారు. అలాగే ఆరోగ్య రంగంలో, వైద్య పరికరాల సేకరణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు.ఈ సమీక్ష లో డిఆర్డిఓ మొగులప్ప, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మోహన్, జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, వైద్యశాఖ అధికారి బిక్షపతి, నర్వ ఆస్పిరేషన్ బ్లాక్ ఇంచార్జీ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మిల్లర్ వడ్లు దించుకోవాలి

- రైస్ మిల్లర్లతో జిల్లా కలెక్టర్ సమావేశం



**దేవరకొండ, మే 13 (జనం సాక్షి) :** ప్రతి ఒక్క రైస్ మిల్లర్ కొనుగోలు సెంటర్ల నుంచి వచ్చిన వడ్లను దిగుమతి చేసుకోవాలని నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఆర్టీవో కార్యాలయంలో జిల్లా అధికారులు రైస్ మిల్లర్ యజమానులతో కలిసి ధాన్యం కొనుగోలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మరియు ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రైతులకు ఇబ్బంది కలుగకుండా ధాన్యం దిగుమతి చేసుకోవాలని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రంలో వచ్చిన ధాన్యము వెంటనే లారీల కొలత లేకుండా దిగుమతి చేసుకోవాలని తెలిపారు.మిల్లర్లు కూడా సానుకూలంగా స్పందించి వెంటనే దిగుమతి చేసుకుంటామని హామీ ఇచ్చారు. నియోజకవర్గం లో పండిన ప్రతి గింజపూ ధాన్యమును దేవరకొండ నియోజకవర్గం లోని మిల్లర్లు దిచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అమిత్ నారాయణ, డి సి ఎస్ ఓ వెంకటేష్, డి ఎం హరీష్, ఆర్డీవో రమణారెడ్డి, డిసిఒ పాత్య నాయక్, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య సొసైటీకి 10 లక్షరూపాయాలు ఇవ్వాలి



**శంషాబాద్, మే 13 (జనంసాక్షి) :** తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు నీరటి మల్లేష్, మత్స్యకార మహిళా ఆర్గనైజింగ్ కమిటీ కో కన్వీనర్ నీరటి అనురాధ, శంషాబాద్ మండలంలోని నర్కుడ గ్రామంలో మత్స్య కారుల మహిళల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈ సమావేశానికి (టీఎంకేఎం కేఎస్) రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు నీరటి మల్లేష్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ముందుగా మే 15న జరిగే మత్స్యకారుల మహా ధర్నా కరపత్రాలను విడుదల చేశారు. మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలన్నారు. మత్స్య మిత్ర మహిళా గ్రూపులను పునరుద్ధరించాలి. ప్రతీ మత్స్య మహిళా సొసైటికి 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయని అందజేయాలని డిమాండ్ చేశారు. మత్స్యకారులకు 50 ఎండ్లు నిండిన మత్స్యకారులకు వృద్యాప పింఛన్లు ఇవ్వాలని, ఎన్సీడీసీ ఎన్ఎఫ్ డీబి, స్కీమ్ నజ కొనసాగించి 90శాతం సబ్సిడితో రుణాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నీరటి అనురాధ, జ్యోతి, మాధవి, సవిత ,స్వప్న, లతిక, రజిత ,లత ,సుష్మ, సరస్వతి, లక్ష్మి, నాగమణి, ఈశ్వరమ్మ, విజయలక్ష్మి, మమత తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలి

- మిల్లర్లు వెంటనే ధాన్యంను దిగుమతి చేసుకోవాలి
- సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు

**సూర్యాపేట ప్రతినిధి, మే 13 (జనంసాక్షి) :** ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు నిర్వాహకులకు సూచించారు.మంగళవారం సూర్యాపేట మండలంలోని బాలెంల-2 ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలెంల-2 కొనుగోలు కేంద్రం నుండి ఇప్పటివరకు 12626.40 క్వింటాళ్ళ ధాన్యం తరలించడం జరిగిందని తెలిపారు.రైతులు తాలు లేకుండా శుభ్రమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకి తీసుకురావాలని అన్నారు. తేమ శాతం 17 రాగానే సీరియల్ ప్రకారం కాంటా వేసి మిల్లులకు తరలించాలని నిర్వాహకులనకు సూచించారు.ఆకస్మిక వర్షాలు పడుతున్నందున వడ్లు తడవకుండా టార్పాలిన్ పట్టాలు అందుబాటులో ఉంచాలని అన్నారు.అనంతరం బాలెంలలోని వజ్ర రైస్ ఇండస్ట్రీస్ ని సందర్శించారు.ఈ సందర్భంగా



అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దాన్యం పెండింగ్ పెట్టకుండా వెంటనే దిగుమతి చేసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సెంటర్ ఇంచార్జ్ పుష్పలత, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# లంకెబిందెల ఆశ చూయించి 3 లక్షలు కాజేసిన కేటుగాళ్లు

**మేళ్లచెరువు, మే 13 (జనంసాక్షి) :** తమ దగ్గర బంగారం ఉందని, తక్కువ రేటుకు విక్రయిస్తామని నమ్మబలికి ఓ వ్యక్తి నుండి మూడు లక్షలు కాజేసిన ఘటన మేళ్లచెరువులో జరిగింది. ఆంధ్ర ప్రదేశ్ లోని హిందూపురం ప్రాంతానికి చెందిన కొందరు వ్యక్తులు గత 15 రోజులుగా మేళ్లచెరువులో కొన్ని రకాల పక్షులను పట్టి గ్రామస్తులకు విక్రయించే వారు. ఈ సందర్భంలో గ్రామస్తులైన కొందరితో సన్నిహితం పెంచుకొని వారి ఫోన్ నెంబర్లను సేకరించారు అనంతరం వారి స్వస్థలమైన హిందూపురం కు వెళ్లి మేళ్లచెరువుకు చెందిన చింతరెడ్డి రామిరెడ్డికి ఫోన్ చేసి తమకు బంగారం దొరికిందని దానిని మీకు తక్కువ రేటుకే ఇస్తామని చెప్పడంతో ఆ మాటలు విన్న రామిరెడ్డి హిందూపురం వెళ్లాడు. అక్కడ ఆ వ్యక్తులు కొంత బంగారం చూపించి బంగారు నాణ్యతను పరీక్షించుకోమని రామిరెడ్డికి చెప్పగా అతను మేళచెరువులో బంగారం చూపించి అది నిజమైనదిగా తేలడంతో వారిని నమ్మాడు. దీంతో వారు మళ్ళీ ఫోన్ చేసి తమ దగ్గర ఇంకొంత బంగారం ఉందని మూడు లక్షలు తీసుకురావాల్సిందిగా చెప్పారు.3 లక్షలు తీసుకువెళ్లి వారికి ఇచ్చి వారిచ్చిన బంగారాన్ని మేళ్లచెరువు తీసుకువచ్చి పరీక్షించగా అది నకిలీ



అని తేలడంతో నిర్ఘాంత పోయాడు. ఈ విషయాన్ని ఎవరికి చెప్పాలో తెలియక సతమతమవుతూ మంగళవారం మేళ్లచెరువు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పరిశీలిస్తున్నామని ఎస్ఐ పరమేష్ తెలిపారు.

# విపణి

## స్విగ్గీ, పేటీఎం షేర్లు డౌన్..

ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ స్విగ్గీ షేర్లు మంగళవారం క్షీణించాయి. ఆరు నెలల లాకిన్ పీరియడ్ నేటితో ముగిసిన నేపథ్యంలో ఇవి ఒత్తిడికి గురయ్యాయి.దీంతో స్విగ్గీ షేర్లు ఇంట్రాడేలో ఏకంగా 7శాతం క్షీణించాయి. మార్కెట్ ప్రారంభంలోనే స్విగ్గీ షేర్లు 5 శాతం నష్టంతో రూ.305 వద్ద ప్రారంభమయ్యాయి. లిస్టింగ్ తర్వాత నమోదైన రూ.617 మార్క్ నుంచి స్విగ్గీ క్రమంగా పతనవుతోంది. ప్రస్తుతం పోస్ట్ లిస్టింగ్ గరిష్ఠ స్థాయి నుంచి సగానికి పైగా కుంగింది. ఉదయం 10:20 గంటల సమయంలో స్విగ్గీ షేర్లు 5.40 శాతం నష్టంతో రూ.303 వద్ద ట్రేడవుతున్నాయి. ప్రముఖ ఫిన్‌టెక్ కంపెనీ 'పేటీఎం' మాతృ సంస్థ 'వన్ 97 కమ్యూనికేషన్స్' షేర్లు నేడు నష్టాల్లోకి జారుకున్నాయి. ఇంట్రాడేలో ఏకంగా 5 శాతానికి పైగా షేర్లు కుంగాయి. పేటీఎం బ్రాండ్‌పై సేవలందించే వన్97 కమ్యూనికేషన్స్‌లో 4% వాటాను రూ.2,066 కోట్లకు ఆర్థిక సేవల సంస్థ యాంట్ గ్రూప్ విక్రయించనుందని వార్తలు వచ్చిన నేపథ్యంలో షేర్లపై ఒత్తిడి పెరిగింది. బీఎస్ఈ, ఎన్ఎస్ఈల్లో బ్లాక్ డీల్ ద్వారా షేర్లను విక్రయించనుందని తెలుస్తోంది. దీని ఫ్లోర్ ప్రైజ్ రూ.809.75గా నిర్ణయించినట్లు సమాచారం.

## నిన్న లాభాలు.. నేడు నష్టాలు

- లాభాల ఆనందం ఒక్కరోజే..
- భారీ నష్టాల్లో ముగిసిన సూచీలు



**ముంబయి:** భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందంతో నిన్న దూసుకెళ్లిన మన సూచీలు.. నేడు భారీ నష్టాలు చవిచూశాయి. మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడం ఇందుకు కారణం.ముఖ్యంగా అధిక వెయిటేజీ కలిగిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఇన్ఫోసిస్, రిలయన్స్ వంటి షేర్లలో అమ్మకాలు సూచీలను పడేశాయి. సెన్సెక్స్ ఇంట్రాడేలో 1300 పాయింట్ల మేర నష్టపోగా.. నిఫ్టీ 24,600 స్థాయి దిగువకు చేరింది. సెన్సెక్స్ 82,249.60 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,429.90) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 81,043.69 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 1281.68 పాయింట్ల నష్టంతో 81,148.22 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 346.35 పాయింట్ల నష్టంతో 24,578.35 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.33గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో సన్‌ఫార్మా, అదానీ పోర్ట్స్, బజాజ్ ఫైనాన్స్, ఎస్‌బీఐ, టెక్ మహీంద్రా షేర్లు మాత్రమే లాభాల్లో ముగిశాయి. మిగిలిన షేర్లు నష్టాలు చవిచూశాయి. ఇన్ఫోసిస్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎటర్నల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టీసీఎస్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి.

### కారణాలు ఇవే..

నాలుగేళ్లలో ఎన్నడూ లేని రీతిలో నిన్న సెన్సెక్స్, నిఫ్టీ దూసుకెళ్లాయి. కానీ, ఎఫ్ఐఐ, డీఐఐలు కలిపి కొనుగోలు చేసింది రూ.2694 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లు మాత్రమే. రిటైల్, హెచ్ఎన్ఐల కొనుగోళ్లు జరిపారు. ఈ నేపథ్యంలో నేడు గరిష్ఠాల వద్ద ప్రాఫిట్ బుకింగ్ కనిపించింది.అమెరికా-చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడంతో అంతర్జాతీయంగా పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. కానీ మన మార్కెట్‌కు నెగిటివ్‌గా మారింది. ఆ రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగితే భారత్‌కు పరోక్షంగా లాభమన్న అంచనాలు ఇన్నాళ్లు ఉన్నాయి. తాజా పరిణామాలు కొంతమేర దాన్ని నీరుగార్చాయి.భౌగోళిక ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో క్రూడాయిల్ ధరలు మళ్లీ క్రమంగా పెరుగుతున్నాయి. బ్రెంట్ క్రూడ్ 65 డాలర్ల స్థాయి వద్ద ట్రేడవుతోంది.చమురు దిగుమతులపై ఆధారపడే మన దేశానికి ఇది ప్రతికూల అంశం కావడం కూడా సూచీల నష్టాలకు మరో కారణమని విశ్లేషకులు పేర్కొంటున్నారు.ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ, ఇన్ఫోసిస్, రిలయన్స్, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్ కలిసి సెన్సెక్స్ దాదాపు 700 పాయింట్లు క్షీణించడంలో భూమిక పోషించాయి. ఐటీ స్టాక్స్‌లోనూ లాభాల స్వీకరణతో టీసీఎస్, ఇన్ఫోసిస్ షేర్లు నష్టాల్లో ముగిశాయి.

## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 5.00 | ₹ 5.02 |

## బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| ₹ 88,550 | ₹ 96,600 |
|---|---|
| (22 క్యారెట్లు) | (24 క్యారెట్లు) |

## వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 1,09,000

## శాంసంగ్ స్లిమ్మెస్ట్ ఫోన్ గెలాక్సీ ఎస్25 ఎడ్జ్ వచ్చేసింది

టెక్ ప్రియులు ఎంతగానో ఎదురుచూస్తున్న స్లిమ్మెస్ట్ ఫోన్‌ను శాంసంగ్ లాంచ్ చేసింది. ఇప్పటికే ఎస్25 సిరీస్‌లో పలు ఫోన్లను లాంచ్ చేసిన శాంసంగ్ తాజాగా మరో కొత్త మొబైల్‌ను తీసుకొచ్చింది.గెలాక్సీ ఎస్25 ఎడ్జ్ పేరిట గ్లోబల్‌గా ఈ ఫోన్‌ను విడుదల చేసింది. అత్యంత నాజూకైన ఫోన్‌ను అదిరిపోయే ఫీచర్లతో యూజర్లకు పరిచయం చేసింది. 200 ఎంపీ కెమెరా, కేవలం 5.8 మిల్లీమీటర్ల మందంతో ఈ ఫోన్‌ను తీసుకురావడం విశేషం. గెలాక్సీ ఎస్25 ఎడ్జ్ స్మార్ట్‌ఫోన్.. 6.7 అంగుళాల క్వాడ్ హెచ్‌డీం ఇన్ఫినిటీ-%ా% డైనమిక్ అమోలెడ్ 2ఎక్స్ స్క్రీన్‌తో తీసుకొచ్చారు. 120%ఎ‌ఓ% రిఫ్రెష్ రేటు కలిగి ఉంది. కార్నింగ్ గ్లాస్ గొరిల్లా సిరామిక్ 2 ప్రొటెక్షన్‌తో వస్తోంది. %ఞా%68 రేటింగ్ ఉంది. స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ ప్రాసెసర్‌తో వస్తోంది. ఆండ్రాయిడ్ 15 ఆధారిత వన్‌యూఐ 7తో పనిచేస్తుంది. ఇక కెమెరా ఫీచర్ల విషయానికొస్తే.. ఇందులో 200 ఎంపీ ప్రధాన కెమెరా, 12 ఎంపీ అల్ట్రా వైడ్ యాంగిల్ కెమెరా ఇచ్చారు. సెల్ఫీ కోసం ముందువైపు 12 ఎంపీ కెమెరా అమర్చారు. 3,900%పొూ్హ% బ్యాటరీతో తీసుకొచ్చిన మొబైల్ 25%ఔ% వైర్డ్ ఛార్జర్‌కు సపోర్ట్ చేస్తుంది.శాంసంగ్ కొత్త మొబైల్‌ని కేవలం రెండు వేరియంట్లలో అందుబాటులోకి తీసుకొచ్చింది. 12జీబీం 256జీబీ స్టోరేజీతో కూడిన బేస్ వేరియంట్ ధరను రూ.1,09,999గా కంపెనీ నిర్ణయించింది. 12ం512జీబీ వేరియంట్‌ను కూడా లాంచ్ చేసింది. కొద్ది రోజుల పాటు 256 జీబీ వేరియంట్ ధరకే 512జీబీ వేరియంట్‌ను విక్రయిస్తామని కంపెనీ తెలిపింది. టైటానియం ఐసీబ్లూ, టైటానియమ్ జెట్ బ్లాక్, టైటానియమ్ సిల్వర్ రంగుల్లో లభిస్తుంది. వైఫై7, బ్లూటూత్ 5.4, యూఎస్‌బీ టైప్-సీ పోర్ట్ వంటి కనెక్టివిటీ ఫీచర్లు ఉన్నాయి. మే 13 నుంచి ప్రీ ఆర్డర్లు ప్రారంభం కానున్నాయి.

## ప్రైమ్ వీడియోలో ఇక యాడ్స్..

- వద్దనుకుంటే అదనంగా చెల్లించాల్సిందే!

ప్రముఖ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియో యూజర్లకు అలర్ట్. ప్రైమ్ వీడియోలో ఇకపై యాడ్స్ దర్శనం ఇవ్వనున్నాయి.వచ్చే నెల నుంచి సినిమాలు, షోల మధ్యలో ప్రకటనలు కనిపించనున్నాయి. ప్రకటనల్లేని వీడియో స్ట్రీమింగ్ సేవలు పొందాలంటే అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. ఈ మేరకు యూజర్లకు ఇ-మెయిల్స్ పంపిస్తోంది.అమెజాన్ ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్ తీసుకున్న వారికి ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ మధ్యలో ప్రస్తుతం ఎలాంటి యాడ్స్ కనిపించడం లేదు. జూన్ 17 నుంచి మాత్రం పరిమితి సంఖ్యలో యాడ్స్ దర్శనం ఇవ్వనున్నాయి. మెరుగైన కంటెంట్‌ను అందించడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అమెజాన్ యూజర్లకు పంపిన మెయిల్స్‌లో పేర్కొంది. సంప్రదాయ టీవీ ఛానెళ్లు, ఇతర మాధ్యమాల మాదిరిగా కాకుండా 'అర్థవంతమైన' యాడ్స్ మాత్రమే ప్రదర్శిస్తామని తెలిపింది. ప్రస్తుత ప్రైమ్ మెంబర్ షిప్ ధరలో ఎలాంటి మార్పులూ చేయడం లేదని పేర్కొంది.యాడ్ ఫ్రీ ఎక్స్‌పీరియన్స్ కోరుకునే వారి కోసం కొత్తగా రెండు ప్లాన్లను అందుబాటులోకి తెచ్చింది. ప్రస్తుత ప్రైమ్ మెంబర్‌షిప్ ఉన్నవారు నెలవారీ రూ.129, ఏడాదికి రూ.699 చొప్పున యాడ్-ఆన్ ప్లాన్స్ తీసుకుంటే ఎలాంటి ప్రకటనలూ కనిపించవని తెలిపింది. జూన్ 17 నుంచి ఈ ప్యాక్స్ అందుబాటులోకి రానున్నాయని పేర్కొంది. గతంలో ఆస్ట్రేలియా, కెనడా, మెక్సికో, యూకే, యూఎస్ వంటి దేశాలకే పరిమితమైన యాడ్స్‌ను తాజాగా భారత్‌కూ తీసుకొచ్చింది. ప్రైమ్-లైట్ ప్లాన్ తీసుకున్న వారికి ఇప్పటికే యాడ్స్ వస్తున్నాయి.

## తిరస్కరించిన అధిక పింఛను దరఖాస్తుల పునఃపరిశీలన: ఈపీఎఫ్‌వో

హైదరాబాద్: తిరస్కరణకు గురైన ఈపీఎఫ్‌వో అధిక పింఛను దరఖాస్తుల్ని మరోసారి పరిశీలించేందుకు ఈపీఎఫ్‌వో బోర్డు అవకాశమిచ్చింది. భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) ప్రయత్నాల కారణంగా తిరస్కరించిన దరఖాస్తుల్ని మరోసారి ప్రాసెస్ చేసేందుకు బోర్డు అంగీకరించిందని, ఈ మేరకు జోనల్, ప్రాంతీయ కార్యాలయాలకు ఆదేశాలు జారీ అయ్యాయని బోర్డు సీబీటీ సభ్యుడు సుంకరి మల్లేశం తెలిపారు.సరైన పత్రాలు లేవని, సకాలంలో ఇవ్వలేదన్న కారణాలతో భారీ సంఖ్యలో అధిక పింఛను దరఖాస్తులను ఈపీఎఫ్‌వో తిరస్కరించింది. తెలంగాణలోనూ ప్రైవేటు, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు, పింఛనుదారులవి తిరస్కరించడంతో తీవ్ర ఆందోళనకు గురయ్యారు.

## మోటో ఫోల్డబుల్ ఫోన్

ధర రూ. లక్ష




ప్రముఖ మొబైల్ ఫోన్ల తయారీ సంస్థ మోటోరొలా కొత్త ఫోల్డబుల్ ఫోన్‌ను దేశీయ మార్కెట్లోకి తీసుకొచ్చింది. ఇప్పటికే మడత ఫోన్లలో సత్తా చాటుతున్న సంస్థ తాజా స్మార్ట్‌ఫోన్ లాంచ్‌తో తన పోర్ట్‌ఫోలియోను విస్తరిస్తోంది. మోటోరొలా రేజర్ 60 అల్ట్రా పేరిట లాంచ్ చేసింది.మోటోరొలా రేజర్ 60 అల్ట్రా.. 7 అంగుళాల ఎల్‌టీపీఓ డిస్‌ప్లేతో వస్తోంది. 165%ఎ‌ఓ% రిఫ్రెష్ రేటు, 4,000 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ కలిగిఉంటుంది. ఔటర్ డిస్‌ప్లే 4 అంగుళాల ఎల్‌టీపీఓ, 3,000 నిట్స్ పీక్ బ్రైట్‌నె స్‌తో వస్తోంది. కార్నింగ్ గొరిల్లా గ్లాస్ సిరామిక్ ప్రొటెక్షన్‌తో తీసుకొ చ్చారు. స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ ప్రాసెసర్ కలిగిఉంటుంది. ఆం డ్రాయిడ్ 15 ఆధా రిత హల్లో యూఐతో పనిచే స్తుంది. మూడే ళ్లపాటు ఓఎస్, నా లుగేళ్ల పాటు సెక్యూ రిటీ అప్‌డేట్లు అందిస్తున్నట్లు కంపెనీ వెల్లడించింది. మోటో ఏఐ 2.0 ఫీచర్లతో తీసుకొస్తున్నారు.ఫోల్డబుల్ ఫోన్ కెమెరా ఫీచర్ల విషయానికొస్తే.. ఇందులో 50 ఎంపీ ప్రధాన కెమెరా, 50ఎంపీ అల్ట్రా వైడ్ షూటర్‌తో వస్తోంది. సెల్ఫీ కోసం ముందువైపు 50ఎంపీ సెల్ఫీ కెమెరా అమర్చారు. ఫేస్ అన్‌లాక్ ఫీచర్, సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సదుపాయాలు ఉన్నాయి. %ఞా%48 రేటింగ్‌తో తీసుకొచ్చారు. బ్లూటూత్ 5.4, యూఎస్‌బీ టైప్-సీ పోర్ట్ వంటి కనెక్టివిటీ ఫీచర్లు ఉన్నాయి. 4,700% బ్యాటరీతో తీసుకొచ్చారు. 68%ఔ% వైర్డ్ టర్బోపవర్, 30%ఔ% వైర్‌లెస్, 5 రివర్స్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది.రేజర్ 60 అల్ట్రా 16జీబీం 512జీబీ వేరియంట్ ధర రూ.99,999గా కంపెనీ నిర్ణయించింది. ఎంపిక చేసిన బ్యాంక్ కార్డుల ద్వారా కొనుగోలు చేస్తే రూ.10వేలు ఇన్‌స్టంట్ డిస్కౌంట్ అందిస్తోంది. అంటే రూ.89,999కే కొనుగోలు చేయొచ్చన్నమాట. అర్హులైన వారికి 12 నెలల పాటు నో- కాస్ట్ ఈఎంఐ సదుపాయం అందించనుంది. మౌంటైన్ ట్రయల్, రియో రెడ్, స్కారాబ్ రంగుల్లో లభిస్తుంది. కంపెనీ అధికారిక వెబ్‌సైట్, రిలయన్స్ డిజిటల్, అమెజాన్ వెబ్‌సైట్లతో పాటు రిటైల్ దుకాణాల ద్వారా కొనుగోలు చేయొచ్చు. మే 21 నుంచి విక్రయాలు ప్రారంభం కానున్నాయి.

## ఇస్తానంటే.. వద్దంటానా..!



- 'ఎగిరే ప్యాలెస్' కోసం ట్రంప్ కక్కుర్తి
- అమెరికా అధ్యక్షుడికి ఖతార్ 'ఎయిర్ ఫోర్స్ వన్' గిఫ్ట్?
- రూ.3,400 కోట్ల లగ్జరీ విమానం

జనానికి 'ఫ్రీ' అనే పదం వినపడినంత సొంపుగా మరొకటి చెవులకు సోకదు.ఫ్రీ అంటే ఫినైల్ తాగేవాడుంటాడని ప్రతీతి. 'ఉచితం' దేశాధ్యక్షులకూ బహు ప్రీతి. ఈ ఉచితం... 'ఉచితమా'? సముచితమా? కాదా? అని ఆలోచించరు. అమెరికా అధ్యక్షుడూ ఇందుకు మినహాయింపు కాదు. 'ఉచిత' ఎయిర్ ఫోర్స్ వన్. ఖతారోడు ఫ్రీగా జంబోజెట్ ఇస్తాట్ట. అది సూపర్ లగ్జరీ 'బోయింగ్ 747-8' విమానం. 'ప్యాలెస్ ఇన్ ద స్కై' అంటున్నారు. 'ఆకాశంలో ఎగిరే హర్మ్యం'గా అభివర్ణిస్తున్నారు. ప్రైవేటు బెడ్రూం సూట్, బోర్డు రూమ్స్, పాలరా యితో అలంకరించిన స్నానాలగదులు, గ్రాండ్ స్టెయిర్కేస్ వంటి ఫీచర్స్ అందులో ఆ విమానాన్ని ఖతార్ ఇస్తే ట్రంప్ తీసుకోవడమేనా? ఎవడో విసిరే బిస్కట్ కోసం అగ్రరాజ్యం అంతగా కక్కుర్తిపడుతోందా? అమెరికా అంతర్జాతీయ పేరు ప్రతిష్ఠలు కేవలం 'విమానాల సేకరణ' స్థాయికి దిగజారిందా? ఖతార్ రాజకుటుంబం ఇచ్చే బహుమతిని అమెరికా అధ్యక్షుడు పుచ్చుకోవడం అనైతికం, చట్ట విరుద్ధం అంటున్నారు విమర్శకులు. పైగా భద్రత పరంగా కూడా ప్రమాదకరమని విశ్లేషిస్తున్నారు. సొంత పార్టీ రిపబ్లికన్ల నుంచే వ్యతిరేకత వస్తోంది. ఆ విమానం ధర 400 మిలియన్ డాలర్లు. అంటే రూ.3,400 కోట్లు. అయితే ఖతార్ గిఫ్టుగా ఇచ్చే విమానంలో తాను తిరగబోనని చెబుతున్నారు ట్రంప్. గతంలో అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్ వాడిన బోయింగ్ 707 విమానాన్ని సేవల నుంచి తప్పించి మ్యూజియంలో ఓ వస్తువుగా ప్రదర్శనకు పెట్టినట్టే... తన పదవీకాలం ముగిశాక భవిష్యత్తులో 'ప్రెసిడెంట్ లైబ్రరీ'కి ఆ విమానాన్ని దానంగా ఇస్తామని అంటున్నారు ట్రంప్. అధ్యక్షుడిగా తన పదవీకాలం పూర్తవగానే అది ప్రెసిడెంట్ లైబ్రరీకి వెళ్లిపోతుందని ఆయన వివరించారు. ఇక అమెరికా అధ్యక్షుడు ప్రయాణించే 'ఎయిర్ ఫోర్స్ వన్' విషయానికొస్తే.. అవి రెండు విమానాలు. దాదాపు 40 ఏళ్లుగా వాటిని అమెరికా వినియోగిస్తోంది. భద్రతపరంగా అవి మేలైనవి. కమ్యూనికేషన్ సామర్థ్యాలు, క్షిపణి దాడుల నుంచి కాచుకోవడం, గాల్లోనే ఇంధనం నింపుకోవడం వంటి ఫీచర్స్ వాటి సొంతం. అయితే ఆ పాత, డొక్కు విమానాలు అధ్యక్షుడికి నచ్చడం లేదు. వాటిని మార్చాలని ట్రంప్ ఉత్సాహపడుతున్నారు. బోయింగ్ కూడా అదే పనిలో నిమగ్నమైంది. రష్యాకు చెందిన ఓ విమానయాన సంస్థ కోసం బోయింగ్ గతంలో 747 విమానాలు తయారుచేసింది.బోయింగ్ నుంచి విమానాలు కొంటామన్న రష్యన్ విమానయాన సంస్థ ప్రస్తుతం ఉనికిలో లేదు. దీంతో ఆ 747 విమానాలకు బోయింగ్ మార్పుచేర్పులు చేస్తూ అదనపు సొబగులు అద్దుతోంది. కీలక సబ్ కాంట్రాక్టర్ దివాలా తీయడం, అర్హత గల సిబ్బంది కొరత కారణాల నేపథ్యంలో సుమారు దశాబ్ద కాలంగా కొనసాగుతున్న ఈ '747 విమానాల మేకప్ తతంగం' ఇంకొన్నాళ్లు పట్టేట్టుంది. ట్రంప్ ప్రస్తుత రెండో టర్మ్ ముగిసేలోపు ఆ విమానాలు సిద్ధమయ్యేట్టు లేవు. దీంతో దేశాధ్యక్షుడిలో అసహనం పెరిగిపోతోంది. కొందరు అరబ్ నేతలు 'ఎయిర్ ఫోర్స్ వన్' కంటే మెరుగైన విమానాల్లో ప్రయాణిస్తున్నారంటూ ట్రంప్ ఆత్మన్యూనతకు లోనవుతున్నారు. మధ్యప్రాచ్యంలో ఖతార్ గడ్డపై అమెరికాకు అతి పెద్ద సైనిక స్థావరం ఉంది.ప్రస్తుతం ట్రంప్ అటువైపే పర్యటనకు బయల్దేరారు. మే 13-16 తేదీల్లో ఆయన సౌదీ అరేబియా, ఖతార్, యూఏఈల్లో పర్యటిస్తారు. కొసమెరుపు- 'కాంగ్రెస్ (చట్టసభలు) అనుమతి లేకుండా ఫెడరల్ అధికారులు విదేశీ ప్రభుత్వాల నుంచి విలువైన వస్తువులు, లాభాలు/ప్రయోజనాలు పొందరాదు' అని అమెరికా రాజ్యాంగం స్పష్టీకరిస్తోంది. మరి 'ఖతార్ గిఫ్ట్' అంశంలో ట్రంప్ ఏం చేస్తారో! అధ్యక్షుడైనా చట్టానికి అతీతం కాదు. విమానాన్ని అమెరికా అధ్యక్షుడికి బహుమతిగా ఇవ్వజూపడం వెనుక ఖతార్ ప్రయోజనాలు ఏం దాగున్నాయో!



## పాక్‌తో సరిహద్దు ఉన్న నగరాలకు పలు విమానాలు రద్దు

కాల్పుల విరమణ ఒప్పందం జరిగినప్పటికీ పాకిస్థాన్ ఇంకా దాడులకు యత్నిస్తున్నట్లే కన్పిస్తోంది. సరిహద్దు ప్రాంతాల్లో సోమవారం రాత్రి మళ్లీ డ్రోన్లు కనిపించినట్లు కథనాలు వచ్చాయి.దీంతో అక్కడి ప్రజలు మరోసారి భయాందోళనకు గురవుతున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో దేశీయ విమానయాన సంస్థలు అప్రమత్తమయ్యాయి. పాక్‌తో సరిహద్దు పంచుకుంటున్న నగరాలకు పలు విమాన సర్వీసులను రద్దు చేస్తున్నట్లు ఎయిర్‌ఇండియా, ఇండిగో ప్రకటించాయి. "తాజా పరిణామాలు, ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని జమ్మూ, లేహ్, జోధ్‌పుర్, అమృత్‌సర్, భుజ్, జామ్‌నగర్, చండీగఢ్, రాజ్‌కోట్ నగరాలకు మంగళవారం (మే 13) విమాన రాకపోకలు నిలిపివేస్తున్నాం. పరిస్థితులను నిశితంగా గమనిస్తున్నాం. అప్‌డేట్‌లను ఎప్పటికప్పుడు ప్రకటిస్తాం" అని ఎయిర్ ఇండియా తమ ప్రకటనలో వెల్లడించింది. అటు ఇండిగో కూడా ఇదే విధమైన ప్రకటన చేసింది. "ప్రయాణికుల భద్రతే మాకు అత్యంత ప్రాధాన్యం. దీని వల్ల మీ ప్రయాణ ప్రణాళికలకు అంతరాయం ఏర్పడినప్పటికీ రద్దు చేయక తప్పట్లేదు. ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణ చెబుతున్నాం" అని కంపెనీ పేర్కొంది. శ్రీనగర్, లేహ్, రాజ్‌కోట్, చండీగఢ్, జమ్మూ, అమృత్‌సర్ ప్రాంతాలకు ఇండిగో విమాన సర్వీసులను నిలిపివేసింది.వాస్తవానికి సరిహద్దు ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు కాస్త సద్దుమణిగినట్లు అనిపించడంతో సోమవారం నుంచి 32 ఎయిర్‌పోర్టులను తిరిగి అందుబాటులోకి తెచ్చిన సంగతి తెలిసిందే. దీంతో విమాన సేవలను పునరుద్ధరించేందుకు ఎయిర్‌లైన్లు కూడా సిద్ధమయ్యాయి. అయితే, జమ్మూకశ్మీర్‌లోని సాంబా సెక్టార్‌లో సోమవారం రాత్రి డ్రోన్ల కదలికలు కన్పించాయి. అటు పంజాబ్‌లోని జలంధర్‌లో ఓ నిఘా డ్రోన్‌ను కూల్చివేసినట్లు సైనిక బలగాలు ప్రకటించాయి. కలవరపడాల్సిందేమీ లేదని, పరిస్థితి పూర్తి నియంత్రణలోనే ఉందని వెల్లడించాయి. ఈ పరిణామాల నేపథ్యంలో దిల్లీ నుంచి అమృత్‌సర్‌కు వెళ్లాల్సిన ఇండిగో విమానాన్ని కొంతదూరం వెళ్లాక తిరిగి వెనక్కి మళ్లించారు. అనంతరం విమాన సర్వీసులు నిలిపివేస్తున్నట్లు ఇండిగో ప్రకటించింది. ఎయిర్‌ఇండియా కూడా ఇదే నిర్ణయాన్ని వెల్లడించింది.

## లుంగీలోనే దేశం దాటేసిన బంగ్లాదేశ్ మాజీ ప్రధాని

బంగ్లాదేశ్ మాజీ అధ్యక్షుడు 'మహమ్మద్ అబ్దుల్ హమీద్' లుంగీలోనే..ఈ రోజు తెల్లవారుజామున 3 గంటలకు ఢాకా అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి థాయ్ ఎయిర్‌వేస్ విమానం ఎక్కి దేశం విడిచి వెళ్లినట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో ప్రభుత్వం దర్యాప్తు చేయ డం మొదలుపెట్టింది.అబ్దుల్ హమీద్ బంగ్లాదేశ్ అధ్యక్షుడిగా రెండు పర్యా యాలు పనిచేశారు. 2024లో జరిగిన ఆందోళన కాలంలో పదవీచ్యుత ప్రధాన మంత్రి షేక్ హసీనా.. ఆమె సహాయకులపై నమోదైన ఒక హత్య కేసులో ఆయన కూడా సహ నిందితుడు ఉన్నట్లు సమాచారం.

## కొనసాగుతున్న మిలిటెంట్ల వేట

**శ్రీనగర్(జనంసాక్షి):**జమ్మూకశ్మీర్‌లో జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. షోపియాన్ ప్రాంతంలో జిన్‌పాథర్ కెల్లర్‌లో చోటుచేసుకున్న కాల్పుల్లో వారిని మట్టుపెట్టారు.నిఘా సమాచారం మేరకు తొలుత కుల్గాం ప్రాంతంలో భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు మధ్య కాల్పులు ప్రారంభమయ్యాయి. తర్వాత అవి షోపియాన్‌కు విస్తరించాయి. ఉగ్రమూకలను మట్టుపెట్టేందుకు ఆర్మీ, పారామిలిటరీ బలగాలు కొన్ని గంటలపాటు ఈ ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్నాయి. దీనికి 'ఆపరేషన్ కెల్లర్ అని పేరు పెట్టారు.హతుల్లో ఇద్దరిని భద్రతా బలగాలు గుర్తించాయి. ఒకడి పేరు షాహిద్ కుట్టాయ్. హీరాపుర ప్రాంతంలో స్థానిక భాజపా నేత హత్యలో అతడి ప్రమేయం ఉంది. మరొక ఉగ్రవాదిని అద్నాన్ షఫీ దార్‌గా గుర్తించారు. అతడు 2024లో లష్కరేలో చేరాడు. 2024, అక్టోబర్‌లో వాచి అనే ప్రాంతంలో స్థానికేతర కార్మికుడి హత్యకు పాల్పడ్డాడని భద్రతా వర్గాలు వెల్లడించాయి.ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడికి కారకులుగా భావిస్తోన్న ముగ్గురు పాకిస్థానీ ఉగ్రవాదుల ఫొటోలతో కూడిన పోస్టర్లను జమ్మూకశ్మీర్‌లో భద్రతా సిబ్బంది ఏర్పాటు చేశారు. వాటిపైన టెర్రర్ ఫ్రీ కశ్మీర్ అని సందేశం దర్శనమిచ్చింది. ఆ ఉగ్ర మూకల గురించి ఎవరైనా విశ్వసనీయ సమాచారం ఇస్తే.. రూ.20 లక్షల రివార్డు ఇస్తామని వాటిల్లో పేర్కొన్నారు. వివరాలు చెప్పిన వారి గురించి ఎట్టి పరిస్థితుల్లో బయటకురాదని భరోసా ఇచ్చారు. పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే.

## కాలుష్య భూతంపై 'వారుణాస్త్రం'!..

### ఢిల్లీలో రూ. 3 కోట్లతో మేఘమథనం



ఢిల్లీ: చినుకు కోసం మేఘాలను చిలకబోతోంది దేశ రాజధాని ఢిల్లీ నగరం. కాలుష్య రక్కసిని సంహరించడానికి వరుణుడినే ఓ అస్త్రంగా సంధించబోతోంది. సాంకేతిక పరిజ్ఞానం దన్నుతో ఢిల్లీ నగరం కాలుష్య భూతంతో పోరాటానికి సిద్ధమవుతోంది.ఢిల్లీలో ఈ నెలాఖరు నుంచి ఐదు ప్రదేశాల్లో మేఘమథనం ట్రయల్స్ నిర్వహించనున్నారు.మేఘాలు, తేమ ఆధారంగా ఆ ఐదు ప్రాంతాలను అప్పటికప్పుడు నిర్ణయిస్తారు. సరైన తేమ ఉంటేనే మేఘాలు వర్షిస్తాయి. అందుకే అనువైన మేఘాలు, సరిపోను తేమ వంటి అంశాలను గమనించి ఆ ఐదు ప్రదేశాలను ఎంపిక చేయనున్నారు. భద్రతా కారణాల రీత్యా లుట్యెన్స్ ఢిల్లీ, ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రాంతాలను మేఘమథనం నుంచి మినహాయించినట్టు అధికార వర్గాలు తెలిపాయి.కాన్పూర్ ఐఐటీ సాంకేతిక సహకారంతో ఢిల్లీ శివార్లలో అమలయ్యే ఈ ప్రాజెక్టు వ్యయం రూ.3.21 కోట్లు. 100 చదరపు కిలోమీటర్ల ప్రాంతంలో కృత్రిమ వర్షం తొలి ట్రయల్ నిర్వహిస్తారు. ఒక్కో ప్రయోగం వ్యవధి గంట నుంచి గంటన్నర. వేర్వేరు రోజుల్లో జరపనున్న ఈ మేఘమథనం కోసం 13 కేంద్ర, రాష్ట్ర (ఢిల్లీ) ప్రభుత్వ సంస్థల నుంచి లాంఛనపరమైన అనుమతులు లభించాల్సివుంది. ఢిల్లీలో కృత్రిమ వాన కురిపించాలనే ప్రతిపాదనలు తెరపైకి రావడం ఇదే తొలిసారి కాదు. గతంలో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం 2023 శీతాకాలంలో ఈ ప్రతిపాదనను ప్రకటించింది. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేవంటూ ఆ కార్యక్రమాన్ని అప్పట్లో అది విరమించుకుంది.నిరుడు శీతాకాలంలోనూ మేఘమథనం కోసం 'ఆప్' సర్కారు పాకులాడింది. కేంద్ర ప్రభుత్వం అనుమతులు ఇవ్వలేదంటూ ఆ ప్రయత్నం నుంచి మరోమారు వెనక్కు తగ్గింది. ఈ ప్రయోగంలో వర్షించడానికి అనుకూలమైన, సరిపోను తేమ గల మేఘాల కోసం శాస్త్రవేత్తలు అన్వేషిస్తారు. వాటిని గుర్తించాక సిల్వర్ అయోడైడ్, సోడియం క్లోరైడ్ (ఉప్పు), డ్రై ఐస్ (ఘనీకృత కార్బన్ డై ఆక్సైడ్) వంటి రసాయన పదార్థాలను విమానంలో తీసుకెళ్లి ఆ మేఘాలపై చల్లుతారు. అలా మేఘాలు వర్షిస్తాయి. వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి, గాలి నాణ్యతను మెరుగుపరచడానికి పలు దేశాల్లో ఇలాంటి 'స్వల్పకాలిక' ప్రయోగాలు చేస్తున్నారు. అయితే వీటితో ఉపయోగమెంత అనేది ఓ చర్చనీయాంశంగానే మిగిలింది!

## ఏం కష్టం వచ్చిందో..?



కృష్ణరాజపురం(కర్ణాటక): విదేశాల్లో చదువు కుని ఇటీవలే ఇంటికి వచ్చిన యువకుడు ఏం కష్టం వచ్చిందో కానీ తీవ్ర నిర్ణయం తీసుకున్నాడు.. ఇంటిలో ఉన్న సింగిల్ బ్యారెల్ గన్‌తో షూట్ చేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.ఈ దారుణ సంఘటన బెంగళూరు గ్రామీణ జిల్లాలోని హొసకోటె నియోజకవర్గం పరిధిలోని దేవిశెట్టిహళ్ళి గ్రామంలో జరిగింది. గ్రామవాసి బైయేష్ (28) తుపాకీతో తలలో కాల్చుకోవడంతో తల ఛిద్రమై చనిపోయాడు. ఇంటిలోవారు ఆందరు ఆదివారం తిరుపతికి వెళ్లారు. అతడు ఒక్కటే ఇంట్లో ఉన్నాడు. సోమవారం కుటుంబీకులు తిరుపతి నుంచి తిరిగి వచ్చి చూడగా మృతదేహం కనిపించింది. వెంటనే తిరుమలశెట్టిహళ్ళి పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పైసలిస్తే నిమిషాల్లో లోడింగ్.. లేకుంటే సీరియల్

**మల్లారం ఇసుక క్వారీలో అక్రమ వసూళ్లు?**

**ఒక్కో లారీ లోడింగ్ కు రూ.2వేలు**

**మల్హర్, మే13(జనంసాక్షి) :**



భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలంలోని మల్లారం క్వారీలో అక్రమ వసూళ్ల బాగోతానికి అడ్డు అదుపు లేదు. ఈ ఇసుక క్వారీ పై టిజిఎండిసి అధికారుల నిర్లక్ష్యం, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో క్వారీ యజమాని ఆడిందే ఆట పాడిందే పాటగా అక్రమ వసూళ్లో అందవేసిన చేయిగా మారింది. ఇక్కడ లారీ లోడింగ్ సక్రమంగా కావాలంటే రూ వెయ్యి రూపాయలు, నిమిషాల వ్యవధిలో లోడ్ కావాలంటే రూ 2 వేల నుండి 2500 వరకు క్వారీ యజమానికి కట్నం సమర్పించాల్సిందే. ఈ క్వారీలో దాదాపు రోజుకు 100 నుంచి 150 వరకు లారీల వద్ద రోజుకు 2 లక్షల రూపాయల వరకు క్వారీ యజమాని వసూళ్లు చేస్తున్నారని లారీ డ్రైవర్లు ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ వసూళ్ల దందా గత నెల రోజులకు పైగా జరుగుతున్న టిజిఎండిసి అధికారులు, జిల్లా ఉన్నతాధికారులు ఇటు వైపు కన్నెత్తి చూడక పోవడం గమనార్హం. ఐతే లోడింగ్ కు సిరియల్ గా వచ్చే లారీ వద్ద రూ వెయ్యి రూపాయలు వసూలు చేస్తుండగా వక్రమార్గం నుంచి నిమిషాల వ్యవధిలో లోడింగ్ చేసే లారీలు మరో క్యూ లైన్ కట్టి రూ 2500 సమర్పిస్తు లోడింగ్ చేయించుకుంటున్న లారీలు రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ చేయడం వల్ల ఈ రొడ్డు మార్గం ద్వారా ప్రయాణం చేసే ప్రయాణికులు వెళ్లేందుకు మార్గం లేక గంటల తరబడి రొడ్డు పైనే తమ వాహనాలతో వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంటు ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుంది. లారీలు ఇరువైపులా పార్కింగ్ చేస్తే అత్యవసర పరిస్థితుల్లో తాము గంటల తరబడి రొడ్డు పై వేచి చూడాల్సిందేనా అని క్వారీ యజమానుల పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ రొడ్డు పై ప్రయాణం చేస్తూ నిత్యం నరకయాతన పడుతున్న ఇటు వైపు అధికారులు కన్నెత్తి చూడటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సామాన్య ప్రజలు అవస్థలు పడుతున్న అధికారులకు పట్టదా అంటూ పలువురు ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# రత్నాపూర్‌లో కోకాకోల కంపెనీ, ఇండస్ట్రియల్ పార్క్



**మంథని, (జనంసాక్షి):**

**భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చిన రైతులు**

**రైతులను అభినందించిన మంత్రి దుదిల్ల**

**భూ నిర్వాసితులకు మెరుగైన నష్టపరిహారం, స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి**

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రత్నాపూర్ గ్రామం లో కోకా కోల కంపెనీతో పాటు ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సుమారు 200 ఎకరాల భూములు ఇచ్చేందుకు స్వచ్ఛందంగా రైతులు ముందుకు వచ్చారు. ఈ మేరకు సచివాలయంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును కలిసి తమ అంగీకారాన్ని తెలియజేశారు. ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చిన రైతులను మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా అభినందించారు. భూ నిర్వాసితులకు మెరుగైన నష్టపరిహారంతో పాటు, స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. అలాగే రత్నాపూర్ గ్రామ, రామగిరి మండల మహిళా సోదరిమణులకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా ప్రముఖ కుట్టు మిషన్ సంస్థ అయిన ఉషా కంపెనీ వారిచే మహిళలకు ట్రైనింగ్ ఏర్పాటు చేయించి రాబోవు రోజుల్లో ఇక్కడ వస్త్ర పరిశ్రమలకు సంబంధించిన ఎంవోయూ అయ్యే లా చేయించి మహిళ మాతలకు ఆర్థిక స్వేచ్ఛను కల్పించడంలో ముందుండి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్, రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న, మాజీ సర్పంచ్ ఎరుకల బాపురావు, మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, పొన్నం శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ యువ నాయకుడు మట్ట రాజకుమార్, రైతులు కొండ్రు అంజన్న, కొడారి సాది, ధర్మముల వెంకటేష్ కండె పోషం, కెక్కర్ల శ్రీనివాస్ దాసరి రామచంద్ర, తొట్ల రాయమల్లు యాదవ్, కండె గట్టయ్య, మన్నాల రవీందర్, మండల మన్నాల రాజు, దాసరి సురేష్, గొర్రె కొమురయ్య యాదవ్, బెజ్జాల లక్ష్మణ్, బెజ్జాల, రాజేష్, అంగూరి నారాయణ, బెజ్జాల సదానందం, మన్నల లాలు, శ్రీనివాస్, సాయి సంజయ్ వర్మ, రావికంటి అరవింద్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలు

**భువనగిరి కలెక్టరేట్, మే 13( జనం సాక్షి)**

**వ్యాపారులు సహకార శాఖ అధికారులపై క్రిమినల్ కేసు**

**ఆకస్మికంగా తనిఖీలో వెలుగు చూసిన దళారుల మోసాలు**

దళారి వ్యాపారులు చిన్న ,సన్న కారు రైతుల వద్ద, తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసి ,పి పి సి కేంద్రంలో మద్దతు ధరకు అమ్ముతూ అక్రమాలకు పాల్పడుతున్న వారిపై క్రిమినల్ కేసులు కు కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు.మంగళవారం జిల్లాలోని రాజపేట మండలం దూది వెంకటా పూర్ పిఎసిఎస్ కొనుగోలు కేంద్రంలో ఆకస్మికంగా తనిఖీలో అక్రమాలు వెలుగు చూశాయి. సహకార శాఖ అధికారులు వ్యాపారులపై క్రిమినల్ కేసు నమోదు చేసినట్టు వివరించారు. దళారి వ్యాపారులు 10 ధాన్యం కుప్పలు సుమారు నాలుగు వందల క్వింటాళ్లు అక్రమంగా కొనుగోలు చేసి ప్రభుత్వం పిఎసిఎస్ లో మద్దతు ధర పొందుతున్నట్లు కలెక్టర్ వివరించారు. భార్యా భర్తలైనవక్కిర్తి కనక రత్నం, నకిర్తి లక్ష్మి లతోపాటు పస్పురి మహేష్ లు రైతులను మోసగిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ తహసిల్దార్ ,వ్యవసాయ, సహకార, పౌరసరఫరాల బృందం తనిఖీలు చేపట్టగా అమాయకులైన రైతుల వద్ద కొనుగోలు చేసి పిపిసి కేంద్రంలో మద్దతు ధరకు అమ్ముతూ అక్రమ లాభాలు గడిస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు, విచారణ అనంతరం వ్యాపారులు దళారుల దాన్యాన్ని స్వాధీనపరుచుకున్నట్లు తెలిపారు.సమీప మిల్లర్లకు భద్రపరిచేందుకు ఆదేశించారు. దాన్యం వ్యాపారులు దళాలు చేస్తున్న మోసాలను గ్రామంలో ప్రతి ఒక్కరు అంగీకరించి ధృవీకరించారు. సీజన్ లో పేరుందిన ముగ్గురు వ్యాపారులు 400 క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి విక్రయించారు. పి పి సి కేంద్రం లో మద్దతు ధరకు అమ్మి అక్రమ లాభాలను పొందుతున్న వ్యాపారులు సహకార శాఖ అధికారుల పై క్రిమినల్ కేసు నమోదు చేశారు. దూది వెంకటపూర్ కొనుగోలు కేంద్రం తనిఖీలు చేపట్టిన రెవెన్యూ, వ్యవసాయం, సహకార పౌర సరఫరాల బృందం పైన పేర్కొన్న వ్యక్తులు అమాయకులైన చిన్న సన్నకారు రైతుల వద్ద తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసి పి పిసి కేంద్రం నందు మద్దతు ధరకు అమ్ముచు అక్రమ లాభాలను పొందుచున్నారని నమ్మదగిన సమాచారం మేరకు అక్కడి రైతుల ను విచారణ చేసి వ్యాపారుల /దళారుల ధాన్యమును స్వాధీనం పరుచుకున్నట్లు తెలిపారు.

# రాజన్న ఆలయ విస్తరణకు మెరుగైన ప్రణాళికలు

**శృంగేరి పీఠం అనుమతుల మేరకే పనులు**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 13 (జనంసాక్షి)**



: శృంగేరి పీఠాధిపతి అనుమతుల మేరకే వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనులు ప్రారంభిం చబోతున్నట్లు ఆలయ వినోద్ రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం ఆయన ఆలయ ఓపెన్ స్లాబ్ లో అర్చకులతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో మాట్లాడుతూ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనం కోసం వచ్చే భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో అర్చకులు నాలుగుసార్లు శృంగేరి పీఠాధిపతిని కలిసినట్లు తెలిపారు. పీఠాధిపతి వద్ద సందేహాలను నివృతి చేసుకున్న అనంతరమే ఆర్కిటెక్ ప్లానింగ్, డిజైన్ నమూనాలు రూపొందుతున్నట్లు తెలిపారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనులు చేపట్టబోతున్నందున జూన్ 15 నుంచి భక్తులకు భీమేశ్వరాలయంలో దర్శన సదుపాయాలు కల్పిస్తున్నట్లు సామాజిక మాధ్యమలలో ప్రచారం జరుగుతుందని, ప్రజలు భక్తులు ఆందోళన చెందుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. భీమేశ్వరాలయంలో భక్తులకు దర్శనాల కోసం సదుపాయాలు కల్పించాల్సి ఉందని అందుకు కొంత సమయం పడుతుందన్నారు. శృంగేరి పీఠం వారి అనుమతి తీసుకొని సుముహూర్తంలో అభివృద్ధి పనులకు ముందుకు వెళ్తామన్నారు. భక్తులు ఎలాంటి అభద్రతాభావానికి ఆందోళనకు గురికావద్దని కోరారు. ప్రధాన అర్చకుడు శరత్ మాట్లాడుతూ ఆలయ విస్తరణ కోసం శృంగేరి పీఠాధిపతిని నాలుగుసార్లు కలిసినమాని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం అత్యంత ప్రాచీనమైనదని వారి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఆలయంలోని మూర్తులను కదిలించకుండా విస్తరణ పనులు చేపట్టాలని కోరినట్లు చెప్పారు. ప్రధాన ఆలయంలో ప్రతినిత్యం స్వామివారికి ఏకాంత పూజలు కొనసాగుతాయన్నారు. ఆలయ అభివృద్ధి పనుల ముహూర్తము ఇంకా ఖరారు కాలేదని త్వరలో ముహూర్తం ఖరారు వివరాలు తెలుపుతామన్నారు. ఈ సమావేశంలో ఆలయ ప్రధాన అర్చకుడు ఉమేష్, ఈఈ రాజేష్ పాల్గొన్నారు.

# పోలీసుల నిఘా నీడలో ప్రపంచ సుందరీమణుల పర్యటన



వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

**వరంగల్ ప్రతినిధి, మే 13 (జనంసాక్షి):**

పోలీసుల భారీ భద్రతల నడుమ ప్రపంచ సుందరీమణుల రేపటి పర్యటన కొనసాగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. తెలంగాణ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మిస్ వర్డల్ పోటీలకు సంబంధించి హెరిటేజ్ పర్యటనలో భాగంగా హన్మకొండ, వరంగల్ నగరాల్లో పర్యటిస్తున్న ప్రపంచ సుందరీమణుల భద్రత ఏర్పాట్లపై వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వేయిస్తంభాల దేవాలయం, ఖిలా వరంగల్, హరిత కాకతీయ ప్రాంతాల్లో సుందరీమణుల భద్రత కోసం తీసుకుంటున్న భద్రత చర్యలపై పోలీస్ కమిషనర్ సెక్టార్ వారిగా ఇంచార్జ్ పోలీస్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు, సుందరీమణులు బస్సులో ప్రయాణించే రోడ్డు మార్గంలో ఎలాంటి సమస్యలు రాకుండా తీసుకుంటున్న భద్రత ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ అధికారులతో సమీక్షా జరిపారు. ముఖ్యంగా సుందరీమణుల పర్యటనను పర్యవేక్షించడం కోసం వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో ప్రస్తుతం వున్న సిసి కెమెరాలతో పాటు అదనంగా మరిన్ని సిసి కెమెరాలను ఏర్పాటు చేయాల్సిందిగా పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు. ప్రపంచ సుందరీమణుల పర్యటన సందర్భంగా వారి భద్రత కోసం వరంగల్
పోలీస్ కమిషనరేట్ వేయి మందికి పైగా పోలీసులు ఇందుకు వినియోగించడం జరుగుతోందని.ఇందులో ముగ్గురు డిసిపిలు, ఒక అదనపు డిసిపిలు, 11ఏసిపిలు, 32మంది ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు 81ఏఎస్ఐ/హెడ్‌కానిస్టేబుళ్ళు 155 కానిస్టేబుళ్ళు 325, మహిళా పోలీస్ సిబ్బంది 106, హెూంగార్డ్స్ 210తో పాటు డిస్ట్రిక్ట్ గార్డ్స్, బాంబ్ డిస్పోజబుల్, డాగ్ స్క్వాడ్ విభాగాలకు చెందిన పోలీసులను వినియోగించడం జరుగుతోందని. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మన దేశంతో పాటు, తెలంగాణ కీర్తి ప్రతిష్టలు తీసుకవచ్చే రీతిలో అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తుండంతో ప్రతి పోలీస్ అధికారి అప్రమత్తంగా విధులు నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.

# కాంగ్రెస్ కుటుంబాలకు అండగా ఉంటా

**పాలకుర్తి, మే 13 (జనంసాక్షి)**



కాంగ్రెస్ కుటుంబాలకు అండగా ఉండి ఆదుకుంటానని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మండలంలోని వావి లాల గ్రామానికి చెందిన అనపర్తి యాకయ్య, అనపర్తి లక్ష్మి, దొంగరి అశోక్ కుటుంబాలను సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకుని ఆర్థిక సహాయాన్ని అందించారు. చెన్నూరు గ్రామానికి చెందిన బన్నేపాక కొండయ్య, బన్నెపాక ఉప్పలయ్య కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మంచుప్పుల గ్రామానికి చెందిన కూజర వీరయ్య, కాకర్ల లచ్చమ్మ కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ అనారోగ్య కారణాలతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మృతి చెందడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. మృతుల కుటుంబాలను ఆదుకునేందుకు కృషి చేస్తానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, ఎర్రబెల్లి రాఘవరావు, చిలువేరు కృష్ణమూర్తి,
వీరమనేని యాకాంతరావు, ఎండి మదర్, బొమ్మగాని భాస్కర్ గౌడ్, నలమాస రమేష్ గౌడ్, మొలుగూరి యాకయ్య గౌడ్, లావుడియా భాస్కర్ నాయక్, గోనె మహేందర్ రెడ్డి, బండిపెల్లి మనెమ్మ, కోల వేణు, బొమ్మగాని కొమురయ్య గౌడ్, బండపల్లి వెంకన్న, మాదాసు హరీష్ గౌడ్, మజ్జిగ కొమురయ్య, గిలకత్తుల సుధాకర్, గూడ రవీందర్ గౌడ్ లతోపాటు ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లలో అధిక ప్రాధాన్యత కల్పించండి

## మంత్రి పొంగులేటిని కలిసిన వొడితల ప్రణవ్

**హుజురాబాద్, మే 13 (జనం సాక్షి) :**



ఇందిరమ్మ ఇళ్ల విషయంలో హుజురాబాద్ నియోజకవర్గానికి అధిక ప్రాధాన్యత కల్పించాలని ,ప్రస్తుతం ఇచ్చిన ఇళ్ళతో పాటు రెండవ విడుత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ విషయంలో ఎక్కువ కేటా యించాలని రాష్ట్ర రెవెన్యూ ,సమాచార,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కోరారు హుజురాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ మంగళవారం మంత్రి కార్యాలయంలో ఆయన ను కలిసిన అనంతరం ఇందిరమ్మ ఇళ్లకు సంభందించి విషయాలపై చర్చించారు.ఇళ్ల ఎంపిక విషయంలో పారదర్శకత పాటించామని,అర్హులైన ప్రతి లబ్దిదారునికి ఇంటి నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు.పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఒక్క లబ్ధిదారునికి కూడా ఇల్లు ఇవ్వలేదని,డబుల్ బెడ్ రూమ్ పేరుతో నియోజకవర్గంలో ఒక్క ఇళ్లు ఇవ్వకుండా ప్రజలను ఇబ్బంది పెట్టారని,ప్రజలకు మంచి చేయాలని ఇందిరమ్మ ఇళ్లు ఇస్తుంటే రాజకీయ ఉనికి కోసం ఆటంకాలు సృష్టించాలని ప్రజలని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.దీనిపై ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని విడతల వారీగా ఇళ్ల ఎంపిక జరుగుతుందని,దళితులకు ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ముందు ఉంటామని,ఇళ్ల నిర్మాణ విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, దళారి వ్యవస్థ లేకుండా చూస్తున్నామని,ఎవరైనా డబ్బులు ఇవ్వమని అడిగితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# అర్హత లేని వ్యక్తులు వైద్యసేవలు చేస్తే క్రిమినల్ చర్యలు

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**




**ప్రైవేట్ ఆసుపత్రుల ప్రక్షాళనకు 3 బృందాలు ఏర్పాటు**

**సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

అర్హత లేని వైద్యులు చికిత్స చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడితే క్రిమినల్ చర్యలు తీసుకోవటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హెచ్చరించారు. మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబుతో కలిసి జిల్లాలోని వైద్య ఆరోగ్య శాఖ, టిజియంసి, ఐఎంఏ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిఎంహెచ్ఓ, ఐఎంఏ ప్రతినిధులు 3 బృందాలుగా ఏర్పడి క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్, పిసిపిఎన్ డిటి యాక్ట్ లోని నిబంధనల ప్రకారం జిల్లాలోని ప్రతి హాస్పిటల్ ని, దయాగ్నస్టిక్ సెంటర్లని పరిశీలించి అర్హత లేని డాక్టర్లను, ల్యాబ్ టెక్నీషియన్స్ లను ,రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ లేని డాక్టర్లను,ఒక హాస్పిటల్ లో అనుమతి తీసుకొని మరో హాస్పిటల్ లో పని చేసే వారిని గుర్తించి వారికి నోటీసులు ఇచ్చి విచారించాలని తెలిపారు. మల్టీ స్పెషాల్టీ హాస్పిటల్ లో అర్హత ఉన్న డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్స్ ఉన్నారో లేరో పరిశీలించి నోటీసులు ఇచ్చి లేకపోతే హాస్పిటల్ పడకల సామర్థ్యము తగ్గించాలని సూచించారు.ప్రతి రోజు 3 బృందాలు పరిశీలించిన హాస్పిటల్ వివరాలు డిఎంహెచ్ఓ తెలియజేయాలని, ప్రతి వారం వైద్య ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తానని తెలిపారు.సూర్యాపేట పట్టణంలో అర్హత లేకుండా నిర్వహిస్తున్న ఆపిల్ స్కాన్ సెంటర్, శరత్ కార్డియాక్ సెంటర్లు మూసి వేయటం జరిగిందని, సాయి గణేష్ హాస్పిటల్,శ్రీ కృష్ణ హాస్పిటల్ పై ఆర్డీవో అధ్యక్షతన డిఎంహెచ్ఓ, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నుండి సీనియర్ డాక్టర్, ఐఎంఏ నుండి ఒక్క డాక్టర్ సభ్యులుగా విచారణ కమిటీ ఏర్పాటు చేయటం జరిగిందని, నోటీసులు ఇచ్చి విచారించాలని, విచారణలో అర్హత లేని డాక్టర్లతో తప్పుడు అనుమతులతో హాస్పిటల్ నిర్వహిస్తున్నట్లు రుజువైతే చర్యలు తీసుకుంటామని తెలిపారు.అనంతరం అదనపు కలెక్టర్ పి.రాంబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యాధి తగ్గించి ప్రాణాలు కాపాడుతారని డాక్టర్ పై నమ్మకంతో హాస్పిటల్ కి వస్తారని,వారి నమ్మకం కోల్పోకుండా భాధ్యతయుతంగా డాక్టర్లు విధులు నిర్వహించాలని అన్నారు. మున్సిపల్ కమిషనర్లు హాస్పిటల్ భవనం కి అనుమతి ఇచ్చేటప్పుడు హాస్పిటల్ వివరాలు సేకరించాలని సూచించారు.ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ డాక్టర్ కోటాచలం, డిప్యూటీ డిఎంహెచ్ఓలు డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ జయ మనోహరి, పిఎంహెచ్ఎన్ డాక్టర్ అనితరాణి, ఐఎంఏ ప్రతినిధులు డాక్టర్ దయాకర్ రెడ్డి, డాక్టర్ రమేష్, డాక్టర్ ఆనంద్, డాక్టర్ శ్రీరామ్, డాక్టర్ అనూష, టిజియంసి సభ్యులు రాజీవ్ నాయక్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పరకాలలో మహిళల డెయిరీకి పునాది

**భీమదేవరపల్లి, మే 13 (జనంసాక్షి)**

తెలంగాణలో మహిళల చేత విజయవంతంగా కొనసాగుతున్న ముల్కనూర్ మహిళా స్వకృషి డెయిరీని ఆదర్శంగా తీసుకొని, అదే తరహాలో పరకాల నియోజకవర్గంలో కొత్తగా డెయిరీ ఏర్పాటు చేసేందుకు కృషి జరుగుతోందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. మంగళవారం ముల్కనూర్ డెయిరీ సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పరకాల నియోజకవర్గంలోని దామెర మండలంలో మహిళలతో డెయిరీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, ఈ డెయిరీ ఏర్పాటుతో పాటు మరో 6 మండలాలలో కూడా మహిళా రైతులతో డెయిరీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

ముల్కనూర్ సొసైటీలో పరకాల నియోజకవర్గంలోని మహిళా రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి. ప్రావిణ్య, డాక్టర్ సత్య శారద పాల్గొని ముల్కనూర్ డెయిరీ పరిశీలించారు. డెయిరీ జనరల్ మేనేజర్ మారుపాటి భాస్కర్ రెడ్డి పవర్ ప్రెజెంటేషన్ ద్వారా డెయిరీ కార్యకలాపాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారులు, ముల్కనూర్ డెయిరీ అధ్యక్షురాలు బుర్ర ధనశ్రీ, జనరల్ మేనేజర్ మారుపాటి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పది, సిబిఎస్సి ఫలితాల్లో పారమిత అత్యుత్తమ ప్రతిభ

**పారమిత విద్యాసంస్థల అధినేత డా.ఇ.ప్రసాద రావు హర్షం**





**కరీంనగర్ బ్యూరో, మే 13 (జనంసాక్షి) :**

సెంట్రల్ బోర్డు సిబిఎస్సి విడుదల చేసిన పదవ తరగతి సిబిఎస్సి వార్షిక ఫలితాల్లో స్థానిక నగరంలోని పారమిత హెరిటేజ్ పాఠశాల, పారమిత వరల్డ్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. ఫలితాలలో 500 మార్కులకు 488 మార్కులతో ఆకుల శ్రీరామచంద్ర, 487 మార్కులతో రూపనిగమ, మనోజ్ఞ 481 మార్కులతో స్ఫూర్తి, 480 మార్కులతో బి.వర్షిణి అత్యధిక మార్కు లు సాధించారు. ఈ ఫలితాల్లో 62 మంది విద్యార్థులు 90 శాతం పైన మార్కులు సాధించ గా 80 నుండి 100 శాతం సాధించిన విద్యా ర్థులు 160 మంది. 100% ఉత్తీర్ణతోపారమిత విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధిం చారని ప్రత్యేకించి గణిత, సామాన్య శాస్త్రతో కలిపి అత్యధిక విద్యార్థులు అత్యుత్తమ శాతాలలో ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏం.శ్రీకర్, పి.గోపికృష్ణతెలిపారు. పారమిత విద్యాసంస్థలలో నైపుణ్యా లకు పెద్దపీట వేసి ప్రస్తుత పోటీ ప్రపంచాన్ని తట్టుకునే విధంగా విద్యార్థులను అన్నిరంగాలలో తీర్చిదిద్దడం జరుగుతుంది. ఈ పద్దతిలో ఎక్కడా కూడా అధిక మార్కులు సాధించడానికి విద్యార్థులను బట్టి విధానానికి ప్రోత్సహించడం జరగదు. అత్యధిక విద్యార్థులు అత్యుత్తమ శాతాలతో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పారమిత పాఠశాలల అధినేత డా.ఇ.ప్రసాద రావు ప్రత్యేకంగా అభినందించారు.

# ఐపీఎల్ జట్లకు షాక్!



### జూన్ 11-15 మధ్య లార్డ్స్ వేదికగా డబ్ల్యూటీసీ ఫైనల్

జూన్ 11-15 మధ్య లార్డ్స్ వేదికగా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్ జరగనుంది. ఈ తుది పోరులో దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా జట్లు తలపడనున్నాయి. దక్షిణాఫ్రికా 12 టెస్టుల్లో 8 విజయాలతో 69.44 పాయింట్లతో అగ్రస్థానంలో, ఆస్ట్రేలియా 19 మ్యాచ్‌లలో 13 విజయాలతో 67.54 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచి ఫైనల్‌కు అర్హత సాధించాయి. ఈ కీలక మ్యాచ్ కోసం ఆస్ట్రేలియా తమ 15 మంది జట్టును ఇప్పటికే ప్రకటించగా, దక్షిణాఫ్రికా కూడా తెంబా బావుమా నాయకత్వంలో 15 మందితో కూడిన జట్టును ప్రకటించింది. గాయం కారణంగా టెస్టులకు దూరమైన లుంగి ఎంగిడి ఈ జట్టులో తిరిగి చేరాడు.

ఐపీఎల్‌పై ప్రభావం

డబ్ల్యూటీసీ ఫైనల్ కారణంగా ఐపీఎల్ జట్లపై తీవ్ర ప్రభావం పడనుంది. దక్షిణాఫ్రికా జట్టులోని 8 మంది ఆటగాళ్లు ప్రస్తుతం ఐపీఎల్‌లో ఆడుతు న్నారు. వారిలో రికెల్టన్, కోర్బిన్ బాస్ (ముంబయి), లుంగి ఎంగిడి (ఆర్‌సీబీ), ట్రిస్టన్ స్టబ్స్ (దిల్లీ), మార్కో యాన్సెన్ (పంజాబ్), మారక్రమ్ (లఖ్‌నవూ), కగిసో రబాడ (గుజరాత్), వియాన్ ముల్డర్ (హైదరాబాద్) ఉన్నారు. ఆస్ట్రేలియా జట్టు నుంచి కమిన్స్, ట్రావిస్ హెడ్ (హైదరాబాద్), హేజిల్‌వుడ్ (ఆర్‌సీబీ), జోష్ ఇంగ్లిస్ (పంజాబ్), మిచెల్ స్టార్క్ (దిల్లీ) ఐపీఎల్‌లో ఆడుతున్నారు.

ముంబయి, ఆర్‌సీబీ, దిల్లీ, లఖ్‌నవూ, పంజాబ్ జట్లకు ప్లే-ఆఫ్ అవకాశాలున్నాయి. అయితే, డబ్ల్యూటీసీ ఫైనల్ కారణంగా ఈ ఆటగాళ్లు అందుబాటులో ఉండకపోవచ్చు. ఇప్పటికే భారత్-పాకిస్థాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో కొందరు విదేశీ ఆటగాళ్లు స్వదేశానికి వెళ్లారు, ఒకవేళ తిరిగి వచ్చినా ప్లే-ఆఫ్‌లకు వారు లభ్యం కాకపోవచ్చు.

**దక్షిణాఫ్రికా జట్టు:** తెంబా బావుమా (కెప్టెన్), టోనీ డి జోర్జి, ఐడెన్ మారక్రమ్, వియాన్ ముల్డర్, మార్కో యాన్సెన్, కగిసో రబాడ, కేశవ్ మహరాజ్, లుంగి ఎంగిడి, కోర్బిన్ బాస్, కైల్ వెరినే, డేవిడ్ బెడింగ్‌హామ్, ట్రిస్టన్ స్టబ్స్, ర్యాన్ రికెల్టన్, సెనురన్ ముత్తుసామి, డేన్ ప్యాటర్సన్.

**ఆస్ట్రేలియా జట్టు:** పాట్ కమిన్స్ (కెప్టెన్), స్కాట్ బోలాండ్, అలెక్స్ కారీ, కామెరూన్ గ్రీన్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, ఉస్మాన్ ఖవాజా, సామ్ కాన్‌స్టాస్, మ్యాట్ కునెమన్, మార్నస్ లబుషేన్, నాథన్ లైయన్, స్టీవ్ స్మిత్, మిచెల్ స్టార్క్, బ్యూ వెబ్‌స్టర్. రిజర్వ్: బ్రెండన్ డగెట్.

# ఫేర్‌వెల్ కూడా ఇవ్వరా?



### రోహిత్, విరాట్‌ను ఘనంగా సత్కరించాలని అభిమానుల కోరిక

టీమ్‌ఇండియా లెజెండ్స్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆకస్మత్తుగా టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించి అందర్నీ షాక్‌కు గురిచేశారు. జూన్‌లో జరగనున్న ఇంగ్లాండ్ పర్యటనకు ఈ ఇద్దరు సీనియర్లు జట్టుతో వెళ్తారని అంతా ఆశించారు. కానీ, మే 07న సడెన్‌గా సుదీర్ఘ ఫార్మాట్‌కు వీడ్కోలు పలుకుతున్నట్లు రోహిత్ ప్రకటించగా, తాజాగా విరాట్ కూడా టెస్టులకు గుడ్ బై చెప్పేశాడు. 2024- 25 ఆస్ట్రేలియా పర్యటన బోర్డర్ గావస్కర్ ట్రోఫీనే ఈ ఇద్దరికి ఆఖరి టెస్టు సిరీస్. అయితే దశాబ్ద కాలంగా టీమ్‌ఇండియా అనేక విజయాల్లో రో-కో (రోహిత్, కోహ్లీ) ద్వయం పాత్ర అత్యంత కీలకం. టీ20, వన్డే, టెస్టుల్లో ఈ ఇద్దరు అనేక విజయాలు అందించారు. ఇప్పుడు సడెన్‌గా టెస్టుల్లోంచి తప్పుకోవడం వల్ల వీరికి ఫేవెల్ మ్యాచ్ అంటూ ఏదీ లేదు. ఎవరైన ప్లేయర్ కెరీర్‌లో చివరి మ్యాచ్ ఆడుతున్నాడంటే ఆయా దేశాల బోర్డులు ఫేర్‌వెల్ నిర్వహించి ఆటగాళ్లను గౌరవిస్తాయి. రోహిత్, విరాట్ విషయంలో అలా జరగలేదు. గతేడాది డిసెంబర్‌లో ఆస్ట్రేలియా సిరీస్‌లో నాలుగో టెస్టు రోహిత్ కెరీర్‌లో ఆఖరిది. అదే సిరీస్‌లో ఐదో మ్యాచ్ విరాట్‌కు చివరి టెస్టు. అంటే తమతమ కెరీర్‌లో ఇప్పటికే ఆఖరి టెస్టు ఆడేశారు. అయినప్పటికీ ఈ ఇద్దరికీ ఫేర్‌వెల్ నిర్వహించి ఘనంగా సత్కరించాలని అభిమానులు బీసీసీఐను కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు తమ ప్లేయర్ జేమ్స్ అండర్సన్‌ను గౌరవంగా సత్కరించిన సందర్భాన్ని గుర్తుచేస్తున్నారు. రోహిత్‌కు వాంఖడే, విరాట్‌కు దిల్లీ స్టేడియాల్లో ఫేర్‌వెల్ నిర్వహించాలని కోరుతున్నారు. 2011లో టెస్టుల్లో అరంగేట్రం చేసిన కోహ్లీ భారత్‌కు 123 టెస్టుల్లో ప్రానిధ్యం వహించాడు. ఈ ఫార్మాట్‌లో 9230 పరుగులు చేశాడు. ఇందులో 30 సెంచరీలు, 31 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అలాగే కెప్టెన్‌గా 68 మ్యాచ్‌ల్లో 40 విజయాలు అందించాడు. మరోవైపు, 2013 నవంబర్?లో వెస్టిండీస్‌పై టెస్టుల్లోకి ఎంట్రీ ఇచ్చిన రోహిత్ భారత్ తరఫున 67 మ్యాచ్‌లు ఆడాడు. 40.58 సగటున 4301 పరుగులు చేశాడు. ఇందులో 12 సెంచరీలు, 18 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 88 సిక్స్‌లు బాదాడు.



## వారు 2027 వన్డే వరల్డ్ కప్‌లో ఆడగలరా? : సునీల్ గావస్కర్

ఇంగ్లండ్ సిరీస్ ముందు టెస్ట్ క్రికెట్ నుంచి రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి రిటైర్మెంట్ ప్రకటించి అభిమానులను ఆశ్చర్యానికి గురి చేశారు. ఇప్పటికే ఈ ఇద్దరూ టీ20 ఫార్మాట్‌కు వీడ్కోలు చెప్పారు. ఇకపై వారు కేవలం వన్డే క్రికెట్‌లో మాత్రమే కొనసాగనున్నారు. ఒక సందర్భంలో విరాట్ కోహ్లి, 2027 వన్డే వరల్డ్ కప్ ఆడాలనే తన ఆకాంక్షను వ్యక్తం చేశాడు. రోహిత్ శర్మ కూడా వన్డే ఫార్మాట్‌కు అత్యంత ప్రాధాన్యత ఇస్తాడు. అయితే, భారత మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ మాత్రం ఈ ఇద్దరూ 2027 వరల్డ్ కప్‌లో ఆడటం కష్టమని అభిప్రాయపడుతున్నాడు.

గావస్కర్ మాట్లాడుతూ, "రోహిత్ మరియు కోహ్లి వన్డేల్లో అద్భుతంగా ఆడతారు. కానీ 2027 వరల్డ్ కప్ విషయంలో... అప్పటికీ వీరిద్దరూ ఇప్పటిలాగే దూకుడుగా, స్థిరంగా ఆడగలరా? అనేది సెలక్షన్ కమిటీ ఆలోచిస్తుంది. వారు ఆ సామర్థ్యం కలిగి ఉన్నారని కమిటీ భావిస్తే, వారు జట్టులో ఉంటారు," అని చెప్పాడు. అయితే, తన వ్యక్తిగత అభిప్రాయం వేరుగా ఉందని ఆయన స్పష్టం చేశాడు.

"నిజం చెప్పాలంటే, నా అంచనా ప్రకారం రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి 2027 వరల్డ్ కప్‌లో ఆడే అవకాశం లేదు. అయినప్పటికీ, ఎవరికి తెలుసు? వారు అద్భుతంగా ఆడి, సెంచరీల మీద సెంచరీలు సాధిస్తే, వారిని జట్టు నుంచి తప్పించడం ఎవరికీ సాధ్యం కాదు," అని గావస్కర్ అన్నాడు.

## భయంతో వణికిపోయాం..

### స్టార్క్ సతీమణి అలీస్సా హీలీ

భారత్, పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా ధర్మశాల వేదికగా జరగాల్సిన పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్ రద్దయిన విషయం తెలిసిందే. భారత సరిహద్దు నగరాలపై పాకిస్థాన్ మిస్సైల్స్‌తో దాడి చేయడంతో మైదానంలో ఫ్లడ్ లైట్స్ ఆపేసి మ్యాచ్‌ను నిలిపేసారు. ఆటగాళ్లను అక్కడి నుంచి హుటాహుటిన తరలించారు. ధర్మశాల ఎయిర్‌పోర్ట్ మూసి వేయడంతో ప్రత్యేకమైన వందేభారత్ ట్రైన్‌లో ఢిల్లీకి తరలించారు.అయితే ఆ సమయంలో తీవ్ర భయాందోళనకు గురయ్యామని ఆస్ట్రేలియా మహిళా క్రికెటర్, మిచెల్ స్టార్క్ సతీమణి అలీస్సా హీలీ తెలిపింది. ఆ రోజు తమకు ఎదురైన అనుభవాలను ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో పంచుకుంది. 'మ్యాచ్ మధ్యలో ఫ్లడ్ లైట్స్ ఆపేసారు. ఆ తర్వాత ఓ వ్యక్తి వచ్చి వెంటనే ఇక్కడి నుంచి వెళ్లాలని చెప్పాడు. అతని ముఖం తెల్లగా అయిపోయింది. అసలేం జరగుతుందో మాకు అర్థం కాలేదు.ఆ తర్వాత ఇరు జట్ల ఆటగాళ్లు, వారి కుటుంబాలు, సహాయక సిబ్బందిని స్టేడియంలోని ఓ హోల్డింగ్ రూమ్‌లోకి తరలించారు. ఫాఫ్ డుప్లెసిస్ అయితే షూస్ కూడా వేసుకోలేదుస్టేడియానికి 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న పట్టణంపై మిస్సైల్ దాడి జరిగిందని చెప్పాడు. దాంతోనే విద్యుత్ సరాఫరాను ఆపేసారని తెలిపాడు. మా అందరిని అక్కడి నుంచి వ్యాన్‌ల్లో హోటల్‌కు తరలించారు. ఆ తర్వాత వందేభారత్ ట్రైన్ కోసం పాకిస్థాన్ సరిహద్దు ప్రాంతాల వైపు వెళ్లాల్సి వచ్చింది. దారిలో మాకు క్షిపణి స్థావరాలు కనిపించాయి. హోటల్‌లో భోజనం చేస్తున్న సమయంలో బాణా సంచా పేలుడు శబ్దం వినిపించడంతో ఉలిక్కి పడ్డాం. ఆ దేవుడి దయ వల్ల అందరం క్షేమంగా బయటపడ్డాం.'అని చెప్పుకొచ్చాడు.

# మళ్లీ మొదటి నుంచి

## పంజాబ్ X దిల్లీ మ్యాచ్ అర్ధంతరంగా రద్దు



భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల కారణంగా వాయిదా పడిన ఐపీఎల్‌ను మే 17 నుంచి తిరిగి ప్రారంభించాలని బీసీసీఐ నిర్ణయించింది. బెంగళూరు, జైపుర్, దిల్లీ, లఖ్‌నవూ, అహ్మదాబాద్, ముంబయి వేదికల్లో లీగ్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఫైనల్ జూన్ 3న నిర్వహించనుంది, ప్లే-ఆఫ్ వేదికలను త్వరలో ప్రకటించనున్నారు. మే 8న ధర్మశాలలో పంజాబ్ కింగ్స్ × దిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్ జరగాల్సి ఉండగా, పంజాబ్ ఇన్నింగ్స్ 10.1 ఓవర్ల వద్ద భద్రతా కారణాలతో మ్యాచ్‌ను అర్ధంతరంగా రద్దు చేశారు. సాధారణంగా మ్యాచ్ రద్దైతే ఇరు జట్లకు చెరో పాయింట్ కేటాయిస్తారు, కానీ ఈ జట్లకు పాయింట్లు కేటాయించకపోవడంతో అభిమానులు గందరగోళానికి గురయ్యారు.

కొత్త షెడ్యూల్‌తో ఈ అంశంపై స్పష్టత వచ్చింది. మే 24న జైపుర్ వేదికగా పంజాబ్ × దిల్లీ మ్యాచ్‌ను మళ్లీ మొదటి నుంచి నిర్వహించనున్నారు. ధర్మశాలలో ఆడిన 10.1 ఓవర్లతో ఈ మ్యాచ్‌కు సంబంధం లేదని బీసీసీఐ నిర్ణయించింది. ఇది పంజాబ్‌కు ఇబ్బందికరమే, ఎందుకంటే ధర్మశాలలో వారు 10.1 ఓవర్లలో 1 వికెట్ నష్టపోయి 122 పరుగులు చేశారు. ఇప్పుడు మొదటి బంతి నుంచి ఆడితే ఫలితం ఎలా ఉంటుందో చెప్పలేం. పంజాబ్ ఇప్పటివరకు 11 మ్యాచ్‌లలో 15 పాయింట్లతో ఉంది. మిగిలిన మూడు మ్యాచ్‌లలో ఒకటి గెలిచినా ప్లే-ఆఫ్‌కు చేరడం ఖాయం.

**అహ్మదాబాద్‌లో ఫైనల్?**

ఏప్రిల్ 29న క్వాలిఫయర్-1, 30న ఎలిమినేటర్, జూన్ 1న క్వాలిఫయర్-2, జూన్ 3న ఫైనల్ నిర్వహించనున్నారు. అయితే, ఈ మ్యాచ్‌ల వేదికలను ఇంకా అధికారికంగా ఖరారు చేయలేదు. ముంబయిలో ప్లే-ఆఫ్ మ్యాచ్‌లు, అహ్మదాబాద్‌లో ఫైనల్ నిర్వహించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## రెండు స్టేడియాలకు ఉగ్రవాదుల బాంబు బెదిరింపులు!

భారత క్రికెట్ ఆందోళనకర పరిస్థితిని ఎదుర్కొంటోంది. జైపూర్‌లోని సవాయి మాన్సింగ్, ఇండోర్‌లోని హోల్కర్ స్టేడియా లకు మే 12న బాంబు బెదిరింపులు వచ్చా యి. స్పోర్ట్స్ కౌన్సిల్ ఇమెయిల్‌కు వచ్చిన ఈ బెదిరింపులతో అధికారులు స్టేడియాల ను ఖాళీ చేయించి, బాంబు డిఫ్యూజర్, డాగ్ స్క్వాడ్‌లతో తనిఖీలు చేపట్టారు. ఎలాంటి అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. ఇండోర్ స్టేడియానికి మూడు రోజుల్లో ఇది రెండో బెదిరింపు. గతంలో ఈడెన్ గార్డెన్స్‌కు కూడా ఇలాంటి బెదిరింపు వచ్చింది. ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో  తర్వాత భారత్-పాక్ ఉద్రిక్తతలు ఈ బెదిరింపులకు కారణంగా కనిపిస్తున్నాయి.

## ఆధ్యాత్మిక కేంద్రాన్ని సందర్శించిన కోహ్లి, అనుష్క



విరాట్ కోహ్లి సుదీర్ఘ ఫార్మాట్ అయిన టెస్ట్ క్రికెట్ నుంచి తప్పుకున్నాడు. సోమవారం ఆయన తన టెస్ట్ రిటైర్మెంట్‌ను ప్రకటించి, 14 సంవత్సరాల టెస్ట్ కెరీర్‌కు ముగింపు పలికాడు. భారత్ ఐసీసీ పురుషుల టీ20 వరల్డ్ కప్ గెలిచిన తర్వాత విరాట్ టీ20 ఫార్మాట్ నుంచి వైదొలగిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన వన్డే క్రికెట్‌లో మాత్రమే కొనసాగు తున్నాడు. టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన మరుసటి రోజే విరాట్ కోహ్లి తన భార్య అనుష్క శర్మతో కలిసి ఆధ్యాత్మిక కేంద్రా న్ని సందర్శించాడు. ఉత్తరప్రదేశ్‌లోని బృందా వన్‌లోని రామ్‌కు వెళ్లిన ఈ జంట, ప్రేమానంద్ మహారాజ్ ఆశీస్సులు తీసుకున్నారు. గతంలో కూడా వీరు ఈ ఆశ్రమాన్ని చాలాసార్లు సందర్శించారు. టెస్ట్ రిటైర్మెంట్ తర్వాత కోహ్లి పాల్గొన్న తొలి వ్యక్తిగత కార్యక్రమం ఇది కావడంతో, అభిమానులు ఈ సందర్భానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియాలో విపరీతంగా షేర్ చేశారు.

## సందీప్ కుమార్ సుల్తానియాకు కీలక బాధ్యతలు

- అపార అనుభవం ఆయన సొంతం
- రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రిన్స్‌పల్ సెక్రటరీగా నియామకం



హైదరాబాద్, మే 13 (జనంసాక్షి) : ఆర్థిక వ్యవహారాలు, గణాంకాలు సంబంధిత అంశాల్లో అపార అనుభవమున్న సీనియర్ ఐఏఎస్ సందీప్ కుమార్ సుల్తానియాకు తెలంగాణ ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ సందీప్‌కుమార్ సుల్తానియాను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు స్టేట్ చీఫ్ సెక్రటరీ కె.రామకృష్ణారావు మంగళవారం ఉదయం ఉత్తర్వులు జారీ చేశారు. ఇవాళ (మంగళవారం) సాయంత్రం లేదా రేపు ఉదయం ఎస్కే సుల్తానియా ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందని ఆ శాఖ వర్గాలు వెల్లడించాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన ప్పటి నుంచి ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శిగా కె.రామకృష్ణారావు బాధ్యతలు నిర్వర్తించారు. సీఎస్ శాంతి కుమారి ఇటీవల రిటైర్ కావడంతో శాంతికుమారి స్థానంలో నూతన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కె.రామకృష్ణారావును నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో ఖాళీ అయిన ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పోస్టులో సందీప్ కుమార్ సుల్తానియాను నియమిస్తూ సీఎస్ తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. అయితే, ఈ పోస్టుకు పలువురు ఐఏఎస్ అధికారులు పోటీ పడగా, ప్రభుత్వం ఆయనకున్న అపార అనుభవం నేపథ్యంలో సుల్తానియా వైపే మొగ్గు చూపింది. అయితే, సందీప్ కుమార్ సుల్తానియాకి ఆర్థిక వ్యవహారాలతో పాటు పంచాయతీరాజ్, ప్లానింగ్, టూరిజం తదితర అంశాల్లో లోతైన అనుభవం ఉన్నది. పైగా ఛార్టర్డ్ అకౌంటెంట్‌గా కూడా ఆయనకు అనుభవం ఉండటం, అమెరికాలో డ్యూక్ యూనివర్సిటీలో కూడా చదివిన నేపథ్యమున్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి ఎన్నో జిల్లాలు, పలు విభాగాలు, డిపార్టుమెంటులో సేవలు అందించిన ఎక్స్‌పీరియన్స్ ఉండటం ప్రత్యేకంగా చెప్పుకోవచ్చు. అయితే, ఆయన అనుభవం తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థికంగా మరింత బలోపేతం చేసేందుకు ఉపయోగపడుతుందని అభిప్రాయం సర్వత్రా వ్యక్తం అవుతున్నది.



# మూడు ముళ్లకు వెనుకడుగు

## పెళ్లిపై ఆసక్తి చూపని యువత

### 30 ఏళ్ళు దాటిన పెళ్లి ఊసేత్తని యువత
### పెళ్లొద్దు గురూ సింగిల్ లైఫే బెటరంటున్నా యూత్

రాజోలి, మే 13 (జనంసాక్షి) : ఏ వయస్సులో జరగాల్సిన ముచ్చట ఆ వయస్సులో జరగాలనేది ఒకప్పటి పెద్దల మాట. ఆడపిల్ల వయస్సు 20 ఏళ్లు దాటితే చాలు తల్లిదండ్రులు పెళ్లి చేసేందుకు సంబంధాలు చూసేవాళ్లు. ఇప్పుడు ఆ పరిస్థితి మారింది. తమకు ఇష్టమైనప్పుడు, నచ్చిన వ్యక్తినే పెళ్లి చేసుకుంటామని చదువుకున్న ఆడపిల్లలు తెగేసి చెప్తున్నారు. జీవితంలో స్థిరపడి, కొంతకాలం ఎంజాయ్ చేసిన తర్వాత పెళ్లి చేసుకోవాలని అబ్బాయిలు భావిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో యువతీ యువకులకు సంబంధం కుదిర్చి పెళ్లి చేయడమంటే మామూలు విషయం కాదంటున్నారు పెళ్లిళ్ల పేరయ్యలు. మూడు పదుల వయసు దాటినా తమ పిల్లలు పెళ్లి ఊసెత్తడం లేదని, అడిగితే ఇప్పుడేం తొందర అంటున్నారని పలువురు తల్లిదండ్రులు నిరాశ చెందుతున్నారు.

### స్థిరపడ్డాకే భాజా భజంత్రీలు !

జీవితంలో డబ్బు సంపాదించిన తర్వాతనే పెళ్లి చేసుకునేందుకు యువత ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. సాఫ్ట్వేర్ రంగంలో ఈ సమస్య మరి అధికంగా ఉంది. జీవితంలో స్థిరపడ్డాకే పెళ్లిళ్లు చేసుకోవాలన్న ఆలోచన రావడంతో పెళ్లిళ్లు వాయిదా పడుతున్నాయి. ఇద్దరు కలిసి ఉద్యోగాలు చేస్తే తప్ప సిటీలో బ్రతకలేమనే నేటి యువత ఆలోచన చేస్తుంది. వివాహానికి ముందే ఒక ఒప్పందానికి వస్తు జీవితం పట్ల అవగాహన పెంచుకుంటున్నారు. ఒకరి జీతం పొదుపుకు, మరొకరి జీతం ఇంటి అవసరాలకు ఉండే విధంగా ప్లాన్ చేసుకుంటున్నారు. దీంతో సాఫ్ట్వేర్ రంగంలో స్థిరపడిన వాళ్లు డబ్బుకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడంతో 30 దాటిన కూడా పెళ్లిళ్లు కావడం లేదు. అన్నిటికి డబ్బే ప్రదానం కావడంతో పెళ్లిళ్లు వాయిదా పడుతున్నాయి. అమ్మాయిని ఇవ్వాలంటే అబ్బాయిలకు ఆస్తులు డిమాండ్ పెరగడంతో వివాహాలు ముందుకు సాగడం లేదు. ఏది ఏమైనా పెళ్లిళ్లకు డబ్బే ప్రధాన సమస్య కావడంతో నేటి యువతకు పెళ్లిళ్లపై ఆసక్తి రోజురోజుకు తగ్గిపోతోంది అనడం లో ఎలాంటి సందేహం లేదు. 25 ఏళ్లకే పెళ్లిళ్లు చేసి బాధ్యతలు దించుకోవాలని తల్లిదండ్రులు ఎదురు చూస్తున్నారు.



### సోలో బతుకే సో బెటర్ అంటున్న యువత

30 ఏళ్లు దాటినా కూడా పెళ్లి చేసుకునేందుకు నేటి యువత ముందుకు ఆసక్తి చూపకపోవడంతో బిడ్డల మనసు అర్థం కాక తల్లిదండ్రులు మదన పడుతున్నారు. స్నేహితులది ఒకరిది సంసార జీవితం చెడిపోయిందని మాది అలాగే అవుతుందని భయపడుతూ ఒకరిని చూసి మరొకరు వివాహం వాయిదా వేసుకుంటున్నారు. ఫ్రెండ్స్ పెళ్లిళ్లు చేసుకొని కోర్టు మెట్లు ఎక్కారని ఆ అమ్మాయి జీవితం నాశనమైందని అమ్మాయిలు కూడా పెళ్లిళ్లపట్ల ఆసక్తి చూపడం లేదు. ఎవరివో జీవితాలు విచ్ఛిన్నమయ్యాయని మావి అలాగే జరుగుతాయని భయపడిపోతూ పెళ్లిళ్లు చేసుకునేందుకు అమ్మాయిలు జంకుతున్నారు. ఇప్పుడే తొందర ఏముంది నిదానంగా చేసుకుందాంలేనని ఆలోచిస్తూ ఆలోచిస్తూ 30 ఏళ్లు చేశా దాటిపోతున్న పెళ్లిళ్లు వాయిదా వేసుకుంటున్నారు. వివాహ బంధం పై అనుమానంతో అటు అమ్మాయిలు ఇటు అబ్బాయిలు 35 దాటిన కూడా పెళ్లి మాట ఎత్తడం లేదు. యువతకు గడ్డాలు మీసాలు పెరిగిపోయి అబ్బాయిలు పెళ్లి కానీ ప్రసాదులుగా మిగిలిపోతున్నారు. అమ్మాయిలకు ఏజ్ దాటిపోయి ముఖంలో కల తగ్గిపోయి పెళ్లిళ్లు ఆలస్యమవుతున్నాయి. తీరా బంధువుల బలవంతం మీద పెళ్లిచూపులకు ప్రసిద్ధమవుతుంటే ఏజ్ అయిపోయింది కదా పిల్లను ఎవరు ఇస్తారని సంబంధాలు కుదుర్చు కోలేకపోతున్నారు. బిడ్డలకు సంబంధాలు కుదరకపోవడంతో తల్లిదండ్రులు దిగులు చెందుతున్నారు. ఒకపక్క బంధువుల సూటిపోటీ మాటలు మరోపక్క పిల్లల వయసు పెరిగిపోతుండడంతో అయ్యో ఆలస్యం చేశామని తల్లిదండ్రులు, మరోపక్క బిడ్డలు ఆందోళన చెందుతున్నారు.

### ప్రభుత్వ ఉద్యోగం సంపాదించాలనే యువత పట్టు

పెళ్లిళ్లకు ప్రభుత్వ నోటిఫికేషన్లకు సైతం లింక్ ఉందండోయ్.. ప్రభుత్వ ఉద్యోగం వస్తే గానీ పెళ్లిళ్లు చేసుకోమని భీష్మించుకుని కూర్చున్నవారు చాలా మంది ఉన్నారు. ఎలాగైనా ప్రభుత్వోద్యోగం సాధించాలనే తపనతో ఏళ్లుగా కష్టపడే వారు యూనివర్సిటీ లైబ్రరీల్లో కనిపిస్తూనే ఉన్నారు. అందరి నోట ఒకే మాట. ప్రభుత్వాలు ఇచ్చిన హామీల మేరకు నోటిఫికేషన్‌లు పెంచాలి. తమకు మరిన్ని ప్రభుత్వ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. తల్లిదండ్రులకు ప్రభుత్వ ఉద్యోగం సాధిస్తామని మాటి స్తున్నారు. అందుకే పెళ్లిళ్లు చేసుకోవడంలో ఆలస్యం అవుతుందనే అభిప్రాయాల్ని పీజీ, పీహెచ్‌డీ స్థాయి విద్యార్థులు వెలిబుచ్చుతున్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
14 మే 2025

# సంక్షేమం అంటేనే ఇందిరమ్మ

- 20 సూత్రాల పథకం ద్వారానే పేదల రాజ్యం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**మహబూబాబాద్ (జనంసాక్షి) :** సంక్షేమం అంటేనే ఇందిరమ్మ.. ఆమె రాజ్యంలోనే 20 సూత్రాల పథకం ద్వారా అనేక సంక్షేమ పథకాలు అమల్లోకి వచ్చాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం గంధంపల్లి లో ఇందిరమ్మ ఆవిష్కరణ సభలో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు భూముల పంపిణీ, బ్యాంకుల జాతీయకరణ జరిగాయని వివరించారు. ఇందిరమ్మ అంటేనే పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం అన్నారు. ఇందిరమ్మ పేరిట ప్రభుత్వం తీసుకొస్తామని ఎన్నికల ముందు మేము చెప్పిన మాటను విశ్వసించి మమ్ములను ఆశీర్వదించి అధికారంలోకి తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో ప్రతి పేదవానికి 5 లక్షలతో ఇద్దరమ్మాయిలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం గురించి మేము ప్రకటించిన మొదట్లో ఇది సాధ్యమా అని హేళనగా మాట్లాడారు. ఇవాళ మేము ఇందిరమ్మ ఇల్లు కట్టి చూపిస్తున్నాం అన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున నిర్మించేందుకు 22,500 కోట్ల వ్యయం చేస్తున్నామన్నారు. పేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు 25 ఎకరాల్లో 200 కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఒక్కొక్క పాఠశాల నిర్మిస్తున్నట్టు తెలిపారు. దివంగత సీఎం రాజశేఖర్ రెడ్డి హయాంలో రాష్ట్రంలో మూడున్నర లక్షలకు పైగా గిరిజనులకు అటవీ భూములపై హక్కులు కల్పించగా గత టీఆర్ఎస్ ప్రభుత్వం గిరిజన రైతులను ఇబ్బందుల పాలు చేసింది అన్నారు. గిరిజన రైతులకు భరోసా ఇచ్చేందుకు ఈనెల 18న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో ఇ0దిరా గిరిజల వికాసం పథకాన్ని ప్రారంభిస్తున్నాం అన్నారు.



# దుబాయిలో బ్యాంకు ఖాతా కేసులో జగిత్యాల జిల్లావాసికి జైలుశిక్ష

- సీఎంఓ ద్వారా ప్రత్యేక శ్రద్ధకు ప్రజావాణి ఇంచార్జి జి.చిన్నారెడ్డి హామీ

**హైదరాబాద్, మే 13 (జనంసాక్షి) :** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) దేశంలోని దుబాయికి బతుకుదెరువు కోసం వెళ్లిన జగిత్యాల జిల్లావాసి ఒకరు తన బ్యాంకు ఖాతాను ఇతరులు దుర్వినియోగం చేసిన కేసులో జైలు పాలయ్యాడు. జగిత్యాల జిల్లా పెగడపెల్లి మండలం ఎల్లాపూర్ గ్రామానికి చెందిన మల్లారపు మధుకర్ (27) ఎవరో తన బ్యాంకు ఖాతాను దుర్వినియోగం చేసి లావాదేవీలు జరిపినందున అజ్మాన్‌లోని కోర్టు అతనిపై ప్రయాణ నిషేధం (ట్రావెల్ బ్యాన్) విధించింది. మధుకర్ తల్లిదండ్రులు మల్లవ్వ, అంజయ్యలు మంగళవారం హైదరాబాద్, బేగంపేట లోని మహాత్మా జ్యోతిబా ఫూలే ప్రజాభవన్‌లో 'ప్రవాసీ ప్రజావాణి' లో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పేరిట ఒక వినతి పత్రం సమర్పించారు. ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచన మేరకు ప్రజాభవన్ కు చేరుకున్న వారికి ఎన్నారై అడ్వయిజరీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి సహకరించారు. సీఎంఓ ద్వారా ప్రత్యేక శ్రద్ధతో సమస్య పరిష్కారానికి పరిష్కరిస్తామని ప్రజావాణి ఇంచార్జి, ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ జి. చిన్నారెడ్డి వారికి హామీ ఇచ్చారు.



గల్ఫ్ దేశంలో జైలు పాలయిన మధుకర్‌కు కాన్సులర్ (దౌత్య) సహాయంతో పాటు న్యాయవాదిని సమకూర్చి ఉచిత న్యాయ సహాయం అందించి ఇండియాకు వాపస్ తెప్పించాలని వారు అభ్యర్తించారు. న్యూ ఢిల్లీ లోని భారత విదేశాంగ శాఖతో, దుబాయి లోని భారత రాయబార కార్యాలయంతో సమన్వయం చేసి తన కుమారుడిని ఆదుకోవాలని వారు సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. వినతి పత్రం ప్రతిని తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (న్యాయ సేవాధికార సంస్థ) కు కూడా పంపారు.

## ఉగ్రవాది అరెస్ట్ వార్త అబద్ధం

- సైబర్ సెక్యూరిటీ

**హైదరాబాద్, మే 13 (జనంసాక్షి) :** శంషాబాద్ విమానాశ్రయంలో ఓ ఉగ్రవాది పట్టుబడినట్లు సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని సైబర్సెక్యూరిటీ ఖండించింది. ఇది ఫేక్ వార్త అని పేర్కొంది. ఉగ్రవాదిని భద్రతా బలగాలు అదుపులోకి తీసుకుంటున్న వీడియో చక్కర్లు కొడుతోంది. దీనిపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు స్పష్టత ఇచ్చారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది ఫేక్ వీడియో అని ఫ్యాక్ట్ చెక్ ద్వారా నిర్ధరించారు. ఇటీవల శంషాబాద్ ఎయిర్ పోర్టులో మాక్ డ్రిల్ సందర్భంగా తీసిన వీడియోను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారని తెలిపారు. అధికారులు ధ్రువీకరించని నకిలీ వీడియోలను నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. తప్పుడు వీడియోలు ప్రచారం చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

## గొంతులో మటన్ ముక్క ఇరుక్కుని మృతి



**మహబూబాబాద్, మే 13 (జనంసాక్షి) :** గొంతులో మటన్ ముక్క ఇరుక్కొని అస్వస్థతకు గురై వృద్ధుడు మృతిచెందిన ఘటన మంగళవారం మహబూ బాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని కొత్తతండాలో చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వరంగల్ జిల్లా వర్ధన్నపేట శివారు డీసీ తండాకు చెందిన జాటోత్ లక్ష్మణ్(68) కొత్త తండాలో దుర్గా మాత పండుగ కోసం బంధువుల ఇంటికి వచ్చాడు. భోజనం చేసే క్రమంలో ఎముక ముక్క గొంతులో ఇరుక్కోవడంతో హుటాహుటిన ప్రభుత్వ దవాఖానకు తరలిస్తున్న సమయంలో మృతిచెందాడు. లక్ష్మణ్ మృతితో డీసీ తండాలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# సంక్షేమ హాస్టళ్లలో మెరుగైన వసతులు

- విద్యా సంవత్సరానికి ముందే ఏర్పాట్లు
- అధికారులను ఆదేశించిన సిఎస్ రామకృష్ణారావు



**హైదరాబాద్, మే 13 (జనంసాక్షి) :** సంక్షేమ వసతి గృహాలలో మెరుగైన సేవలు అందించడానికి తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎస్ రామకృష్ణారావు అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. విద్యార్థులకు అందించే కాస్మోటిక్ ఛార్జీల చెల్లింపులను నేరుగా విద్యార్థుల బ్యాంక్ అకౌంట్ లోకి జమ చేసేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఆయన అధికారులకు సూచించారు. డెబిట్ కార్డు తరహాలో ఒక స్మార్ట్ కార్డును అందించడం వల్ల విద్యార్థులకు బ్యాంకింగ్ సేవలపై అవగాహన ఏర్పడుతుందని ఆయన అన్నారు. మంగళవారం సచివాలయంలో సీఎస్ రామకృష్ణారావు అధ్యక్షతన రాష్ట్రంలోని ప్రభుత్వ సాంఘిక, గిరిజన, మైనారిటీ– వసతి గృహాల నిర్వహణపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం జరిగింది. రాష్ట్రంలోని వివిధ సోషల్ వెల్ఫేర్, మైనారిటీ–వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, రెసిడెన్షియల్ హాస్టల్స్ సౌకర్యాలపై చర్చించారు. రాబోయే విద్యాసంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ వసతి గృహాలకు సరిపడ నాణ్యమైన సరుకులు, విద్యార్థుల టెక్స్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫామ్స్, బెడ్ షీట్లు, కార్పేట్స్, స్కూల్ బ్యాగ్స్ తదితర సామగ్రి సమకూర్చుకునేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇక వారికి అందించే సరుకుల క్వాలిటీ విషయంలో ఎలాంటి రాజీపడొద్దని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారని, అందుకు తగ్గట్టుగా అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలని సీఎస్ రామకృష్ణారావు అధికారులకు సూచించారు.

# ఆనాడే పీవోకేను ఎందుకు స్వాధీనం చేసుకోలే?

- మీడియా సమావేశంలో కాంగ్రెస్‌కు అసోం సిఎం ప్రశ్న



**గువాహటి, మే13 (జనంసాక్షి) :** 1971లో పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధంలో ఘన విజయం సాధించినా.. పాక్ ఆక్రమిత కశ్మీర్ పీవోకేను ఎందుకు స్వాధీన పర్చుకోలేఓ కాంగ్రెస్ చెప్పాలని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మఅన్నారు. పాక్‌తో కాల్పుల విరమణ అంశంపై ప్రధాని మోదీని ప్రశ్నించే హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదని హిమంత బిశ్వ శర్మఅన్నారు. 1971లో పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధంలో ఘన విజయం సాధించినా.. పాక్ ఆక్రమిత కశ్మీర్ పీవోకేను తిరిగి వశపరచుకునేందుకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు వెనకాడిందని ప్రశ్నించారు. 'చికెన్ నెక్ ఆఫ్ ఇండియా'గా పిలిచే సిలిగుడి కారిడార్‌ను కనీసం 100 మైళ్ల మేర అయినా ఎందుకు విస్తరించలేకపోయారని ప్రశ్నించారు. గువాహటిలో నిర్వహించిన మీడియా సమావేశంలో హిమంత బిశ్వ శర్మ మాట్లాడారు. ఒకవేళ ఇందిరాగాంధీ బతికి ఉంటే ఇవే ప్రశ్నలు ఆమెనే అడిగేవాడినని అన్నారు. 1971లో పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధంలో భారత సైన్యం అఖండ విజయం సాధించింది. పీవోకేను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి గానీ, ఈశాన్య రాష్ట్రాలను మిగతా భారతదేశానికి కలిపే 'చికెన్ నెక్'ను విస్తరించేందుకుగానీ, అదే సరైన సమయం. ప్రధానిగా ఉన్న ఇందిరా గాంధీ అప్పట్లో ఆ పని ఎందుకు చేయలేదన్నారు. వివిధ దేశాల సరిహద్దులకు దగ్గరగా ఉండే ఈ వ్యూహాత్మక ప్రాంతాలను అప్పుడే భారత్ అధీనంలోకి తీసుకోవాల్సిందని బిశ్వశర్మ అన్నారు. తాజాగా పాకిస్థాన్‌తో కాల్పుల విరమణపై ఆయన మాట్లాడుతూ.. పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన వారికి తగిన బుద్ధి చెప్పేందుకు, పాకిస్థాన్‌లోని ఉగ్రవాద నెట్‌వర్క్‌ను పూర్తిగా నాశనం చేసేందుకే 'ఆపరేషన్ సిందూర్' చేపట్టినట్లు–చెప్పారు. ఆ లక్ష్యం పూర్తయిందని, అందుకే పాక్‌తో కాల్పుల విరమణకు భారత్ అంగీకరించిందని తెలిపారు. ఉగ్రవాదులకు వత్తాసు పలికిన పాక్ సైన్యానికి కూడా భారత్ ఆర్మీ తగిన రీతిలో బదులిచ్చిందని పేర్కొన్నారు. భారత్ శక్తి ముందు నిలవలేమని భావించిన పాక్ కాళ్ల బేరానికి వచ్చిందని ఎద్దేవా చేశారు. ఇవన్నీ కనిపిస్తున్నా..మోడీని విమర్శించడం తగదన్నారు. వాస్తవాలు గుర్తించి మాట్లాడితే మంచిదన్నారు.

## సెల్‌ఫోన్ మట్లాడుతూ పట్టాలు దాటే యత్నం

- రైలు ఢీకొనడంతో ఇద్దరు యువకుల దుర్మరణం

**చెన్నై, మే13 (జనంసాక్షి) :** సెల్‌ఫోన్ ,ఏతిలో ఉంటే పరిసరాలను గమనించలేనంతగా మైమరిచిపోతున్నారు. ఈ క్రమంలోనే ప్రాణాలు కోల్పోతున్నారు. తాజాగా సెల్ ఫోన్.. ఇద్దరు విద్యార్థుల ప్రాణాలు తీసింది. ఫోన్ మాట్లాడుతూ పట్టాలు దాటుతున్న ఆ ఇద్దరూ రైలు ఢీకొని మృతి చెందారు. చెన్నైలోని స్థానిక సెయింట్ థామస్ మౌంట్‌లో ఈ ఘటన జరిగింది. పెరంబలూరుకు చెందిన మహమ్మద్ నఫూల్ (20), సబీర్ అహ్మద్ (20)లు థామస్ మౌంట్ సమీపంలోని ఓ కళాశాలలో డిగ్రీ చదువుతున్నారు. థామస్ మౌంట్ రైల్వేస్టేషన్ సమీపంలో సోమవారం ఇద్దరు సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ పట్టాలు దాటు–తున్నారు. అదే సమయంలో ఎగ్మూరు నుంచి తాంబరం వైపు వెళ్తున్న సబర్బన్ రైలు దూసుకొచ్చింది. రైలు డ్రైవర్ ఎన్నిసార్లు హారన్ మోగించినా.. స్థానికులు కేకలు వేస్తున్నా యువకులు పట్టించుకోలేదు. సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ పట్టాలపైకి వచ్చేశారు. ఇద్దరినీ రైలు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు. యువకుల మృతదేహాలను స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మహమ్మద్ నఫూల్, సబీర్ అహ్మద్ కలిసి ఆడంబాక్కంలోని ఒక హాస్టల్‌లో ఉన్నారు. ఇద్దరిలో ఒకరు కంప్యూటర్ సైన్స్. మరొకరు ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్నారు. ఆదివారం సాయంత్రం వారిద్దరూ సెయింట్ థామస్ మౌంట్ రైల్వే స్టేషన్ సమీపంలోని మైదానంలో క్రికెట్ ఆడటానికి వెళ్లారు. రాత్రి ఇద్దరు హాస్టల్‌కు తిరిగి రైల్వే ట్రాక్‌పై నడుచుకుంటూ వెళుతుండగా.. ఈ ఘటన జరిగింది.

## ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు

- ప్రయాణికులను దింపేసి తనిఖీలు

**కోల్‌కతా, మే13 (జనంసాక్షి) :** విమానంలో బాంబు ఉందంటూ బెదిరింపు కాల్ రావడంతో కోల్‌కతాలోని నేతాజీ శుభాష్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయంలో హైఅలర్ట్ ప్రకటించారు. ముంబైకి వెళ్లనున్న ఇండిగో విమానంలో బాంబు ఉన్నట్టు గుర్తు తెలియని వ్యక్తి కాల్ చేయడంతో భద్రతా దళాలు వెంటనే అప్రమత్తమయ్యాయి. ప్రయాణికులను విమానం నుంచి దింపేసి తనిఖీలు నిర్వహించాయి. ప్రయాణికులంతా విమానంలో కూర్చున్న తరువాత ఈ కాల్ వచ్చిందని అధికారులు తెలిపారు. మధ్యాహ్నం 1.30గంటలకు విమానం టేకాఫ్ అవ్వాల్సి ఉందని వివరించారు. ఈలోపు బెదిరింపు కాల్ రావడంతో ఎమర్జెన్సీ ప్రొటోకాల్ ప్రకారం మొత్తం 195 మంది ప్రయాణికులను కిందకు దింపి విమానాన్ని ఐసోలేషన్ బేకు తరలించారు.




# అల్ఫోర్స్ జాతీయ స్థాయి అత్యుత్తమ మార్కులు






- సిబియస్‌ఈ 10వ తరగతి, 12వ తరగతి ఫలితాల్లో ప్రభంజనం
- ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా. వి.నరేందర్ రెడ్డి.




**కరీంనగర్ బ్యూరో, మే 13 (జనంసాక్షి) :** సంచలన ఫలితాలకు నిర్వచనం అల్ఫోర్స్ విద్యా సంస్థలని, చక్కటి ప్రణాళికలతో అత్యుత్తమ ఫలితాలను సాధించడం అల్ఫోర్స్ కు సాధ్యమవుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత ఆధినేత డా. వి. నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ ట్రైనిటాట్స్ ప్రాంగణంలో కొత్తపల్లిలోని అల్ఫోర్స్ హై స్కూల్ (సి.బి.యస్.ఇ)కి చెందినటువంటి విద్యార్థులు మంగళవారం రోజు ప్రకటించిన సీబీఎస్ఈ 10వ తరగతి , 12వ తరగతి ఫలితాల్లో జాతీయ స్థాయిలో అత్యుత్తమ మార్కులను సాధించడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిధిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అల్ఫోర్స్ హైస్కూల్ ఆరంభం నాటి నుండి జాతీయ స్థాయి మార్కులతో అత్యుత్తమ ఫలితాలను సాధించడమే కాకుండా అగ్రగామిగా నిలుస్తుందని తెలుపుతూ ఈ సంవత్సరం సైతం జాతీయ స్థాయిలో ప్రభావితం చేసే విధంగా మార్కులు సాధించడం చాలా హర్షించదగ్గ విషయమని చెప్పారు. ఇప్పటి వరకు ప్రకటింపబడిన వివిధ పరిక్షల ఫలితాల్లో అల్ఫోర్స్ ఉత్తమ స్థానంలో ఉన్నదని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు. ఆరంభం నాటి నుండి ఘన విజయాల పరంపరను కొనసాగిస్తు తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి దిక్సూచిగా నిలుస్తున్నదని హర్షం వ్యక్తం చేశారు.

10వ తరగతి ఫలితాల్లో మమోహ్మద్ షాజ్నెన్ తబాసుమ్ జాతీయ స్థాయిలో 99.4% తో 497 మార్కులు సాధిండమే కాకుండా జిల్లా స్థాయిలో అగ్రస్థానంలో నిల్వడం చాలా చారిత్రాత్మకమని తెలిపారు. ఎం.సుచీత్ రెడ్డి 98.6%తో 493 మార్కులు, జె.సుప్రభ 98.4% తో 492 మార్కులు, ఆర్.వేదిక, టి.హార్షిని, 98.2% తో 491 మార్కులు సాధించి ముందంజలో నిలవడమే కాకుండా జిల్లా స్థాయిలోనూ అత్యుత్తమ మార్కులను సాధించడం స్ఫూర్తి దాయకమని తెలిపారు. 12వ తరగతి ఫలితాల్లో వి.సంజీత రెడ్డి 96.4%తో 482 మార్కులు, ఎన్.అనిరుద్ సాయి 96.4% తో 482 మార్కులు సహా పలువురు జిల్లా స్థాయిలోనూ అత్యుత్తమ మార్కులను కైవసం చేసుకొని ధీటుగా నిలిచారని తెలిపారు. ఆరంభం నాటి నుండి ఘన విజయాల పరంపర కొనసాగింపుకు అహర్నిశలు కృషిచేస్తున్న ఉపాధ్యాయులకు, సిబ్బందికి, సహకారం అదిస్తున్న తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ విజయాలను మరింత ఉత్సాహంతో పెంపొందించే దిక్సూచిగా ఉంటారని తెలిపారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370